ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక -

సంపుటి-44 మన్మథసంవత్సరము - చైత్ర,వైశాఖమాసములు - సంచిక -

సాహిత్యామృతపాన తృప్తమగు నీ స్వాంతంబులన్ భావ సం
దోహమ్ముల్ సరిక్రొత్తరూపమున సద్భూతమ్ములై మంగళ
వ్యాహారమ్ముల మేళవించుచు జగద్భద్రమ్ములై యాంధ్ర స
త్సాహిత్యప్రథ మన్మథాబ్దమున విశ్వవ్యాప్తముం జేయుతన్॥ ౨

దినదినగండముల్ దొలఁగి తీయని యీ మన తెల్గుబాస ప్రా
క్తనముఁ బవిత్రమై క్రమయుతంబయి వ్యాకరణానుబద్ధమై
తనరుచు సర్వమానవ హితమ్ముగ నూత్న మహోదయస్థితిన్
గని రసికానుమోదమును గాంచుత, ధర్మము నిర్వహించుతన్॥ ౩

మన్మథవర్షోత్సవము

రచయిత: విద్వాన్ పాలెపు వేంకటరత్నం.

౧

తే॥ మనసును మథించునది యసామాన్యభావ
భరిత ప్రకృతి విలాసినీ సరసహాస
మా మధురకాంతి 'మన్మథ' హాయనాది
వర ముహూర్తాన శుభదమై వఱలుగాత.

౨

మ॥ తెలుఁగుం దేశపు భాగ్యదీపికల తం
ద్రీభూత సత్కాంతిసో
వెలుఁగఁ జొచ్చిన యీ మహోదయమునన్
విశ్వప్రభాధిక్యమా
కళలన్ కావ్యసుధావిలాసముల శృం
గారోల్లసద్భావమం
జుల నాట్యముఁగాన వాహినుల స
చ్ఛోభల్ వెలారించుచున్

3

సీ॥ కలికి కోయిల స్వతంత్రులమైతి మని పాడు
తెలుఁగు లేమావి మోకల వసించి
గండుతుమ్మెద తేనె కమిచి త్రాగుచు నాంధ్ర
పౌరుష ఝాంకృతిఁ బరిఢవించు
వలిగాడ్పుబుడుత మల్లెల సౌరభము మోచి
తెలుఁగుల మృదుభావములను జూపు
చెఱకు వేములకు నేర్పఱచు కూరిమిలోన
సుఖదుఃఖసమతావిశుద్ధి వెలయు

రామలీలోత్సవారంభరమ్యబుద్ధి
యాంధ్రి పరతత్త్వచింతన నవధరించు
భవ్య మన్మథనామ సంవత్సరాది
నాంధ్రివిభుతాప్రమేయ సంప్రాప్తి చెలఁగ.

౪

॥ సరసాలాప విభాసురం బయి; మనోజ్ఞానంద సంధాయియై
పరిషద్గౌరవభాజనం బయి; మహాప్రాబంధికాహ్లాదియై;
ధరణీనాథ పరిరక్షమై; మధురసుధాధారావిభవంబైన మా
వరసాహిత్య కళావిలాసతతి సంపన్నంబుగాఁ గ్రాలుతన్.

౫

తన సఖుండౌ వసంతుని గూడి శుకపిక
    శారికాతతి యనుసరణఁ జెలఁగ
సురసాలవీథిని శుకవాహనం బెక్కి
    యించువింటిని సంతరించి కేల
మలయానిలుఁడు హసాదులఁ దెల్పఁగాఁ జాత
    సుమ మంజరీ బాణ మమరఁబట్టి
శింజానమధుకరపుంజటాంకృతి పాంథ
    హృదయవేదన పెం పెసఁగఁ జేయ
తన పురాశక్తి తీండ్రింప ధరణిజనుల
కధిక సంతోష మొసఁగుచు హాయిగఁ దన
పేరి వత్సరమున సుఖాధారుఁ డగుచు
'మన్మథుఁడు' తెల్గుప్రజకు సంపత్తి నిడుత॥

మన్మథా!

భమిడి సత్యనారాయణ శర్మ

శ్రీ నవనాయకు ల్గొలువఁ - జెన్నలరారెడి మన్మథం బిదే
మానవకోటిఁ గావ నను - మానము మానఁగవచ్చె నాంధ్ర స
తానములార! సంపదల - తావలమై వలనొప్ప నిప్పుడే।
పూనిన భక్తి మ్రొక్కులిడి - పూజ లొనర్పుఁడు తెన్గుతల్లికిఁ

తరుణము దాఁటకుండ ఘన - ధర్మనిరూఢిని నాంధ్రరాష్ట్రము
మురిపెము దీఱ నీ దయను - మూఁడవయేఁడునఁ దప్పదప్పఁగా
జరణము లూఁదఁ గాంచెదము - చాలును మాకది! చల్లచల్లఁగ
జరిగె జయాబ్దిగొన్ జయము-సాత్త్విక శక్తుల కిచ్చె మన్మథా!

ఉన్మదవృత్తిఁ ద్రిమ్మరెడి - యూరును పేరును లేని మూర్ఖులఁ
మన్మథ! నీ వడంచి బహు - మానపురస్సర దివ్యతేజముల్
సన్మతు లిమ్ము! ఆంధ్రభువి - సజ్జను లేమిటఁ జన్నమొందకే
మున్మును గాఁచి ప్రోవు మిదె- మ్రొక్కెద మమ్మరొ దివ్యదర్శ

ఏడులు రెండు రాష్ట్రమున - కేఁగె నటంచును నాంధ్రు లంద
వాడను గన్న నేఁడు నిను - వాడని భక్తిని బూజసేయుచుఁ
వేడుచు నున్నవార లిఁక - వేగమ వారికిఁ బుష్కలంబుగాఁ
గూడును గుడ్డ లిచ్చి కడుఁ - గూర్మి దలిర్పఁగఁ బెంపు మన్మథా!

జన్మలు శాశ్వతంబె ? భువి - సార్థకనామము గాంచి వర్షముల్
కన్మోన మూసినంతటనె - కాలములోన విలీనమై కటా!
మున్మను పెక్కుజన్మ వని - ముద్దుల మన్మథ ! నీ వెఱుంగవే ?
విన్తఁక సర్వదేండ్లవయి - వేడ్కను నిన్ను భజింపనెవ్వరో ! 5

ఈ మహి నాక్రమింపఁ గను - నీర్ష్యలఁ బెంచుచుఁ గూర్చి కెందఱో
కామ విశీర్ణబుద్ధి పటు - ఘస్మర దారుణమారణాస్త్రముల్
భూమిని జావఁ జుట్టి తన - పొట్టను బెట్టుక పోదునంచు, మున్
హేమవిలోచనుం డకట ! - యీల్గఁడె యజ్ఞవరాహమూర్తి చేఁ 6

"ఆటముబాంబు"లంచు పటు-"హైడ్రొజె"నంచును గ్రూరమారకుల్
మాటకుమాటకున్ జనులు- మార్చిన్పడ, భీతిని గొల్పువట్టి యా
ర్భాటముమాన్పి మన్మథ ! సు - రాసురకోటులఁ బ్రోచు రీతిఁ బో
రాటము లెల్లఁ దీర్ప నిఁక-రమ్ము సుశాంతిపతాక దాల్చుచుఁ 7

దుర్ముఖి "చీని" యంబరము-తుళ్ళఁగఁ దూర్పు సముద్రవీచిపై
నర్మవికార చేష్టలను - సల్పెక ముంచఁగఁ దొంగిచూచు, నా
మర్మము గాంచి వేగ మది - మా కిఁక మీఁ దట దాఁపరింపకే
ధర్మ సమంచితంబుగ న - ధర్మ మణంచుము నీవు మన్మథా ! 8

పూవిలుకాని నామమును -బొల్పుగఁదాల్చిన దివ్యకీర్తి కిం
దావల మాదు కాదె ! కడుఁ - దత్పరతన్ భువి శాంతిదూతవై
యే విలయంబు లేక ప్రజ - లిద్ధర నొద్దిక ప్రేమబద్ధులై ।
జీవన మొందఁజేయు మిదె - జేహ్వారులాలుసఁగొంచు మన్మథా! 9


సర్వేషాం సమస్త మంగళానిభవంతు

శ్రీరామాయ


మన్మథనామ సంవత్సర ఫలములు


శ్రీ భమిడి సత్యనారాయణ శర్మగారు.


వర్షప్రవేశ లగ్నకుండలి.



జగల్లగ్న కుండలి.







తత్కాల గ్రహసంపత్తిః .—

ఉ: భాద్రా ౨ - అర్కః
ఉ: భాద్రా ౨ - చంద్రః
భరణి ౪ - కుజః
శతతారా ౩ - బుధః (వక్రి)
పునర్వసూ ౩ - ఋజుర్గురుః
ధనిష్ఠా ౨ - శుక్రః
విశాఖా ౩ - వక్రీ శనిః
మూలా ౩ - రాహుః
ఆర్ద్రా ౧ - కేతుః

తత్కాల గ్రహసంపత్తిః ,—

ఆశ్వనీ ౧ - రవిః
పూ॰ షాఢా ౧ - చంద్రః
కృత్తికా ౪ - కుజః
ఉ, భాద్రా ౪ - బుధః
పూ, భాద్రా ౨ - శుక్రః
విశాఖా ౨ - వక్రీ శనిః
పునర్వసూ ౩ - గురుః
మూలా ౩ - రాహుః
ఆర్ద్రా ౧ - కేతుః

— మన్మథ సంవత్సర ఫలము —

శ్రీ మదాంధ్రదేశ వ్యవహారములు

భమిడి సత్యనారాయణశర్మ

ఈ సంవత్సరము నవనాయకులలో నర్గురు శుభులు, ఒక్కఁడర్ధ
భుఁడు. ఇరువురు పాపగ్రహము లగుటచే మొత్తముమీఁద శుభాధి
త్యములు హెచ్చుగ వచ్చుటచేతను శుక్రుఁడు రాజై మంత్రి గురుం
గుటచేతను, వారిరువురు పూర్ణశుభు లగుటచేతను దేశమునందు శాం
యు ధర్మవిజయము కలుగును. అయినను భార్గవుఁడు రాక్షసగురువై
హస్పతి దేవగురుఁ డగుటచే, పరిపాలకులయందుఁ దఱచుగ నభిప్రా
భేదము లంకురింపకమానవు. దానికిఁ దోడుగ నాంధ్రరాష్ట్రాధిపతి
గు శనివర్షప్రవేశలగ్నరీత్యా భాగ్యరాజ్యాధిపతియై యుచ్చస్థానము
ుండి వక్రించుటచే "తుంగభేవక్రీ నీచబలః" అను కాళిదాస వచనము
నుసరించి రాష్ట్రపాలనా విధానమునందుఁ గొంతయలజడియు నశాం
యుఁ దప్పవని సూచించుచున్నది. వర్షలగ్నాధిపతికూడ వర్షప్రవేశ
యమునకు నీచాంశను బొందియుండుటచేఁ బ్రతిపక్షశక్తులు విజృంభించి
ష్ట్రమునందుఁ గల్లోలములు తేఁగలరు. అట్టి ప్రతికూల వాతావర
ము తొలినుండి ప్రారంభమైనను, క్రమక్రమముగా శ్రావణాధిక
ద్రపదమాసములు వచ్చునప్పటికిఁ గాలసర్పయోగముగూడ పట్టుట
తను గొంతయుద్రేకస్థితి నొంది, కార్తీకశుద్ధ పూర్ణిమ మొదలుకొని
ుచ్చస్థాయిని జెలరేఁగి కార్తీకబహుళామావాస్యకు వృశ్చికము
దుఁ జాతుర్గ్రహకూటము, సూర్యగ్రహణము కలుగుటచే రాజ
ు, భౌతిక విప్లవములకుఁ బ్రబలతరము లగు సూచనలు కాన్పించు
న్నవి. బృహస్పతి మంత్రియై యతిచారవక్రాది దోషములు కలిగి
ుండుటచే దేశమునందు శాంతిప్రతిష్ఠలు శ్రావణమాసము మొద
కొని క్రమక్రమముగాఁ దగ్గి కార్తీక బహుళమునందు గాలివానలు
వ్యనష్టము మున్నగునట్టి యనర్థములకుఁ దావొసంగఁ గలవు. కావున
లకులును మంత్రివర్గమును బ్రశాంతచిత్తములతోఁ బరస్పరసహా
ర సుహృద్భావములతోఁ దమ్మెదుర్కొన వచ్చునట్టి ప్రతిపక్షశక్తు

లను జాగరూకతతోఁ దొలఁగింప సమకట్టవలెను. శ్రావణాధిక పదమాసములలో మంత్రివర్గమునకు మిగుల నొత్తిడి కలుగు సూచ కాన్పించుచున్నవి. శ్రావణబహుళ ౧౪ మంగళవారము మొ నిజభాద్రపద బహుళ ౧ ఆదివారమువఱకు సింహాంగారకదోష శ్రావణ శు ౧ బుధవారము మొదలు అధికభాద్రపద శు ౧ వారమువఱకు గురుమౌఢ్యమియు శ్రావణ శు ౧౧ శనివార ప్ర నిజభాద్రపద బహుళ ౩ మంగళవారపర్యంతము శుక్రమౌఢ్యము యుండుటచే దేశమునం దనావృష్టియు సస్యపీడయుఁ గలుగును. కా బహుళ ౪ ప్రాంతమున, అనఁగా ది 3-12-55 తేదీ మొదలు 14-1 తేదీలోఁగా నాంధ్ర దేశమునందును దూర్పు సముద్రతీరమునం చెన్నపట్నము మొదలు కన్యాకుమారి వఱకుఁ గల ప్రాంతమునం తుపానుసూచనలు కాన్పించుచున్నవి. వర్షప్రవేశలగ్నమునకు పంచమాధిపతి యగు బుధుఁడు వర్షప్రవేశకాలమునకు వక్రించియు టచే నప్పుడప్పుడు పాలకులయందును మంత్రివర్గమునందును, ప్రజ కరము లగు భిన్నాభిప్రాయములు ప్రబలుచుండుటచేఁ గొంతద్రవ ముగాని కీర్తిభంగముగాని వాటిలు సూచనలు కలవు. అం బుధుఁడు మిత్రగ్రహము లగు రవిశుక్రమధ్యగతుఁ డగుచే హిందు నాయకుఁడును ప్రధానమంత్రియు నగు దేశనాయకునిచే నయ్యా రింపఁబడుటయు, వర్షప్రవేశలగ్నాధిపతి యగు శుక్రుఁడు బుధు మిత్రుఁడు కూడ నగుటచే జవహర్లాలుగారి జాతకమునకు రా పతికూడ శుక్రుఁ డగుటచేత నాయాలోపములు పై వారిచే నవరిం చుండును. మొత్తముమీఁద మార్గశీర్ష శుద్ధపూర్ణిమకు దేశము మరల శాంతి నెలకొని క్రమక్రమముగా సంవత్సరాంతమునకు భ్యుదయము చేకూరఁగలదు.

భారతవర్ష వ్యవహారములు.

జగల్లగ్నాధిపతి శనియై ప్రధానమంత్రి నామరాశ్యధిప శని యగుటయు రవి మేష ప్రవేశకాలమున కుచ్చయందు వక్రిం దేశనాయకులు చేయు శాంతిప్రయత్నము లంతగ ఫలించు నని టలేదు. కాని జగల్లగ్న ప్రవేశకాలమునకు లగ్నమునందుఁ

నుం ద్వితీయయందు బుధుఁడును, విక్రమస్థానమునందు రవి యుచ్చ
ముం దుండి పంచమమందు బృహస్పతి ధనలాభాధిపతియై లగ్న
మును, లగ్నాధిపతి యగు శనినిగూడ చూచుచుండుటచే నీసంవత్సరము
రష్యా అమెరికా దేశములకు హిందూ దేశాధినాయకునిద్వారా కొంత
స్నేహితసంబంధ మేర్పడు సూచనలు కాన్పించుటయేకాక హిందూ
దేశమునకు రష్యా అమెరికాల పరిపూర్ణ సహాయము కలుగఁగలదు.
హిందూదేశనాయకు లొనరించెడి ప్రయత్నములు మాత్రము పట్టుదల
తోడను, ప్రశాంతముతోడను కొనసాగింపవలసియున్నది. జగల్లగ్నాధి
పతియు హిందూదేశాధిపతియు నగు శని వక్రించియుండి పాకిస్థానున
పతి యగు బుధునికి నీచయు షష్ఠాష్టకస్థితియు నొకటితోనొకటి శని
ధులకుఁ బట్టుటచే నీసంవత్సరముకూడ కాశ్మీరు సమస్యలుగాని, తది
సమస్యలుగాని పరిష్కార మయి యిరువురకు సుహృద్భావ మేర్పడు
స్థ తోఁచుట లేదు. మ్లేచ్ఛగ్రహ మగు రాహువు 14-12-55 తేదీని
హిందూ దేశాధిపతి యగు శనితోఁగూడి ప్రధానమంత్రియగు జహ్వారు
లు నామరాశ్యధిపతిగూడ శనియై యా గ్రహముతో జగల్లగ్న
వేశకాలమునకు షష్టాష్టకము పట్టుటయు, బుధుఁడు 14-12-55
నికి రవిశనులకు ద్వితీయమం దుండుటయు, శనికి రాహుసంబం
ధము కలిగి జగల్లగ్నప్రవేశరీత్యా బుధుఁ డష్టమాధిపతి యగుటచే,
ప్రధానమంత్రిపై మఱియొక విఘాతచర్య డిశంబరు ఒకటి లగాయతు
నాలుగు లోఁపుగ జరుగు సూచనలు కలవు. నవంబరు 29 మొదలు
ంబరు 15 లోఁగా వాయువ్యదిశయందు భూకంపాది దోషములు
కాశ్మీరు ప్రాంతమునందు యుద్ధభయము, ప్రజానష్టము సూచింపఁ
చున్నవి. జగల్లగ్నాధిపతియుఁ దద్రాజ్యాధిపతియు షష్ఠాష్టకమును,
లగ్నాధిపతితోఁ దత్పంచమాష్టమాధిపతియునగు బుధునకు షష్ఠాష్ట
మును,జగల్లగ్నాధిపతి యగు రాహువునకును, తద్రాజ్యాధిపతి యగు
నకుఁగూడ షష్ఠాష్టకముపట్టి యీరీతిగ షష్ఠాష్టకత్రయము సంభ
వించుటయు, జగల్లాగ్నాధిపతియు హిందూదేశాధిపతియునైన శని
స్యమునం దుచ్ఛస్థుఁడై వక్రించుటంజేసియు, దేశమునందు నీచ
లు కొన్ని చెలరేఁగి శ్రావణమాసము మొదలు కార్తీక

మాసాంతము వఱకును మిగుల నలజడి కలుగఁ జేయుటయే కా
డిశంబరు 3 తేదీ మొదలు 14వ తేదీలోఁగా భూకంపాద్యుపద్రవము
కాని రాజకీయ విప్లవముగాని యుద్ధభయములుగాని కలుగు వాతా
రణము లేకెత్తును. కావున పాలకులు ప్రశాంతచిత్తులై కడుంగడు మె
కువతో రాజ్యతంత్రమును కను గలిగి ప్రవర్తింపఁ జేయవలెను. రష
దేశాధిపతి యగు శుక్రుఁడు హిందూ దేశాధిపతియగు శనికి మిత్రుఁ
నందున రష్యాదేశమునకును హిందూదేశమునకును సుహృద్భా
మేర్పడవచ్చును. కాని యీ శనిశుక్రులు పరస్పరకోణగతులై యుం
టచేఁ దాత్కాలిక శత్రుత్వము చెందుటవలన జాగరూకతతో హింద
నాయకులు రష్యాతోఁ బ్రవర్తింపవలెను. ఇటు బృహస్పతితోడన
అటు శుక్రునితోడను, పరస్పరకోణములం దుండుటయు, ఉచ్చరవిత
హిందూ దేశాధిపతి సమసప్తక స్థానమునం దుండుటయు, అటు నాం
దేశాధిపతి యగు కుజుని తోడను, ఇటు పాకిస్థానుకధిపతి యగు బుధ
తోడను షష్ఠాష్టకము కలిగియుండుటచేతను, మొత్తముమీఁద నై
గ్రహములతో నొక్కశని సమన్వయము చేసికొనవలసియుండుటచేత
ఉచ్చయందు వక్రించి యుండుటచేతను, అత్యంత జాగరూకత
విదేశవ్యవహారములు నడిపింపవలసిన గురుతరబాధ్యత మనదేశనా
కులపైఁ గలదు. లేనిచో ననేకవిషపరిస్థితులకుఁ దావొసంగుటయే క
హిందూదేశ మీనాఁటికు గడించిన ప్రతిష్ఠకు భంగము వాటిల్లకల
ఈ సంవత్సరము మనదేశమునకుఁ బరీక్షావత్సర మనవచ్చును.

— వి దే శ వ్య వ హా ర ము లు —

ఈ సంవత్సరమంతయు నమెరికా కధిపతి యగు బృహస్పతిర
త్రియసంచారము కలిగి వక్రాతిచారాదిదోషయుక్తుఁ డగుటయు,
కారణములచే నాదేశమునందలి పరిపాలనా విధానమునందు శ్రా
శు ౧౫-అనఁగా 3 వ ఆగష్టు మొదలు క్రమక్రమముగా నల
ప్రారంభమై డిశంబరు మాసాంతమువఱకు నుద్రేకస్థితికి వచ్చును
నలు కలుగుచున్నవి. అమెరికాలోని పాలకుల మానసికవ్యవస్థ నిర
మైన పద్ధతులపై నుండక తఱచు నాందోళనము చెందుచుండ
ది 2-12-55 మొదలు 14-12-55 లోపున బ్రెజిలు, మెక్సికో, న

ప్రాన్సిసో్క ప్రాంతములందు భూకంపాది దోషములచే, ప్రజానష్టము కలుగు సూచనలు కాన్పించుచున్నవి. ఇంగ్లండు దేశమున కధిపతి యగు నంగారకుఁడు జగల్లగ్నాధిపతితో షష్టాష్టకమందుండుటచే నింగ్లండు నందుఁగూడ నశాంతిసూచనలు కాన్పించుచున్నవి. రాజ్యాంగ విధానము నందుఁ గాని విదేశవ్యవహారములందుఁగాని సరియగు సమాధానమునకు వచ్చు సూచనలు కనుపట్టుటలేదు. జర్మనీ దేశమునకుఁ గూడ నంగారకుఁ డధిపతియగుటచే నా దేశము మూలమునఁ గొంత యలజడి యశాంతి బ్రిటనుకుఁ గలుగు సూచనలు కనుపట్టుచున్నవి. రష్యా దేశమున కధిపతి యగు శుక్రునకు, చతుర్థకేంద్రమునందుఁ గుజుఁ డుండుటచేఁ గొంత యిరు వుర మధ్యను సుహృద్భావ మేర్పడు సూచనలు కలవు. హిందూ దేశాధి పతియు జగల్లగ్నాధిపతియు నగు శనితో, కుజునకు షష్టాష్టకము పట్టు టచే నీరెండు దేశములు మధ్యను భిన్నాభిప్రాయము లేర్పడుట కవకాశ ములు కలవు. కావున పరస్పర సుహృద్భావ మత్యావసరము. కార్తీక బహుళామావాస్యకు సూర్యగ్రహణంబును రాహువు వృశ్చికమునందు నీచయు, శనిరవులతో సంబంధము చంద్రసంబంధము కూడ కలుగు టచే మహమ్మదీయ దేశము లగు, పాకీస్థాను, ఆఫ్ఘనిస్థానము, ఇరాను, ఈజిప్టు మున్నగు దేశములందు మిగుల ప్రమాద పరిస్థితులు, యుద్ధ సూచనలు కాన్పించుచున్నవి. చీనా, కొరియా దేశములందుఁ గూడ ప్రబలమగు యుద్ధవాతావరణము కార్తీకబహుళపాడ్యమి మొదలు కార్తీకబహుళామావాస్య-అనఁగా డిశంబరు 1 మొదలు 15వఱకు వివిధ దేశములందు నశాంతి యుద్ధవాతావరణము లేర్పడుచుండుటయు, ప్రకృతికూడ నుద్రేకస్థితియందుండుటయు సంభవించుటచే నెల్లరుఁ ప్రశాంతచిత్తము కలిగి దైవారాధనము, పరస్పరస్నేహ సుహృద్భా వములతో నుండినచో జగల్లగ్నము నందు శుభుఁడైన శుక్రుఁడుండు టయు, బృహస్పతి చూచుటయుఁ గలుగుటచే నన్ని విషమపరిస్థితులుఁ దక్కఁబడఁగలవు

సర్వేషాం సమస్త సన్మంగళాని భవంతు.

శ్రీ శ్రీ శ్రీ

చింతామణి

నామసంజ్ఞానిర్వచనము.

రాంభొట్ల లక్ష్మీనారాయణ, P. O. L.

ఆంధ్రభాషకుఁ గల వ్యాకరణములలో సత్యుత్తమస్థా
నలంకరించిన యాంధ్రశబ్ద చింతామణియందలి సంజ్ఞల సార్థకతన
శీలించుట యిందలి ముఖ్యవిషయము. ఆంధ్రశబ్దచింతామణికర్త
సంస్కృత వ్యాకరణానుసారముగఁ గొన్ని ప్రత్యేకసంజ్ఞలను గల్పి
తత్ప్రయోజన మా వ్యాకరణమున ఫలించె నని తలంచినట్లు తద
కరణానుభవమువలన విదిత మగుచున్నది. అట్లు తలంచుటయు వై
కరణుల సంప్రదాయ మనఁదగును.

నామము.

చింతామణి వ్యాకరణమున నిదియొక సంజ్ఞ. చింతామ
సంజ్ఞాప్రకరణమున, 'ప్రాతిపదికం హి నామ' అని సూ
యున్నాఁడు. సంస్కృత వ్యాకరణమున సుప్ప్రత్యయ విధ
మగు శబ్దస్వరూపమునకుఁ బ్రాతిపదిక మను సంజ్ఞ విధింపఁ బ
"అర్థవదధాతుర ప్రత్యయః ప్రాతిపదికం" అని పాణినీయవ్యాకర
సుబంతములు శబ్దము లనియు సుబ్విరహితములు ప్రాతిపదికము ల
బై నిర్వచనముచే స్పష్ట మగుచున్నది. మఱియుఁ గృత్తద్ధిత సమా
పదములుగూడ ప్రాతిపదికములు గావచ్చుననియు నందుఁ గలదు.
చింతామణికర్తయు, సంస్కృతవ్యాకరణమున రూఢ మయిన
పదిక' సంజ్ఞను విడనాడి, దానికి బదులుగ 'నామ' అను ప
గల్పించెను. అనఁగాఁ జింతామణి సూత్రములం దుపయోగిం
'నామ' పదము ప్రాతిపదికార్థమున నుండు నని గ్రహింపఁ దగ

ఈ రచనా విధానము సరసముగనే యున్నది. స్వతం
వ్యాకరణమును వ్రాయువారు సంజ్ఞలనుగూడ స్వతంత్రించి స

యే యుత్తమపద్ధతి. కాని యీ సంజ్ఞల సార్థకతను గమనించుట
విమర్శనీయాంశము.

ఆంధ్రశబ్ద చింతామణియందేను సూత్రములలో 'నామ'పదము
గింపఁ బడెను. చింతామణికి వ్యాఖ్యానములు, వివరణములు,
ములు నగు గ్రంథరాజములందా 'నామ' పదము విభిన్నరీతుల
ంపఁబడినది. గమనింపుఁడు.

1. జోపవిభక్తిక సంజ్ఞావర్ణా ష్టింట్యాదయో భవంతీహ,
దే ర్నామ్నాం స్యుస్తేహి విభక్తౌ సమాసేచ. ఇది చింతామణి
ము. ఇందు, 'నామ్నాం=ప్రాతిపదికములకు' అని యర్థము
మునఁ గలదు. ఇది యుచితమే. రుల్వాద్రి ప్రాతిపదికములకు విభ
లు పరమయిన టింట్యాదులు వచ్చును. ఉ॥ నీరు+లో=నీటిలో
కి = ఇంటికి, ఇచ్చట, నీరు, ఇల్లు' అనుపదములను ప్రాతిపది
గనే గ్రహింపవలెను. వికృతిపదములలో సామాన్యముగఁ
దికరూపము ప్రథమైకవచనరూపమును బోలియుండును.

—ప్రాతిపదికము, నీరు—ప్రథమైక వచనము.
—ప్రాతిపదికము, ఇల్లు—ప్రథమైక వచనము.

సుబ్లోపమునఁ బ్రథమాంతములు ప్రాతిపదికములను బోలియుం
ుందలి సాంప్రదాయము.

2. 'న్వంతాన్నామ్నః కుజ్ఞ్వర్బహువచనే' అను సూత్రము
. బహువచనము పరమం దుండఁగ విధింపఁబడు 'కుజ్' ప్రత్య
ప్రాతిపదికమునకు సంబంధించునుగాన నిచ్చటి నామపదమునకుఁ
క మని యర్థము సముచితమే. ఉ॥ కొలను+లు కొలఁకులు.

. 'డౌపవిభక్తిక నామ్నామత్వం స్యాత్సప్తమీ తృతీయార్థే'
ఁడవసూత్రము. ఈ సూత్రమునందునను నామపదము ప్రాతి
గ్రహింపఁబడినది. ఉ॥ మిన్ను+న=మింట.

4 'నామ్నః కవర్ణకస్యాత్స్వార్థేస్యాదుత్వమపి పరే తస్మి
ఉ=పొలంతి+క = పొలంతుక. ఈసూత్రమున నామప
ప్రాతిపదికార్థమునఁ గలదా యను ప్రశ్న జనింపవచ్చును. కవర్ణక
నము ప్రాతిపదికమునకా ? లేక శబ్దమునకా ! యను సందేహము
గును. పొలంతి యను పదము సంపూర్ణశబ్దరూపము. దానిపై
మున కవర్ణకమును, తదాధారముగ నుత్వమును విధింపఁబడుచు
దానంజేసి 'పొలంతుక' యను రూపము నిష్పన్నమయినది.
నిచటఁ బ్రాతిపదికత్వము నశించె నని యనుమానము జనించును.
యట్లు సందేహింపఁబడ లేదు.

'అనుక్తమన్యతో గ్రాహ్యం' అను న్యాయమునుబట్టి, య
నామపదము ప్రాతిపదికార్థమున విధింపఁబడెను. కావున సంస్కృత
కరణమునఁ బ్రాతిపదికకే యే లక్షణములు నిర్వచింపఁబడెనో య
యు నిందు సమగ్రముగ ననువర్తింపఁబడు నను నాశయము చింత
కర్తకుఁ గలదు. కావున 'పొలంతి'పదము ప్రాతిపదికమేగాని శబ్దము
'కృత్తద్ధిత సమాసాంతములు ప్రాతిపదికము లగు 'నను సంస్కృత
రణపద్ధతి యిచట ననుసరింపఁబడెను. ఇచటి వర్ణకము స్వార్థ
విధింపఁబడిన తద్ధితప్రత్యయము. కానఁ బ్రాతిపదికత్వార్థ మనిర్వా

5. "అపిసంయుక్త సమాప్తో భూయోంతే లుః
ప్రదృశ్యతే నామ్నాం" చింతా - సూ. 78. (అజంత

ఈ సూత్రోదాహరణములందు రెండు బహువచన ప్రత్యయ
లున్నవి. ఒకటి సంయుక్తలుకారము (ళ్లు) మఱియొకటి యసంయు
లుకారము (లు) ఇందు సంయుక్తలుకారము (ళ్లు) తొలుత నామ
(ప్రాతిపదికమును)నాశ్రయించినది. నీరు+ళ్లు=నీళ్లు అనురూప మం
పిమ్మట యసంయుక్తము చేరిన 'నీళ్లులు' అనురూపము నిష్పన్న
నది. ఇయ్యది చింతామణివ్యాఖ్యాతల సమన్వయపద్ధతి.

ఇచ్చట 'నీరు' అను ప్రాతిపదికము 'లు' అను బహువచన త్యయముతోఁగూడి 'నీళ్లు' అను శబ్దస్వరూపమును దాల్చి, తన తిపదికత్వమును విడనాడుకొన్నది. అట్టి సమయమున మరల 'లు' ను ప్రత్యయము ప్రాప్తింపఁ బూర్వపదమునకు నామత్వసిద్ధి యెట్లు? మము గానిచో నీ సుబుత్పత్తి యెట్లు సమకూరును? సూత్రమందలి మపదమునకు సార్థక్య మెట్లు! "నామ్నా మంతే భూయః లుః ప్రద్యు తే" అను వ్యాఖ్యాన మెట్లు సంగత మగును! సూత్రమందలి "సంయుక్త రూప్తోపి" అను లుకారవిశేషణమే నామపదమునకుఁ గల ప్రాతిపది కార్థమును ద్రోసిరాజనుచున్నదిగదా! కాన నీ సూత్రమందలి నామ మునకు సుబంత మను నర్థము చెప్పక తప్పినది కాదు.

కాన నీసమన్వయపద్ధతి చింతామణీయాశయమునకు విరు ము. అందుచేఁ బూర్వాపరసూత్రపరిశీలనను గమనించిన యీ త్రమున నామపదము నిరర్థక మని తోఁచుచున్నది. ఈ సూత్రము వాత విధింపఁబడిన 'కేషాంచి దుకన్తానాం నేతి విభక్తౌ పునో లు క్యత్" అనుసూత్రముతోఁ గలిపి 'నామ్నాం కేషాంచి దుదన్తానాం...' సూత్రమును సవరించిన చింతామణీయాశయము సార్థక మగును. తము లగు గొన్ని ప్రాతిపదికములకు 'స' అను విభక్తి ప్రత్యయము యిన 'ఉన్' అనుదానికి లోపము వచ్చును' అను నర్థము స్ఫుట ను. విభక్తిపరత్వము ప్రాతిపదికములకే సహజముగాన నీసూత్ర నామపదముఁ జేర్పుటయు నుచితమే.

'విభక్తి పరమగుచుండ' అను నర్థమును బట్టి పూర్వమందలిది పదికమే యగును గాన మరల నామపదము సూత్రములో నేల శంక జనింపవచ్చును. స్పష్టప్రతీతి కల్గుచెప్పె ననుట మొదటి ధానము. నామ పదమునకు సార్థకతను నిలుపుట రెండవ ప్రయో ము. పూర్వ సూత్రమున విభక్త్యంత రూపములను గూర్చిన క ముండుటచే నట్టిదానిని నిషేధించుట మూఁడవ ప్రయోజనము.

మఱియు 'అపి సంయుక్త' సూత్రమున నామపదము లేకున్న
తత్సూత్ర సాధ్యము లగు నుదాహరణముల కెట్టి యడ్డంకియుఁ గానరాద
మొనళ్ళులు, నీళ్లులు, విండ్లులు, పండ్లులు, అను నుదాహరణము
బహువచన ప్రత్యయముమీఁద బహువచన ప్రత్యయము గల రూ
ములు. మొదటి బహువచనము పూర్వ సూత్రముచే సిద్ధిన్న మం
యుండఁ దిరుగ నీ సూత్రముచే నీ విశేష రూపము విధింపఁ బడిన
ఇది విశేష రూప మనుటకు 'సూత్రమందలి 'ప్రదృశ్యతే' యను పద
సాధకము. ఇందు నామ పదమునకుఁ బ్రయోజనముగాని, తదభా
మున లోపముగాని లేదు. కావున నీ నామపదము నుత్తరసూత్రము
ననున్వయించిన నరసమును సప్రయోజనము నగును.

చింతామణియభిప్రాయమును గ్రహించినవాఁ డగు చిన్నం
సూరి తన వ్యాకరణమున నొకానొకచో "నామంబు బహువచనాం
తుల్యంబు బహువచనంబు నెనయు" అని సూత్రించి నామపదసా
ర్థక్యమును నిలఁబెట్టెను. కాని చింతామణి సూత్రమందలి నామ పదము
మాత్రము పూర్వవ్యాఖ్యాతలను బట్టి యీసూత్రమందే యుం
కొనెను.

6. "కవిభల్లటైః క్రియాణాం నామ్నాంచోల్లోపః ప్రదృశ్యతే
హ్యేషు, ప్రథమైక చ సూత్రే ప్రాకృతే నాంతాదయోపి
కథ్యంతే"

చింతామణి — హలంత=సూ 23.

ఈ సూత్రమునఁ గవిభల్లటుఁ డను నొక యాంధ్ర వైయాకరణు
మతము రూపింపఁబడుచున్నది. ఉకారలోప మిందుఁ బ్రధానకార్యమ
ఆ లోపము ప్రాతిపదిక మాత్రమునకా? లేక సుబంతమునకా? యు
నది ప్రశ్న. ఉదాహరణములనుబట్టి చూడ నీ లోపము సంపూర్ణశబ్ద
లకే విధింపఁబడినట్లు తెలియుచున్నది. ప్రాతిపదికములందు లోప

విధింపఁబడినట్లు కానరాదు. మఱియు, "ప్రథమైకవచన మాత్రే" యను సూత్రస్థపద మీ లోపము ప్రాతిపదికములకుఁ గాదని స్పష్టము చేయుచున్నది. కాన నీసూత్రమందలి "నామ్నాం" అను పదమునకు 'సుబంతములకు" అని యర్థము చెప్పకతప్పదు,

అహోబలపతి తన వ్యాఖ్యానమున, 'కన్నెఱచి, యని యుదాహరించెను. కన్నను + తెఱచి ద్వితీయకుఁ బ్రథమార్థము: కన్ను + తెఱచి ద్విత్వలోపము, "కను + తెఱచి, పైసూత్రముచే నుత్వలోపము కన్నెఱచి. ఇట్లు ప్రథమైక వచనమున కుత్వలోపము నిర్ణయింపఁబడినది. ఈ ప్రణాళికను బట్టి చూచిన "నామపదమునకు" చింతామణికర్త నిశ్చయించిన ప్రాతిపదికత్వార్థము సన్నగిల్లిన దనక తప్పదు.

అహోబలపతి యీసూత్రవ్యాఖ్యానమున నామ పదమున కర్థమును వివరింపకపోయినను, 'వాత్మ్యాన్యదోద్రుతస్య' అను సూత్ర వ్యాఖ్యానమునఁ గవిభల్లట సూత్రము ప్రాతిపదిక విషయ మని మాత్రము వ్రాసెను. వాని యుదాహరణములు మాత్రము సుబంతములకే కానఁగుచున్నవి. ఇయ్యది పరస్పరవిరుద్ధము.

శ్రీ॥ శ్రీ వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు తమ సంహితా సర్వస్వమున "నామ్నాం=సుబంత పదములయొక్కయు" నని స్పష్టముగ నిచ్చటి నామ పదమునకు సుబంత మని యర్థమును వివరించిరి. మరియు నహోబలపతి నామ పదమునకుఁ బ్రాతిపదిక యని యర్థమును చెప్పె నని యధిక్షేపించిరి.

మఱియు, "ప్రథమైక వచన మాత్రే = ప్రథమైక వచన సామాన్యమందు, ప్రథమైక వచన సదృశములు మున్నగు ప్రథమైక విభిధ చనములం దని యర్థము. క్రియాపదముల తుదినిల్చు పురుషబోధక ప్రత్యయములు ప్రథమాంత సర్వనామముల తుదివర్ణములే యగుటం జేసియవి సాక్షాత్తుగఁ బ్రథమా విభక్తులు కాకున్నను, ప్రథమా

సదృశము లనఁదగునుగాన వాని సంగ్రహమునకై మాత్రశబ్దము ప్రయుక్తమయ్యె నని గ్రహింపవలయును" అని వ్రాసి, మాత్రపదము నకు స్వారస్యమును వివరించుచు, నామము లనఁగా సుబంతములే యను నర్థమును దృఢ మొనర్చిరి,

ఇంకను "కవిభల్లట" మతమున ప్రథమా మాత్రిక వచనమందే యుల్లోప మగు ననియు 'ను' అనుదానికే యుల్లోప మను నిర్ణయము లేకుండుటచే 'రాముల్, వనముల్, బాలుర్, ఎల్లర్, చూడర్జనులు; వత్తుర్జనలు, మున్నగు రూపములు సాధ్యములగు" ననియును వివరించిరి. మాత్రపదమును చిత్రవిచిత్రముగ నొకచో సామాన్యార్థము నను, నొకచో సాదృశ్యార్థమునను, మఱియొకచో నవధారణార్థము నను నన్వయించి స్వసిద్ధాంతమును బ్రకటించిరి.

ఈ మతభేదములను బరికించిన నామపద ముభయరూపమున వ్యాఖ్యానింపఁబడియు నుదాహరణములపట్ల సుబంత మను నర్థమును స్ఫురింపఁజేయుచున్నది. ఇట్లు విభిన్నాశయములకు మూలాధార మగు నీ సూత్రమును బరిశీలించుట యవసరము. ఈ సూత్రమునకుఁ బూర్వాపరసూత్రము లన్నియు సర్వనామశబ్దసాధనపరములు. తన్మధ్యమున నీ యుల్లోపశాస్త్రప్రసంగము సూత్రప్రణాళికకు విరుద్ధముగ నున్నది.

హలంతప్రకరణమున 'దేశ్యాదస్మద్యుష్మచ్ఛబ్దాత్' అనుసూత్రము మొదలుగఁ దొమ్మిదిసూత్రములు సర్వనామ శబ్దరూపసాధకములు గలవు. పిమ్మటఁ గవిభల్లట సూత్ర మున్నది. తరువాతి మూఁడు సూత్రములును సర్వనామశబ్దసాధనమాత్రపరములు. కవిభల్లటసూత్రము సర్వనామేతరశబ్దసాధనప్రయోజనము. ఇట్టి సూత్రమున కీచోట ప్రయోజనము మృగ్యము.

పాణినిసూత్రములందువలె నిందు పూర్వాపరసూత్రముల నుల్లంఘించు పద్ధతి కానరాదు. ఆర్యావృత్తము లన్నియుఁ బ్రత్యేకవిష

యములను సమగ్రముగ సూచించుచున్నవి. కాన నీ సూత్రము ప్రత్యాఖ్యానయోగ్య మనఁదగును. ఈసూత్రమందలి విషయము చింతామణిమతము కా దని యాసూత్రమందలి కవిభల్లట పదము సూచించుచున్నది. ఇయ్యది లేనంతమాత్రమున రూపసాధనప్రక్రియలో నెట్టికొఱతయుఁ జూపట్టదు. సూత్రమునకు విషయము లగు నుదాహరణము లన్నియుఁ బ్రకారాంతరసాధ్యము లగును.

'చూడర్జనులు, వత్తుర్ఘనులు, సహింతురో, కన్దైఅచి, చన్గడిచి, విల్వాని, కల్ద్రావి, పేర్వాడి, గోర్మోసి, కన్దోయి, చన్దోయి, అను రూపములు కవిభల్లట సూత్రమున కుదాహరణములు. ఇందు, చూడరు, వత్తురు, సహింతురు, అను మూఁడు పదములు క్రియాత్మకములు. వీనియందలి యుత్వలోప మథర్వణ మతమునఁ గలుగ వచ్చును. చింతామణి చెప్పని విషయమును వివరించుట యథర్వణుని యాశయము గదా! "కృత్రిచి శ్రీఘగవ్యస్యాదుతో లోపః ప్రయోగతః" అని యథర్వణాచార్యుని కారిక. ఈ కారికచేఁ బై రూపములే గాక. పేర్వాడి, గోర్మోసి, మున్నగు రేఫాంత రూపము లన్నియు సాధ్యము లగును. మిగిలిన పదము లన్నియు "క్వచిద్భవే త్సమాసేపి ప్రాణి మాత్రస్య సంశ్రుతిః" అను కారిక యందలి 'అపి' శబ్దద్వారమున సాధింపఁ బడును. కాన రూపసాధనమునఁ బ్రయోగ ముండదు.

అజంత ప్రకరణమున నుత్వలోపమును విధించు సూత్రముల న్నిధినంచుటయు నంత సమంజసముగఁ దోఁపదు. ఈ సూత్రార్థమే దురూహ్యముగ నున్నది. కవిభల్లట సూత్రార్థము:-

కవిభల్లకైః=కవిభల్లటుఁ డను వ్యాకర్తచే, క్రియాణాం=క్రియాపదములకు, నామ్నాంచ=శబ్దములకు, ఉల్లోపః=ఉకారలోపము, ఇష్యతే=ఇష్టమగుచున్నది (అంగీకరింపఁ బడుచున్నది) ఇదిరెండక వాక్యమునకు వ్యాఖ్యానము. చింతామణి సంజ్ఞాప్రణాళికానుసారముగ

'క్రియా, నామ' శబ్దములకు 'ధాతు, ప్రాతిపదిక' ము లను సర్థము
జెప్పవలెను. ధాతు ప్రాతిపదికములలో నుల్లోప విధానమునఁ గలు
ప్రయోజనము కానరాదు. యథాతథముగఁ గ్రియా శబ్దములను
మును గ్రహింత మన్న కొన్ని సందేహములు గలుగుచున్నవి.
యం దీ యుల్లోప మెచ్చటఁ గలుగును ? అది మధ్యాంతములలో
యుత్యమునకుఁ గలుగును. అంత్యమం దని చెప్పుట కాధారము లే
పూర్వాపర సూత్రములనుండి యనువృత్త్యపకర్షల ద్వారా గ్రహిం
మన్న లోప పదమే పూర్వాపర సూత్రములందును గానరాదు. ఇ
న్న దీ మొదటివాక్యము.

ఏషు= ఈ లోపస్థలములందు, వికృతౌ=వికృతిభాషయందు, ప్ర
మైకవచనమాత్రే=ప్రథమైకవచనమందే, నాంతాదయోపి కథ్యం
నాంతాదులుగూడఁ జెప్పఁబడుచున్నవి, ఇది రెండవ వాక్యవ్యాఖ్యాన

'ఏషు' అను పద మిదంశబ్దస ప్తమీ బహువచనాంతరూప
ఇదంశబ్దము పురోనిర్దిష్టవస్తువు నెఱింగించును. యచ్ఛబ్దపరామృష్ట మగు
ఇచ్చట నేదియుఁ గానరాదు. వీనియం దనఁ గా వేనియం దని శంకజని
చున్నది. క్రియలు నామము లని సమాధానమును జెప్పవలెను. అప్పు
క్రియానామములం దని యర్థము స్ఫురించును. లోపమునకు స్థానభూ
ము లగుటంజేసి వానిని స్మరింపక తప్పదు. ఇంక, 'వికృతియందుఁ బ
మైకవచనమందే' అనుపదములకు సమన్వయ మెట్లు ? పోనిండు. ఏ
వ్యత్యాసము నంగీకరించి. 'వికృతి పదము లయి, ప్రథమైకవచన
లయిన లోపస్థలము లగు క్రియానామములందు' అని యర్థమును
యింతము. 'నాంతాదయోపి=నాంతాదులుగూడ' ఈ పదము దే
సమన్వయించును. కథ్యంతే=చెప్పఁబడుచున్నవి. ఏ మవి! ఏవి!
సమాధానము తెలియదు. విధేయ మేదియో కానరాదు. నాంతాద

కూడ నని ప్రత్యేకించుటకు ముందే యంతశబ్దములైన విధింపఁబడినవా? అదియును లేదు. ఆదిపద మన్ని యంతములను బోధించుచుండ 'నపి' పద మేల? దానిప్రయోజన మేమి? ఇంతకుఁ బై రెండువాక్యముల సన్వితముల్లై 'దశమాషాః షడపూపాః' అన్నట్లున్నవి. కాన నియ్యది ప్రత్యాఖ్యాన యోగ్య మనుటలో ననౌచితి కానరాదు.

లేదా, విభక్తి వచన వ్యత్యాసములను జూడక భావార్థ మొకటి ల్పించిన నీ సూత్రమున కీ క్రిందిరీతి నర్థమును జెప్పవచ్చును. కవిభల్ల ుని మతప్రకారము క్రియాపదములందును, శబ్దములందును, ఉకార ోపము కలుగును. ఆ లోపము వికృతిపదములకే వచ్చును. ప్రథమైక చనమందే కలుగు, ర్వాంతల్వాంత శబ్దములకే కలుగును. కొన్ని యెడల నాంత శబ్దములకుఁగూడ రావచ్చును. ఆదిశబ్దము సమయాను ారముగ విని యోగించు కొనుట కుపయోగించును. ఇట్లు భావమును ల్పించిన కవియాశయము నెఱవేఱినట్లు తోఁచును. ఉదాహరణములలో ు-లు-ను.' అంతము లగు శబ్దములే యుల్లోపమునఁ గనఁబడుచున్నవి. ఏతి రే యంతశబ్దము కనఁబడిన నాదిశబ్ద ముండనే యున్నదిగదా.

ఈ తీరున సమన్వయము కాని రచన చింతామణీ కర్త దనుట ంటె దీనిని విడుచుట సమంజస మని తోఁచెడిని. పైనుదహరించిన ుధర్వణుని కారికలను గమనించి, యీ యార్యావృత్తము నెవ్వరో చించి యుం డుంచి యుందురు. లేదా ముందుగ నిట్లున్న యథర్వ ుఁడు దానిని మార్చి యుండును. అంతియ కాని యిది చింతామణీ ర్త విరచితము కా దని తోఁచును.

వ్యాకరణసాంప్రదాయమును జక్కఁగ నెఱింగిన చిన్నయసూరి న బాలవ్యాకరణమున నీ సూత్రమునకు సరి యగుదానిని సూత్రించుట దు. తా నుదాహరణముల నాధారముగఁ గొని నూతనమార్గము నవలం

బించెను. బాలవ్యాకరణము నత్వలోప విధాయకసూత్రము లా
కలవు. అందు మొదటిది 'బహువచనము పరమగునపుడు డ-ల-ట
లయుత్వమునకు లోపము". రెండవది 'రు వర్ణకంబు పరంబగునప్
నున్న మీఁది త-న-డ లయుత్వమునకు లోపము. ఈరెండును నీ కవిభ
సూత్రవిషయములు కావు. మూఁడవది పదమధ్యంబుల 'న-ల-డ
లయుత్వలోపము. అదియుఁ బ్రకృతసూత్రమునకు విషయము కాదు. అ
రాది సూత్రము, చుక్పరకరువర్ణసూత్రమును బ్రత్యేకవిమ
బోధకములే.

పదాంతంబులయి యసంయుక్తంబయినను-లు. రు ల యుత
బునకు లోపంబు బహుళంబుగా నగును." అను సూత్రి మీ
భల్లట సూత్రవిషయమునకు సరియగునట్లున్నది. కాని యీ సూ
మందలి స్పష్టత దానియందేమియుఁ గానరాదుగదా.

ఇఁక నీసూత్రమునకు శ్రీ చినసీతారామస్వామిశాస్త్రిగారి వి
ణమును వారిసర్వస్వమునుబట్టి పరికింతము. "ప్రథమైకవచనమాత్ర
ప్రథమైకవచనసామాన్యమందు, ప్రథమైకవచన సదృశములు ము
గు వివిధ ప్రథమైకవచనములందలి యర్థము. క్రియాపదముల తు
నిల్చు పురుషబోధక ప్రత్యయములు ప్రథమాంత సర్వనామమ
తుదివర్ణములే యగుటంజేసి యవి సాక్షాత్తుగఁ బ్రథమా విభక్తు
కాకున్నను బ్రథమాసదృశము లనఁదగునుగాన వాని సంగ్రహము
మాత్రశబ్దము ప్రయుక్తమయ్యె నని గ్రహింపవలయును" అని వివ
మాత్రశబ్దప్రయోజనమునుగూడ నుద్ఘాటించిరి. మాత్రపదమున
సిద్ధమగు సాదృశ్యార్థమును గల్పించి యిట్లు రూపసాధన ప్రయ
మును గావించుట యతని యఘటితఘటనాసామర్థ్యమును వెల్
చునేగాని యుక్తియుక్తము శాస్త్రీయము కానేరదు.

మఱియు నీసూత్రము ముఖ్యోద్దేశము "నేను తాను శబ్దముల ప్రథమైక వచనములం దుల్లోపముఁ గావించుటయే" యని వివరించి యహోబలు నధిక్షేపించిరి. యుష్మదస్మచ్ఛబ్ద ముల్లోపము గావించు తలంపు గల కవి యిట్టి విధిని సూత్రమును రచించునా? వాని ప్రాధాన్యమును దెల్పి మిగిలినవాని యప్రధానతను వెలువరించునుగదా! కాన నేదో యొక రూపమును సాధింపుతలంపున నిట్టి వక్రమార్గము నవలంబించుటయు నంత యుక్తిసహముకాదు.

7. "షష్ఠీ భవే ద్వితీయాతుల్యా తత్పురుష సంస్థితా నామ్నాం"

"నామ్నాం తత్పురుష సమాసే యా షష్ఠీ సా ద్వితీయా తుల్యాస్యాత్. రాముని గుణములు, రామగుణములు, రాములగుణములు, కవినేర్పు, విష్ణురాణి, ... ఇత్యాదులు. అని యహోబలుని వ్యాఖ్యానము. ప్రాతిపదికలకుఁ జెప్పు తత్పురుషసమాసమందలి యే షష్ఠి కలదో యది ద్వితీయాతుల్య యగు నని కాని, సుబంతములకుఁ జెప్పు తత్పురుషసమాసమందలి యే షష్ఠి కలదో యది ద్వితీయాతుల్య యగు నని కాని యర్థమును జెప్పవలెను. తత్పురుషసమాసము ప్రాతిపదికములకగునా? లేక సుబంతముల కగునా యనునది ప్రశ్న. ప్రాతిపదికములకగు నని చెప్పుట యశాస్త్రీయము. సుబంతము ల కగు నని చెప్పుట పునరుక్తము. ప్రయోజనశూన్యము. కాన నీసూత్రమందలి నామపదము వ్యర్థము, నిరర్థకము.

సర్వస్వకారులుమాత్రము, తత్పురుషసంస్థితా=తత్పురుషసమాసమందున్న, నామ్నాం=ప్రాతిపదికలపై వచ్చు, షష్ఠీ=షష్ఠీవిభక్తి, అని యన్వయించి యిచ్చుటి నామపదమునకుఁ బ్రాతిపదిక యని యర్థమును వ్రాసిరి.

విభక్తిప్రత్యయములు ప్రాతిపదికలపై వచ్చుట వ్యాకరణ

సాధారణ మైయుండ నిట నా యభిప్రాయమును బునరుక్తము గాని
నామపదమును వ్యాకరణకర్త ప్రయోగించుట నిరుపయోగముకాద
ఇట్టి వాక్యసమన్వయముగూడఁ బ్రయాసనాధ్య మగును గదా!

ఇంతకు నిట నామపదము సర్వవ్యాకారుల మతమునఁ బ్రాతి
కము. అహోబలుని మతమున నస్పష్టము.

కాన నీ సూత్రమందలి నామపదము నుత్తరసూత్ర మ
"ఇదుపోత్త మోత్త మానాం బహువచన ఉపోత్తమేత ఉద్భవ
అను సూత్రముతోఁ గలిపి సమన్వయించుట యుత్తమము. బ
వచన ప్రత్యయము పరమం దుండ నికారమున కుకారదేశము విధి
బడుచున్నది. కాన నీ సూత్రమునకు విషయము లగు పదములు ప్ర
పదికములే యగును. గాని సుబంతములు కానేరవు. సుబంతము లం
నాఁడు సూత్రమున 'బహువచనే' అను పదప్రయోగ మనవసర
గదా! కావున నామపద ముత్తరసూత్రముతోఁ గలుపుట సముచిత

ఇట్లు చింతామణి సంజ్ఞ లందలి నామ పదమునకుఁ బ్రాతిప
యనునర్థమే రూఢముగాని సుబంత మను నర్థము రూఢముకా
అట్లు వ్రాయఁ బడియున్న వానియం దా యా పట్ల సరిదిద్దుట యు
మము. ఇఁక మిగిలిన వ్యాకరణములం దీ పద స్వరూపమును ది
పుడు. కారికావళియం దీ పద మెనిమిదిచోట్లఁ గలదు. కాని యర్థ
సుబంత మనియే తెలియుచున్నది. కావున నాతనిదృష్టి సామాన
మున నామపద ముపయోగింపఁబడియున్నట్లున్నది.

బాల సరస్వతీయమున మాత్రము కొన్నిచోట్లఁ బ్రాతి
మనియు, మరికొన్ని స్థలముల సుబంత మనియు వ్రాయఁ బడి
బాలవ్యాకరణమున మాత్రము నామపదమనినఁ బ్రాతిపదికమనియ
రూఢముగ నున్నది. సుమారు పదునొకండు సూత్రములలో

పదముగలదు. ఒక్కచోటఁ దప్ప మిగిలిన స్థలము లన్నింటియందును నామపదము ప్రాతిపదికార్థముననే వాడఁ బడినది. బాలవ్యాకరణ కర్త చింతామణి యాశయమును సరిగ గ్రహించిన వాఁ డగుటం జేసి మూలానుకూలముగనే తనసూత్ర ప్రణాళికను సాగించెను. "నామయు ష్మ దస్మ దర్థంబులందుం బ్రథమ మధ్యమో త్తమంబు లగు" క్రియా —సూ 11.) అని యొక సూత్రమును వ్రాసెను.

ఈ సూత్రమునందు నామపదమునకుఁ బ్రాతిపదిక యని యర్థము చెప్పుటయు సమీచీనము. సుబంతము లని యర్థము చెప్పుట రూప సాధనప్రక్రియా విరుద్ధము. యుష్మదస్మచ్ఛబ్దములు సుబంతములు కావా? ప్రాతిపదికము లయిన యుష్మదస్మచ్ఛబ్దము లని విశేషణార్థ మును గల్పింత మన్నఁ బ్రథమ మధ్యమో త్తమములలోఁ బ్రథమపురుష మే యర్థమున వచ్చు ననెడి శంక మిగులును. 'నామ మనఁగాఁ బేరు' అని యర్థమును గల్పించి సకలవస్తు వాచిశబ్దములకుఁ బ్రథమపురుష మగు ననిన, యుష్మదస్మచ్ఛబ్దవాచ్యము లగు వ్యక్తులుగూడ సకల పదా ర్థాంతర్భూతములే యగునుగదా! కావున నీసూత్రములో నామపదము ప్రాతిపదికార్థమును విడుచుటయేగాక ప్రకృతకార్యవిరుద్ధము నగు చున్నది. అనన్యసామాన్య మగు సూత్రపద్ధతిలో వ్యాకరణమును రచిం చిన పండితుఁడు, ప్రాచీనవ్యాకర్తల మతముల నామూలచూడముగ నాకళించిన మనీషి చిన్నయసూరి యిట్లు వ్యర్థము విరుద్ధము నగు 'నామ" పదమును సూత్రమునఁ బ్రయోగించునా యని సర్వులకు సం దేహము గలుగక తప్పదు. నిపుణముగ నిరీక్షించిన నీసూత్రమున నామపదము ప్రమాదపతితముగాని కవిస్వబుద్ధికృతము కా దని తోఁచె ని. ఇచ్చటి నామపదమునకు బదులుగ 'అన్య' పదము చిన్నయ సూరిచే వ్రాయఁబడియుండును. "అన్యయుష్మదస్మదర్థంబులందుం బ్రథ

మమధ్యమోత్తమంబు లగు" అని సూత్ర ముండును. ఇట్లుండుట
రూపసాధనమున కనుగుణము. అన్వ్యర్థమునఁ బ్రథమపురుషము
యుష్మదర్థమున మధ్యమపురుషమును, నస్మదర్థమున నుత్తమ పుర
మును వచ్చు నని యర్థము స్ఫుటమగును. ఇట్లన్య పదప్రయోగ
చిన్నయసూరి రచనాపద్ధతి కనుకూల మనుట కాతని యీక్రింది సూ
మును దిలకింపుఁడు. "అన్యయుష్మదస్మత్కార్యంబులం దుత్తరోత్త
బు బలీయంబు". ఈ సూత్రమందలి యన్యపద మెట్లు సార్థక మో ప్రక
సూత్రమందలి యన్యపదముగూడ నట్లే సార్థక మగును. అంతేగ
"నామం బనఁగాఁ బ్రాతిపదికము" అనెడి స్వసిద్ధాంతము సార్థక మ
ను. చింతామణి యాశయము నిర్దుష్టముగ నెఱవేఱును.

ఇచ్చట బాలవ్యాకరణమునకు వ్యాఖ్యానమును వ్రాసిన
యభిప్రాయములను బరికింతము. సర్వస్వకారులు, గుప్తార్థప్రకా
కారులు, పేటికాకర్తలు మున్నగువా రందఱును యుష్మదస్మద్భిన్న
లగు మిగిలిన పదము లన్నియు నని సర్వశబ్దసాధారణముగ నామ
మున కర్థమును వివరించిరి. ప్రకృతలక్ష్యసాధనమున కా యర్థ మనుకు
మగునేకాని నామపదసార్థకతమాత్రము లభించినట్లు తోఁచదు.

ఇట మఱియొక వాదము కలదు. నామ మనఁగాఁ బ్రాతిప
మనియే యర్థముగదా! ప్రాతిపదికము ప్రథమార్థసాధారణ మగ
గదా! ప్రాతిపదికార్థమాత్రే ప్రథమా' అని పాణినీయము. కానఁ
మార్థము వచ్చిన దని చెప్పుదురు. పై వాద మంతయు సమంజస
కాని ప్రథమార్థ మనఁగాఁ బ్రథమావిభక్తి యని గదా యర్థము. ప్రథ
విభక్త్యర్థమునఁ బ్రథమపురుషమువచ్చును అని వాక్యము. ప్ర
పురుషము ప్రథమావిభక్తిలోనే వచ్చునా? మఱియొకవిభక్తి యున్న

రాదా? "రామునిచే వాలి చంపఁబడెను" ఈ వాక్యమునఁ బ్రథమపురుషము రాలేదా? నీవు, నేను, అనునవి ప్రథమావిభక్తులు కావా? వానియందు మధ్యమాదులు రాలేదా? కానఁబై వాదము వ్యాప్త్యతివ్యాప్తిదోషదూషిత మగుచున్నది. ఇంతకు నిచటఁ బ్రథమాదివిభక్తులను నిర్ణయించుట కవి యాశయము కాదుకదా. కాన "నామ" పదమునకు బదులుగ 'అన్య' పదము సముచిత మని తోఁచెడిని.

ఇంక ఆంధ్రభాషానుశాసనకర్తలు నామ మనఁగాఁ బ్రాతిపదిక మనియే నిర్వచించిరి. ఆంధ్రభాషా వికాసమును వ్రాసిన శ్రీ సోమయాజిగారు "నామశబ్దము చింతామణియందుఁ గేవల ప్రాతిపదికము" అని స్పష్టముగాఁ బ్రతిపాదించియున్నారు.

ఇట్లు వ్యాకర్తలు, విమర్శకులు చింతామణియందలి 'నామ' పదమునకుఁ బ్రాతిపదిక సుబంతార్థములను సమయానుకూలముగ వెలువరించిరి. కాని చింతామణియాశయముమాత్రము ప్రాతిపదికార్థమనే రూఢము. కాన 'నామ' పదమునకుఁ బ్రాతిపదిక మనియే యర్థమును రూఢ మొనర్చుట సముచితము, సరసము, సప్రయోజనము.

★

శ్రీ మద్రామాయణము-మానవత్వప్రతిష్ఠ

శ్రీ భమిడి సత్యనారాయణ శర్మ.

దశరథుఁడు

గతవ్యాసమునందు మానవు నానందము గొలుపునవి మూ
విషయములు గల వని శ్రీ వాల్మీకి మహర్షి పేర్కొనుటను గు
రచించియుంటిని. అందు మొదటిది కామము. ఇయ్యది రెండు విధ
లుగఁ బరిగణింపఁ బడుచున్నది. సృష్టి కంతకును బ్రధాన మగు
ణము కామమే. కామముచేతనే మానవుఁడేకాక సర్వవిధ జంతు
ములును సంచరించుచున్నవి! అయ్యది ప్రాణికోటి కంతకును మ
మగు సంచలనము నొసంగునట్టియు, నానందము గూర్చునట్టి
బలిష్ఠ మగు నొక శక్తి యనుటకు సందియము లేదు. అంతియ
నచేతనపదార్థములుగూడ నొక యణువుతో మఱియొకటి హత్తునట్ల
జేయునట్టి యాకర్షణశక్తి (Cohesive force) యనినంగూడ
కాదు. లోహాదులను మారణ మొనరించు వైద్యులు పాప మొనరి
రని వారికిఁ బ్రాయశ్చిత్తములు విధింపఁ బడినవి. దేవవైద్య
నశ్వినులు దుర్బ్రాహ్మణులుగఁ బరిగణింపఁ బడి వారికి యజ్ఞముల
హవిర్భాగము లర్పించుటకుఁగాను యజమాని ప్రాయశ్చి
గల్పించుటకునై యాశ్వినపశువు నుపాలంభము సోమయాజి యొ
పవలె నని "తస్మా దశ్వినా దుర్బ్రాహ్మణౌ" "అశ్వినం ధూమ్రముల
మాలభేత యో దుర్బ్రాహ్మణ స్సోమం పిపాసే దితి" యని వే
విధించుచున్నది. కావున నీ తీరున నీ విశ్వ మంతయుఁ గామశక్తి
సృజింపఁ బడి సంచరించుచున్నది. అందువలన నయ్యది యథర
మునందుఁ బ్రధానశక్తిగఁ గూడ గుర్తింపఁ బడి యా యథర్వ శి
యుపబృంహణము గావింపఁ బడిన యశ్వమేధమూలమునను నసం
పుత్రకామేష్టివలనను దశరథుఁడు సంతానము బడయఁ గలిగెను.

యుక్తమై ధర్మబద్ధ మగు కామము వలనఁ గలుగు లాభమును వా
రసవత్తరకవితా వైభవముచే నిరూపించెను. దూషిత కామము వల
క్రోధాదు లుత్పన్న మగుచుండు నని శ్రీకృష్ణ భగవానుఁడు గీతలయ
"కామాత్సంజాయతే క్రోధః" ఇత్యాదిగా నిర్వచించెను. మా
తత్త్వమేతీరున పరిణమించు చుండునో మానవుఁ డెటులవర్తింపవ
సువిపులముగ మనకు రామాయణము బోధించుటను గ్రహించిన
పూర్వులు మనకు దైనందిన జీవితమునందు పయోగించునట్టి గ్ర
రాజముగ నద్దానిని బరిష్కరించి నిత్యమును బారాయణ మొనరి
దొడంగిరి.

ఇఁక రామాయణమునందు వాల్మీకిమహర్షి మానవుఁ
నెట్టివానిగ నిర్వచించెనో కొంచెము విచారింతిము. "Man is a th
ing animal" అని పాశ్చాత్య తత్త్వశాస్త్రవేత్తలు పరిగణిం
అంతమాత్రమున నయ్యది సమగ్ర మగు నిర్వచనము కాఁ జా
శ్రీమద్రామాయణమును బాగుగ నవగత మొనరించుకొనిన భ
వారి మానవుని నాలుగు విధములుగ విభజించి యుందు మనుజు
దేవతలను, మనుజులలో మనుజులను, మనుజులలో రాక్షస
మాత్రమే వర్ణించి యిఁక నందొక నాల్గవజాతికూడ గలదనియు "యే
ఘ్నంతినిరర్థకం పరహితం తే కేన జానీమహే"యని యట్టి యపు
కార్యధురంధరు లగు చతుర్థజాతిని వర్ణించుటకుం దగిన శబ్దజా
తనకుఁ జాల దని చెప్పి యట్టివారి నభివ్యక్తీకరించుట కీ కలిం
కవితాధురంధరులకు వదలిపెట్టెను! కావున శ్రీ మద్రామాయణమ
దలి మానవజాతి మూఁడువిధములు మాత్రమే యని తేలగలదు. అ
మానవులలో సామాన్యుఁ డగు వానినే వాల్మీకిమహాకవి తన
నాయకునిగ నవరించుకొని యున్నాఁడు! అటు లనుటచే సామాన్య
మనుజుఁ డనినఁ దన కేది లాభమో, యేది నష్టమో, పరవాని
లాభమో యేది నష్టమోకూడ బాగుగ గుర్తింపఁ గల
మానవుఁ డని రూఢిపడుచున్నది. ఏలయనఁ దదితర మృగ పక్షి
దులుగూడ నాలోచన కలిగి యుండకపోలేదు. కుదకు వాల్మీకి

అప్పలుగూడ నాలోచింపఁ గలవని నిర్ణయించియున్నాఁడు "విష్టభ్యా
హమిదం కృత్స్నవ్యాప్య తిష్ఠామి భారత" యని భగవానుఁ డుద్ఘో
షించుటచేఁ బ్రతివస్తువునం దీశ్వర చైతన్యము కలదు. ఎచ్చట నీశ్వర
చైతన్యము కలదో యచ్చట నెల్ల మానసేంద్రియము గూడ నుండినది.
అటులఁ గానిచో నొకపదార్థమును మనము సేవించిన మన మనస్సున
కల్లానంబును వే ఱొక పదార్థమును దింటిమేని వికారాది దోషము
లను గలుగు టేల సంభవించును? కావున మనస్సులేని పదార్థ మీ
సృష్టియందు లేదు ప్రకృతియం దంతటను షడింద్రియములు గల వని
"మనష్షష్ఠానీంద్రియాణి ప్రకృతి స్థానిక కర్షతి" యని గీత చెప్పుటచే
యింద్రియపంచక మన్నిటియందును మానసేంద్రియముతోఁ గూడఁ
గలసియున్న దని చెప్పుటకే సీత భూమినుండి యుత్పన్నమయ్యె ననియు
ద్రౌపది యగ్నినుండి పుట్టె ననియు మనకు వాల్మీకి వ్యాసాదులు
సూచించిరి. కాని యీ, యీ, యచేతన పదార్థములుగాని, స్థావరజం
గములుగాని వానివాని యింద్రియస్ఫూర్తిని మానవునివలెఁ దమ కర
చరణాద్యవయవములచే నిరూపింపఁ జాలవు. అట్టి యద్భుతశక్తి
దైవము మానవునకే ప్రసాదించెను. దానికిఁ గారణ మాతఁడు కోట్ల
కొలఁది జన్మలయం దాచరించిన తపఃఫల మని మన యార్షమత సాంప్ర
దాయజ్ఞులు చెప్పుదురు. కావున్న నొక బొగ్గు కణమునకును నొక
వజ్రమునకును వస్తుసామగ్రియం దేమియు భేదము గాన్పింపదు. కాని
వజ్రమునందలి తేజము, కాఠిన్యము, గౌరవము మున్నగువానికిఁ
గారణమైన విశిష్టశక్తి యెచటనుండి వచ్చెను? అయ్యది భూగర్భము
నందో మహాసముద్రమునందలి యగాధగర్తమునందో పడియుండి చిరకా
లము తప్తమగుటచే నట్టి ప్రభావము నావజ్రము సంపాదింపఁ గలిగెను.
గానుకర తప్తమగు క్షుద్రనీరము మింటి కెగసి దివ్యవారిగ మారుట
మనము గుర్తించుచున్నాము. కావున చిరాభితప్తమగు మానవుని
వాఁడు కరచరణాద్యవయవములు కలిగి జ్ఞానవిశిష్టమై యలరారుచుం
డుటకు హేతువు సత్కర్మాచరణమే యని మనకు రామాయణ
మనుశీలనము బోధించుచుండుట నా యీ ఘట్టములందు సుస్పష్టముగ

యథాశక్తిగఁ జేయుదును. శ్రీరామచంద్రుఁడు మనవలెనే లాభా ల
ములను, జయాపజయములను గామ క్రోధాదులను బ్రదర్శించి తు
దన యప్రతిహత ధర్మవిశిష్టతచే నుత్తీర్ణుఁ డగుటయే యా కావ్య
నందలిపరమార్థము. అక్కారణంబుననే నేఁటికిని రామాయణకావ్య
ప్రతి మానవుఁడును గన్నుల కద్దుకొని పఠించుచున్నాఁడు. రాముని
కష్టము వచ్చిన దని మనము చదువునప్పుడు మన నేత్రములను
బాష్పకణంబులు జలజల రాలుచున్నవి. శ్రీరామచంద్రుఁ డొకమా
వ్యక్తిగఁ గాక కేవల విష్ణువుగనే యా కవి యొక నాటకము
నాడించియుండినచో నాటకాంతమం గా యా వేషధారులతో మన
సంబంధము లేక వానిని మన నిత్యజీవనమునం దాదర్శములు గ్రహి
పము. ఇఁక నా యుద్గ్రంథమునం దొక సామాన్య మానవుఁడు గు
నత్సాంగత్య వైభవముచేఁ దన ధర్మప్రతిష్ఠను గాపాడుకొనుచు ని
క్లిష్ట సంఘటనలు వచ్చినను వానిని దన ధర్మాయుధముచే నెదురొ
నుచు నెటుల గమ్యస్థానము నందఁగలిగెనో యతినిపుణముగ వా
నిరూపించెను. అందులకు ముందుగ నేది ధర్మసంయుక్త కామము దే
దూషితకామ మగు ననువిచక్షణము మనము గావించుకొనుటకై దశ
పాత్రమునుగూర్చి పరామర్శించు టావశ్యకము. ఏలయన శ్రీమద్రా
యణము నందు కామమునుగూర్చియే విపులముగ వర్ణించినటుల
గఁ మనకీ తీరున చెప్పుచున్నాఁడు.

శ్లో॥ "కామార్థ గుణ సంయుక్తం ధర్మార్థ గుణ విస్తరమ్।
సముద్రమివ రత్నాఢ్యం సర్వశ్రుతి మనోహరమ్॥ (1-

అందుత్తమ, మధ్యమాధమ కామము లేవియే తెఱంగున ని
పించెనో మనము గ్రహింపవలెను. "తస్మాచ్ఛాస్త్రం ప్రమాణ
కార్యాకార్య వ్యవస్థితౌ" అని భగవానుఁ డుపదేశించుటచే శా
మనఁగా వేద మనియే మనము తెలిసికొనవలెను. కామశాస్త్రాది పె
శాస్త్రము లున్న నయ్యవి మనకు నిషిద్ధము లని నా మనవి. అ
గానిచో "స్వధర్మో రక్షసాం భీరు! సర్వదైవ న సంశయః।గమనం వ
స్త్రీణాం హరణం సంప్రమథ్య వా" యను రావణుని రాక్షసశాస్త్ర

గూడ లోకమునందుఁ బ్రమాణము కాఁ గలదు! కావున నిట ధర్మమన వైదిక ధర్మ మనియు, శాస్త్ర మనిన శ్రుతి స్మృతి సముదాయ సముదాహృత మనియుమాత్రమే గ్రహింపఁ బడవలెను. కావున రామాయణమునందు దశరథుఁ డను నొక కోసలదేశ ప్రభువును, నాతని కుమారుఁ డగు శ్రీరామచంద్రుని గ్రహించి వాల్మీకిమహర్షి తన కావ్యమునందలి యితివృత్తమును సాధించి యున్నాఁడు.

దశరథుఁడు మిగుల పరాక్రమవంతుఁడు. ధర్మబుద్ధి కలవాఁడు. రాజధర్మములను బిన్ననాఁటినుండియు సమగ్రముగ గురు వగు వశిష్ఠునివద్ద నభ్యసించి ప్రజారంజకముగఁ బరి పాలించినట్టి ధీయుతుఁడు. దేవేంద్రాది దేవతలకుఁ గూడ నసురులతోఁ బోరునప్పుడు సహాయ మొనరించిన పరాక్రమవంతుఁడు. జితేంద్రియుఁ డనుటకు సందియము లేదు. కాని మున్నూటయేబది భార్యలను గలిగి యుండెనఁట! ఆ నాఁటి వైభవమా యా ప్రభువుల కుండెను కాఁ బోలు. అతనికి రూపలావణ్యాతిశయములలో నందఱికన్న మిన్న యగు కైక యను గరిత భార్య యొకతె యుండెను. ఆమెయందు మిగిలినవారి యందఱియందుఁగన్న మక్కువ నెక్కుడుగ దశరథుఁడు చూపుచుండెను. తండ్రి యగు నజ మహారాజు భార్యా వ్యామోహజనిత క్షయవ్యాధిచేఁ జనిపోయెను. పాపము దశరథునియందా వ్యామోహము ద్విగుణీకృతమై దారేషణకుఁ దోడుగఁ బుత్రేషణగూడ చరమదశయందు మితిమీఱెను! చరమదశయం దనుటలో "వృద్ధస్తావచ్చింతా సంక్తః" యను శ్రీ శంకరోక్తి యెంత స్వభావోక్తియో మనము గ్రహింపగలము. ఒక వంక "వృద్ధస్య తరుణీ విష"మ్మని రూప వయోలావణ్యములు గల మగువ, ఇంకొక వంక లేక లేక బహుప్రయాసముపై వార్ధక్యావస్థ యందుఁ గన్న గుణరాశి యగు పుత్రరత్నములు. కాలము గడచినకొలఁదియు నీ తీరున వ్యామోహ జ్వరపీడితుఁడు కాఁ దొడంగె నా నృపతి. "తేన త్యక్తేన భుంజీథాః" యను నుపనిషద్వాక్యమును మఱచి కాళిదాసు చెప్పినటుల వశిష్ఠుఁ డెన్ని బోధించినను దండ్రి యగు నజమహారాజు భార్యను మఱువఁ జాలకుండినటుల దశరథుఁడు గూడఁ గైకయందలి

తగులాటమునుండి పెద్దదఁ జాలకుండెను. అందులకుఁ బ్రాయశ్చి
మేమి? శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు తమ రామాయణోపన్యాసములం
తీసుని దశరథునిగూర్చి విమర్శించిరి. "King Dasaradha seems to ha
had a fatal mistake of promising in haste and repenting at leisu
అగుఁగా దశరథుఁ డుద్రేకముతో వాగ్దాన మొనరించుటయుఁ గడ
విచారముతోఁ బశ్చాత్తప్తుఁ డగుటయు నను హృదయదౌర్బల్య
గలవాఁడు. అందుఁ గొంత సత్యము లేకపోలేదు. దశరథుఁ డుద్రి
స్వభావము గల నృపాలుఁ డనుటకు మన మాతని యశ్వమేధ య
సందర్భమును గమనించితిమేని మనకు బోధపడఁ గలదు. తా న
మేధము సేయదలంచితి నని ఋత్విజులతోఁ జెప్పి వారు వల్లె య
యంగీకరించి తనకుఁ బుత్రు లుద్భవింతు రని యాశీర్వదించి న
మాత్రమున వెంటనే యా నృపాలుఁ డంతఃపురమునకుఁ బోయి "తత
గత్వా తాః పత్నీ ర్నరేంద్రో హృదయ ప్రియాః। ఉవాచ దీక్షాంవి
యక్ష్యేఽహం సుతకారణా" త్తని భార్యలతో వెంటనే మీరు దీ
వహింపుఁ డని త్వరపెట్టెనఁట! ఏవిధముగ నొనరింపవలెను? పరికర
లేవి కావలెను? ఉపద్రష్టాద్యధ్వరగణంబుల నెవ్వరిని యోజింపవలెన
అను విషయము లెవ్వియు సమగ్రముగఁ దెలిసికొనకుండ నా
యుత్సాహోద్రేకములు చూపుటవలన మన కాతఁ డొక యుద్రి
చేతస్కుఁ డని చెప్పక చెప్పును. తరువాత వశిష్ఠప్రేరితుఁ డైన సుమ
త్రునివలన ఋష్యశృంగాధ్వర్యమునం గాని తన పుత్రకామేష్టి నెఱవే
జాల దని యెఱింగి యంత నా ఋషిని దెచ్చుటకుఁ బురోహితసమే
ముగ రోమపాదుని కడ కా దశరథుఁ డేఁగెను. దశరథుఁడు కబోది
కుమారకునిం గొట్టిననాఁటి నుండియు మిగుల పశ్చాత్తప్తుఁడై కరుణ
సంప్రపూరిత హృదయముతోఁ బ్రవర్తించుచుండెనా యని మన
బొడగట్టక మానదు. అతఁ డా యంధవైశ్య దంపతుల కుమారు
జంపినప్పు డెటుల విషాద మొందెనో మనకు రామాయణము చె
చున్నది. వారిపుత్ర వియోగదుఃఖ మాతనిమానసమును గలంచి తీ
తరవేదన మాపాదించెను. తుద కా విచారకరసంఘటన మాతనికండ్ల

గట్టిన ట్లుండి యా వృద్ధనృపతి పుత్రవియోగ వ్యథనుండి తప్పించుకొనుట కనేక యుపాయములను వెదకుచుండెను. సర్వసాధారణముగ నొక మార్గమునందుఁ గ్రూరసర్ప మున్న దని తెలిసికొనినచో మన మా దారివెంట నడువఁ జాలము. దనకు సర్పగండముకూడఁ గల దని పూర్తిగ నెఱింగి మానవుచిత్త మెట్లుండునో మన కెటుల నూహింపనగును? అతఁ డనేకవిధముల నా మార్గమునుండి తప్పించుకొనుటకు యత్న మొనరింపకుండునా? పుత్రవియోగ మెటుల దటస్థించునో, యెప్పుడు తటస్థించునో యని యా దశరథుని హృదయము కొట్టుకొనుచుండెను. విశ్వామిత్రునకు బాలుఁ డగు రాముని నీయకుండుటకొక కారణముకూడ నదియే. "ఆత్మనః కామాయ సర్వం ప్రియంభవతి" కదా! కావున నట్టి భీతి క్రమక్రమముగఁ బుత్రప్రేమకు దారి తీసెను. పరశురాముఁ డెదురువచ్చినప్పుఁడు రాముఁ డేమగునో యని దశరథుఁడు గడగడ వణంకసాగెను. ఈ తీరున నంతకంత కా నృపాలుని భీతియె వ్యామోహముగ మాఱెను!

దశరథుఁడు కైకను వివాహ మొనరించుకొనునప్పు డామెతండ్రికి రాజ్యశుల్కమును వాగ్దాన మొనరించి యామెను బరిణయ మాడెను. కాని యామెయందుఁ గూడఁ బుత్రోత్పత్తి జరిగియుండలేదు. ఒకవంక నాతఁడు రాజ్యమునందలి తన ప్రజల నత్యంతానురాగముతోఁ బ్రేమించిన ప్రజాస్వామ్యవాది. అతఁడే కాదు రఘువంశ మంతయుఁ బరిపాలనావిధానమున నేఁటి ప్రజాస్వామ్య తత్పరులకన్న మిన్న లగు దేశరక్షణదీక్షితులు "త్యాగాయ సంభృతార్థానా" మ్మను కాళిదాసవచనమును బరమలక్ష్యముగఁ బాటించిన వదాన్యమూర్తులు. పింగళి సూరనార్యుఁడు దశరథుని రాజ్యరక్షణ దక్షత నగ్గడించుచు:-

"నిలుకడ నేల విశ్వధరణిన్ గన మిత్రకులంబు వైభవో ।
జ్జ్వలతఁ దలిర్పఁ బౌరవనుసంతతి రాజుల కెల్ల హెచ్చుగన్॥

అని నుడివెను. శ్రీరామునకుఁ బట్టాభిషేక మొనరింపఁ దలంచి రాష్ట్రినుల నెల్ల నా దశరథుఁడు రావించి వారితో:-

శ్లో॥ "విదితం భవతా మేతద్యథా మే రాజ్య ముత్తమమ్।
పూర్వకై ర్మమ రాజేంద్రైః సుతవ త్పరిపాలితమ్॥"
"మయా హ్యాచరితం పూర్వైః పన్థాన మనుగచ్ఛతా।
ప్రజా నిత్య మనిద్రేణ యథాశ క్త్యభిరక్షితాః"
"ఇదం శరీరం కృత్స్నం లోకస్య చరతాహితమ్।
పాండుర స్యాతపత్రస్య ఛాయాయాం జరితం మయా॥"
(2-2-

ఇత్యాదిగ విజ్ఞాపన మొనరించి వారియభినందనానంత
శ్రీ రామచంద్రుని పట్టాభిషిక్తునిగ నొనరింప నెంచిన ప్రజాహితవ
కైక వివాహకాలమునందుఁ గేకయరాజున కాతఁ డొనరించిన ర
శుల్క వాగ్దానము ననుసరించి భరతునే కోసలరాజ్యపట్టభద్రు
దశరథుఁ డొనరింపవలసి యుండెను. అట్లయ్యును ప్రజలందఱు శ్రీరామ
తమకుఁ బ్రభువుగ నుండవలె నని కోరుటచే నాతనినే యౌవరాజ్య
భద్రునిగఁ బ్రజావాక్యము ననుసరించి దశరథుఁ డొనరింప సమక
కాని తన యభినివేశము ననుసరించి కైకేయిపుత్రునకు రాజ్య
నీయఁదలంపలేదు !

ఈ సందర్భమునఁ గొందఱు దశరథుఁడు కైకను మోస
నెంచె నని వాదింతురు. శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు దశరథునిగు
చేసిన యాక్షేప మీ ఘట్టములోనిదే! కాని య య్యది న్యాయ
యూహ కాదు. అనూచానముగ నిక్ష్వాకువంశమున జ్యేష్ఠుఁడే రా
ర్హుఁడు. అ య్యది వంశక్రమానుగత మగు ధర్మము. అందులకు
నీ తీరున నిర్వచించెను.

శ్లో. 'జ్యేష్ఠ ఏవ తు గృహ్ణీయా త్పిత్ర్యం ధన మశేషతః

శేషా స్త్వ మనుజీవేయుః యథైవ పితరం తథా' (9-105).

కావున రాజ్యమునకు శ్రీరాముఁడే యర్హుఁ డగుట నిర్వివాదము. ఇఁకఁ గైకవివాహసందర్భమున దశరథుఁ డొనరించిన వాగ్దానమునకు గతి యేమి! యని ప్రశ్నింపవచ్చును. అ య్యది ధర్మశాస్త్రము ననుసరించి చెల్లఁదగినది కాదు. ఏ షరతు ననుసరించి దశరథుఁడు కైకను వివాహ మాడెనో, యా నిబంధనప్రకార మామె సకాలమునఁ బుత్రుని గని యుండలేదు. కావున నామె యధివిన్న యయ్యెను. అధివిన్న యైన స్త్రీని వదలి పతి సంతానముకొఱ కితరస్త్రీని వివాహ మొనరించుకొన వచ్చును. అందులకు మన్వాపస్తంబాదు లీ విధముగ నిర్ణయించిరి.

శ్లో. 'వన్ధ్యాష్టమే ఽ ధివేద్యాబ్దే దశమే తు మృతప్రజా
ఏకాదశే స్త్రీజననీ సద్యస్త్వ ప్రియవాదినీ' (9-81).

ఒక వేళ నప్రియవాదిని సంతానవతి యగుచో నాపస్తంబుఁ డీ తీరున నిర్ణయించెను. "ధర్మప్రజాసంపన్నే దారే నాఽన్యాంకుర్వీత, అన్యతరాభావేకుర్వీత" కావున నధివిన్న యైన భార్యనే వదలుటకు భర్తకు హక్కు కలుగుచుండ నిఁక నామెకు రాజ్యార్హత యెచటఁ గలదు? అందుచేతనే యా విషయ మంతయుఁ బూర్తిగ నెఱింగిన మంథర కైకను బ్రబోధించునప్పుడు.

శ్లో. 'యాతౌ దైవాసురే యుద్ధే వరౌ దశరథో ఽ దాత్
తౌ స్మారయ మహాభాగే సోఽర్థో మా త్వా మతిక్రమేత్'
(2-9-28).

ని చెప్పెనే కాని యామెవివాహకాలమందలి వరమును జెల్లింపు మని శరథుని గోరుటకు బోధించియుండలేదు. నిజమునకు దైవాసురయుద్ధ మయమునఁ గైక యొనరించిన సహాయముకొఱకు నొసంగఁబడిన వర

ములకన్న నామె వివాహకాలమున నొసంగఁబడిన వరమే రాజ్య
సంపాదించుటలో నా యింటి కెక్కుడు కార్యసాధనోపాయ మ
నిస్సంశయము. కాని "స్తో ఉర్థోమాత్మామతిక్రమేత్" అని
వరద్వయమును మాత్ర మతిక్రమింపకు మని మంథర పరిబోధించ
లోని రహస్య మేమి? మూఁడు వరము లున్నందువలన నష్ట మే
లోకములో మూఁడు వరములకు స్త్రీకి హక్కుకల దని సావిత్రీ
ఖ్యానము దెలుపుచున్న దే! కావున మూఁడవ వరములో దశర
మఱింత బంధింపవచ్చునుకదా! కాని మంథరకూడ మొట్టమొ
వివాహకాలమందుఁ గైకకీయఁబడిన వరము చెల్ల దని యెఱింగియు
టచే నవమాయికురా లగు నా దశరథపత్ని యావరమును జెల్లింపు
కోరనేని దశరథుఁ డది చెల్లఁదగినది కా దని వెంటనే నిరాకరిం
చ్చును. అటు లయిన భరతుఁడు తండ్రిచే విప్రోషితుఁ డగుటకుఁ గా
మేమి? భరతుఁ డుండినఁ బట్టాభిషేకము తప్పక జరిగియుం
దేమొ! పైఁగ దశరథుఁ డా కాలమునందే శ్రీరామయౌవరాజ్యపట్టా
షేకమునకుఁ గడంగుటకుఁ గారణ మేమి?

సర్వసాధారణముగ నెక్కుడు ప్రేమగలవారి కేయాపాటము వ
ల్లునో యని మానవహృదయము సదా శంకించుచుఁ గొట్టుకొనుచుం
స్వభావ మని యెల్లరకును విదితమే. దశరథునకు నలువురుపుత్రు లం
రాముని యందుఁ బ్రేమ యెక్కుడు. గుణవైభవములచే శ్రీరామ
ద్రుఁడు లోకమునకుఁ గూడ మిగుల ప్రీతి గొలుపుచుండెను. అంద
భరతుఁ డుండెనేని కేకయరాజాదులనుగూడ నాహ్వానింపక దప్ప
అట్టితఱిఁ గేకయరాజు కైకకు దశరథుఁడు తన వివాహకాల మందిచ్చి
వాగ్దానమును జెల్లింపవలె నని కోరకుండ నెట్లుండఁగలరు? మి
మెత్తని హృదయముగల రామచంద్రుఁడు తండ్రిని సత్యప్రతిష్ఠ గల

ఎగఁ జేయుట కట్టి విషమపరిస్థితులందు రాజ్యమును ద్యజింపక
ానఁడు. కానివలన వంశక్రియానుగత మగు ధర్మ ముత్సన్న మగు
యుకాక ప్రజాహితమునకుఁ గూడ భంగము వాటిల్లఁగలదు. కావున
శరథుఁడు శ్రీరామచంద్రునితో :—

శ్లో. 'విప్రోషితశ్చభరతో యావదేవ పురాదితః

తావ దేవాభిషేక స్తే ప్రాప్తకాలోమతోమమ' (2-6-25).

ని శ్రీరామునితో ననకఁ దప్పలేదు. తనకుఁ బ్రియుఁడగు భరతుఁడే
ఉండఁ దనకుఁ బట్టాభిషేకము సేయుటవలన గూడ రామునికి మానసి
వేదన కలుగకుండ నెట్లుండును! కాని రాజకీయములందు మిగుల
న్నతో దూరదృష్టితో దశరథుఁడు పదిరెండేం డ్లాలోచించి చేసిన
ర్యము నెవ్వరు కాదనఁ గలరు విధి యొక్కటి తప్ప! అందుచే నీక
శరథుని యత్నము కూడ ధర్మవిరుద్ధము కాదు. ఆ నృపాలుఁడు వంశ
ర్మము, లోకధర్మము, రాజధర్మము, ప్రజాభిప్రాయమును బూర్తిగ
హించియే తన బాధ్యతను ధర్మయుక్తముగ నిర్వహింప నెంచెను.
రాముఁ డీ తీరున లక్ష్మణునితో నా ఘట్టమున నిట్లు సమర్థించెను.

శ్లో. 'ధర్మోహిపరమోలోకే ధర్మే సత్యంప్రతిష్ఠితం
ధర్మసంశ్రితమేతచ్చ పితుర్వచన ముత్తమమ్' (2-21-41).

శ్లో. 'అసంకల్పిత మేవేహ యదకస్మాత్ప్రవర్తతే
నివర్త్యారంభ మారబ్ధం నను దైవస్య కర్మతత్'.

శ్లో. 'మాచలక్ష్మణ సంతాపమ్ కార్షీర్లక్ష్మ్యా విపర్యయే
రాజ్యంవా వనవాసోవా వనవాసోమహోదయః'

(2-22-24 & 29).

నిజమునకుఁ బైనఁ బేర్కొన్న మూఁడు శ్లోకములుగూడ రాముఁడు లక్ష్మణు నూరార్చుటకుఁ జెప్పఁబడిన యుపచారవాక్యములుగఁ దోఁచ నను వానియందు దశరథ ప్రవర్తన మంతయు ధర్మబద్ధమై యుండె ననియు నట్టి ధర్మనిష్ఠమైన కార్యములందుఁగూడ విఘాతములు కల గక మాన దనియు రామచంద్రుని నిర్ణయము. దానికిఁ గారణ మేమి ఇఁక దైవారాధన మెందులకు? అని సర్వసాధారణముగ మానవుఁడు ప్రశ్నింప వచ్చును. కాని దానికి సముత్తరము రామచంద్రుఁడే చెప్పి యుండెను. "రాజ్యం వా వనవాసో వా వనవాసో మహోదయః" యని చెప్పుటలోనె దైవనిశ్చయము మానవయత్నముకన్న నధికతర శుభ నహ మగుట మనకు గోచరింపక మానదు. దైవమునకీ సృష్టియందలి జీవకోటి యంతయు సమానప్రేమాస్పదము. ఒక్క వ్యక్తి త్యాగము వలన ననేకులు తరింపఁగల్గుచో నట్టి మానవుని ననేకములైన చిక్కులపా లునేసిరైన నాతనిచే లోకకళ్యాణముఁ గావించుచుండును. అట్టి త్యా మూర్తులనే మన మవతారమూర్తు లని పేర్కొందుము. వారినే శ్రీ ద్భగవద్గీతయందుఁ గృష్ణభగవానుఁడు తన యంశసంభూతులుగఁ బేర్కొ యున్నాఁడు. అట్టివారే సాధులను రక్షించుటకును, దుర్మార్గుల శిక్షిం చుటకు నీశ్వరసత్తా విశేషముగఁ గలిగి యుందురు. శ్రీరాముని యరణ్య వాసమువలన లోక మే తీరున మహత్తర వికాసము చెందెనో, సృష్టి యందలి భూతజాలము లన్నియు నే రీతిఁ గేవల సాత్త్విక చైతన్యవి సితములై లోకకళ్యాణమునకు సహాయపడి తాము తరించి లోకమున తరింపఁ జేసెనో ఆయా ఘట్టములందు యథాశక్తిగ నిరూపించెదను ప్రకృతమున దశరథునకు శ్రీరాముని యరణ్యవాసముచే మహత్తరా వికాస మే తీరున గలిగెనో మనము నిశ్చయింప వలసి యున్నది.

దశరథుఁడు మిగుల సమర్థుఁ డగు ప్రభు వనుట నిస్సంశయము ధర్మాత్ముఁ డగుట గూడ నిరూపించియున్నాము. అట్టివానికి హృదం

ార్బల్యము లగు దారేషణ పుత్రేషణలు తొలంగు టెట్లు? ఒకవంక ోకమునందుఁ బెచ్చుపెరుగుచుండిన రాక్షస ప్రమాదము నరికట్ట లెను. వేరొకవంక దశరథునకుఁ బ్రాయశ్చిత్తమై యాతనికి హృద యపరివర్తన మొనంగినంగాని యా ధర్మవేదియగు నృపాలుఁ డుత్తమ తికిఁ బోవుమార్గము గానరాదు. ఈ రెండుమహత్తరకార్యములను ాధింప గడంగియే శ్రీరాముఁ డరణ్యవాసమునకుఁ బోవ సంకల్పిం చెను. తల్లిదండ్రుల యందలి లోపమును జ్ఞానులగు బిడ్డలు సవరించు ెటులనో శ్రీరాముఁడు మన కీ ఘట్టమునఁ బూర్తిగ సూచించి యున్నాఁడు. అతఁడు రాజ్యమును ద్యజించి యడవులకుఁ బోవుటచే శరథుని మానసమునం దే తీరున గాఢపరివర్తనము కలిగెనో మనము ంచెము విచారింతము.

రూపలావణ్యాతిశయములచే దన హృదయమును బూర్తిగ ాకర్షించిన కైకయందలి, త్వజ్ఞాంపాస్థిగత మైన ప్రేమను, రాముఁడు నవాసమునకుఁ బోవ సంకల్పించుటచే నా కామరూపిణియందలి గ్యామోహమంతయుఁ ద్రుటిలో నొక ఘోరాసూయగ మార్పునైచెను! ట్టి మోహనమూర్తియగు కైక క్షణములోఁ బిశాచమువలె దశరథు కుఁ గన్పట్టెను! "అర్థరూపాసిద్ధార్థాహ్యభీతాభయదర్శినీ!" యని రూపసంపద యంతయు నాఁటినుండి దశరథహృదయమునకు యావహమై మృత్యురూపముతో విలయతాండవ మొనరించుచుం న యట్లాతనికండ్లకు గోచర మయ్యెను! లేకున్నచో నా నృపాలుని ముకహృదయమునందు వైరాగ్యబీజములు నాటి యాతనికిఁ బాంచ ఈక మగు కైకదేహమునందలి ప్రేమాభినివేశ మణఁచు టెట్లు? తీక్ష్ణ గు ముల్లును దీసి పాఱవైచుట కంతకన్న సుతీక్ష్ణతర మైనట్టియు కాశ మైనట్టియు సూచివలనంగాని సాధ్యము కానియట్లు కైకకన్నఁ ప్రియాస్పదుఁ డగు రాముని వలనంగాని యా దశరథ హృదయము

నందలి మోహమను ముల్లు పెఱుకుటకు మతెవ్వరికిని సాధ్యము కా
కదా! తన తండ్రిని దరింపఁజేయఁజాలని పుత్రుఁడు పుట్టిన నేమి
తార్థము! కావున శ్రీరామచంద్రుఁడు కామముకన్న మానవుని
ధించునట్టి పాశము వేఱుగ లేదని గ్రహించిన మహామేధావి య
టచేఁ దన రాజ్యపరిత్యాగము లోకమున కెంత లాభదాయక
తన కెంత లాభదాయకమో తన తండ్రి కేతీకున క్షేమ మొసంగ
పూర్తిగ గ్రహించిన నయశాలి. వాల్మీకి మానవుఁడన నట్టివాఁడే
యాతని నాదర్శముగ లోకమున కొసంగిన మహాకవి. లోకము
మానవుని రాక్షసునిగఁ జేయునట్టి రెండు ప్రతీపశక్తులు కామక్రో
ములే యని గీతయం దీ రీతిని శ్రీభగవానుఁడు పేర్కొనెను:

శ్లో. ‘కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్’ (శ్రీమద్భగవద్గీ
‘జహిశ్శత్రుంమహాబాహో కామరూపందురాసదమ్’ (డిట

కావున దశరథుఁడు కామమును జయింపఁ జాలకుండెను. పైఁగఁ ద
జావునకు సిద్ధముగ నుంటి నని యారీతిగ శ్రీరామునితోఁ
యాతని బట్టాభిక్తునిగఁ జేయనెంచెను! “అవష్టబ్ధం చ మే రామ! న
త్రం దారుణైర్గ్రహైః.

‘ఆవేదయన్తి దైవజ్ఞాః సూర్యాంగారక రాహుభిః’
‘ప్రాయేణహినిమిత్తానా మీదృశానాం సముద్భవే’
‘రాజామృత్యుమవాప్నోతి ఘోరాంచాపదమృచ్ఛతి’(2-4-18-1

అట్టిఘోరాపదఁ దనకుఁ గొలఁదికాలమునందు రానున్న దని గుర్తెఱిం
నమస్తధర్మవేది యగు దశరథునట్టి చక్రవర్తిగూడఁ, గొలుతఁ గై
శ్రీరామపట్టాభిషేక వార్త చెప్పుటకై యామె యిలు సొచ్చి తుద క

యందలి మోహాతిరేకముచే నా కైకేయీపాశమునం దే తీసునఁ జిక్కుకొని తన కాపద తెచ్చుకొనెనో వాల్మీకి యతిచాతుర్యముగ వర్ణించెను.

శ్లో. 'ఉపస్థాన మనుజ్ఞాప్య ప్రవివేశ నివేశనమ్
అద్యరామాభిషేకో వై ప్రసిద్ధ ఇతిజజ్ఞివాన్'.
ప్రియార్హాంప్రియమాఖ్యాతుం వివేశాన్తః పురంవశీ'
(2-10-10 & 11).

రామచంద్రు నుపవసింపఁ జేయు మని వశిష్ఠునితోఁ జెప్పి యా బ్రహ్మను రామునింటికిఁ బంపి, శ్రీరామాభిషేక మంతయుఁ బూర్తి యయ్యె నని నిశ్చయించుకొనెను. దశరథుఁడు! "There is many a slip between the cup and the lip," మనము పానపాత్రమునం దుంచిన క్షీరమును త్రావునంతలోఁ గూడ నది కాలవశమున జారి క్రిందఁబడిపోవు నేమో యను భీతి యాతనికి జనింపలేదు! పైఁగ "వివేశాన్తఃపురం వశీ" యని దశరథునిమానసికవైఖరిగూడ నుద్ఘాటించి మిగుల నిగ్రహముతోఁ గైకయి ల్లా నృపాలుఁడు జొచ్చె నని కవి చాటుచున్నాఁడు! అహా! పాపము దశరథుఁ డెంత న్యాయ మగు నంతఃకరణముతోఁ బవిత్ర మగు ప్రేమతోఁ బ్రవర్తించెను! కాని కాలముఁ గామముఁ గూడ నొకదానితోనొకటి వాయ్వగ్నులవలెఁ జెలరేఁగి యాతనియాశయ మంతయుఁ బూర్తిగ భస్మీపటలము గావించెను! పంద్రెండు వత్సరములు తన యాశయమును దాఁచిన దశరథుఁ డా రాత్రి కైకయింటికిఁ బోయి యామెతోఁ జెప్పకుండిన నేమి పుట్టి మునింగినది? ఒకవేళఁ జెప్పదలంచెనుపో! ఆమె క్రోధాగారమును బ్రవేశించె నన యీ రీతిగ దాసీజనములు చెప్పిరే:—

శ్లో. దేవ! దేవీ భృశం క్రుద్ధా క్రోధాగార మభిద్రుతా (2-10-21).

అటులఁ జెప్పినను దెలియఁజాలక నామె వెంట నే రీతిని "శునీ మన్యే
శ్వా హన్త మపిచ హన్త్యేవ మదనః" యని భర్తృహరి చెప్పినట్లు
దొలుతఁ గైకేయి కా రామపట్టాభిషేకవార్త చెప్పుటకుమాత్రి
మిగుల నిగృహీతమనస్కుఁడై యామెయంతఃపురము బ్రవేశిం
నృపతి తుదకు "న కామబలసంయుక్తో రత్యర్థం మనుజాధిపః అప
స్వయితాం భార్యాం పప్రచ్ఛ విషసాద చ" (2-10-18) ఇత్యా
నాకవి యా దశరథునిమన్మథావేశ మంతయుఁ జెప్పి కైకను వర్ణిం
టలో నా ఖండితనాయికా విలాసములనుగూడ మి న్నందించెను!
వంక వృద్ధదశరథునికామావేశము, ఒకవంకఁ దరుణి యగు కేక
రాజపుత్రికోపభావము లతిమనోహరకములుగ నతివిపులముగఁ
చెప్పి "న వృద్ధ స్తరుణీం భార్యా" మనియు, "కామీ కమలపత్రాక్షీ
మనియు నా దంపతుల పరస్పరవిరుద్ధరసవిలాసములను వర్ణించి
కులకుఁ గండ్లయెదుట దశరథుని పతనము కైకేయి యర్థకాంక్షయ
దభినివేశము నొక దృశ్యప్రబంధమువలె నా విషాదాంతరూపక
నంతయుఁ గవి చూపింప నారంభించెను! ఇచ్చటనే మానవుని గా
మను వికృతపాశ మెటుల బంధించునో వాల్మీకి నిరూపించెను. ఇచట
విధి విష్ణువునుగూడ నెటుల వేధించునో చూపియున్నాఁడు! అస
మృత్యువు మానవు నే రీతి నాతని కేమియుఁ దెలియకుండఁగనే గ్ర
చునో వాల్మీకి బోధింప నెంచి మనకు దశరథపాత్రను జూపెను. అ
యకాదు. పురాకృతకర్మవలన మానవునికి బంధ మెటుల నం
ప్తించునోకూడ నిర్ణయించుచున్నాఁడు కవి. దశరథుఁ డొక య
దంపతులకుమారుని బాణముచే వధించె నని మనకు రామాయణ
చెప్పుచున్నది. విష్ణుఁడు దేవతలను రక్షించుటకై భృగుపత్ని వధిం
ననిగూడ శ్రీమద్రామాయణము మనకు నివేదించుచున్నది. మానుఁ
ఏ తీరున నా యిరువురకర్మయు నేఁడు వారిని బాధించుచుండెన

అయ్యది పరిపాకమునకు వచ్చినప్పుడు మానవుఁ డప్రయత్నముగ
ంధింపఁబడు ననుటకు వేఱుగ నిదర్శన మింతకన్న నే మున్నది? పాశ
లోకమున నొక దృష్టాంతమును మన కాలమునాఁటి దిచ్చుచున్నాను.
ర్గీయగాంధిమహాత్ముఁడు తన యాశ్రమ మందొక యావుదూడ
బాధ నొందుచుండ దానిని దుపాకితోఁ గొట్టించి చంపించెనఁట!
తఁడే తన పత్రికయందు వ్రాసినటుల మన మెఱుంగుదుము. దాని
బాధ పోఁగొట్టి యాలేఁగ కుపకారము చేయు నుద్దేశముతో నా మహా
త్ముఁడు దానిం గొట్టించెనే కాని దానియం దెట్టి ద్రోహము తలంప
దు! కాని యా మహానుభావుఁడు తుద కొక తుపాకిదెబ్బవలననే
ృతి నొందెను! దానికిఁ గారణ మేమి? ఆతఁ డహంకరించి తా నా
ఁగకు బాధ నివృత్తి గావింపనెంచెను. అటు లహంకరించి 'నేనద్దియో
హాత్కార్యము చేయుదు' నని చెప్పుటకు మానవున కేటి హక్కు
దు? అందుచేతనే రామచంద్రుఁడు:—

శ్లో. "ఋషయో ఽ ప్యుగ్రతపసో దైవే నాభిప్రపీడితాః
ఉత్సృజ్య నియమాం స్తీవ్రా న్భ్రశ్యంతే కామమన్యుభిః"
(2-22-23).

దైవప్రాబల్యమును మనుజునికించిజ్జ్ఞత్వమును, జాటి చెప్పియు
న్నాఁడు. ఇఁక నొక విశేషముగూడ నిందుఁ గలదు. మానవుని హృద
యము పరిపూర్ణ మై నిష్కళంక మైనకొలఁది యాతనియందలి కామ
క్రోధాదిలేశము లత్యంతప్రమాదకరములుగ నేర్పడుచుండును! చంద్ర
మండలము పూర్ణ మై దేదీప్యమానప్రకాశము వెదజల్లుకాలముననే
యందలి కళంక మంతకంతకు స్పష్ట మగుటయు, పూర్ణిమాతిథియందే
యా చంద్రుని రాహుకేతువులు బాధించుటయుఁ గలుగుచుండుట సర్వ
విదితముకదా!

శ్లో. "సత్త్వైకనిష్ఠే మనసి భగవత్పార్శ్వవర్తిని

తమశ్చంద్రమసీవేద ముపరజ్యావభాసతే" (భాగవ

అని వ్యాసాచార్యులు వ్రాసియున్నారు. కావున స్వల్పదోష
గూడ నిష్కళంక జీవితముగల మానవులను జీకాకు పఱచుచుం
స్వచ్ఛమగు నీటి నొక స్వచ్ఛమగు గాజపాత్రమునం దుంచి యం
రంగుయొక్క కణమును సూత్రి ముంచినంతటనే మన కా నీ
తియు నెటుల ఛాయామయముగఁ గన్పట్టునో యా తీరుననె మా
యందలి లోపము లాతఁడు పరిపూర్ణత నొందుకొలఁది మనకు గో
పకమానవు. పవిత్రమగు రక్తమున కొక దోషయుక్తమగు పదా
తగిలిన వెంటనే దానియందు మిగుల నపూర్వ మగు సంచలనము
యా మానవు నల్లారాతి లూగించి కలంచివై చుట మనకు ఋష్య
పాఖ్యానము బోధించుచున్నది!

ఋష్యశృంగుఁ డావఱ కెట్టి వికృతిని జెందక నింద్రియ నిగ్రహమ
వాఁడై బ్రహ్మచర్యము నాచరింపుచుఁ దండ్రి పజ్జనుండి సమ స్త
వేదాంగ పారంగతుఁడై తపము నాచరించుచుండెను. దైవవశ
దండ్రి యింటికడ లేని సమయమున రోమపాదునిచే నంపఁబడిన
పోయి వాని కపూర్వము లగు కృత్రిమ భక్ష్యములఁ దిననిచ్చిరి.
నాతఁడు భుజించినంతనే యా తపసికి మనోవైకల్య మేర్పడి
వలన నా వేశ్యలం దొక విలక్షణ మగు ప్రేమ యంకురించెను! "
మయంహి సౌమ్యమనః" యని మనకు వేదము బోధించుచు
నేఁటి మన యువకులు పాశ్చాత్యసంఘసాంప్రదాయములను, పాశ్
విద్యావైభవములను దుడకుఁ బాశ్చాత్య వ్యక్తులనుగూడ వంది
ధులవలెఁ బొగడుచు స్వదేశ, స్వభాష, స్వవేషములను దెగడ
గారణ మేమి? వారు శిశువులుగ నున్న కాలమునందు విదేశము

మతి యగుచున్న డబ్బాపాలు, హార్లిక్సు, గ్లాక్సో, మున్న విజాతీ
కృత్రిమపదార్థములచేఁ బెంచఁబడుటయేకాక నేఁడు విదేశముల
డి మన దేశమునకు విరివిగ దిగుమతి యగుచున్న గోధుమలు,
ద్యము, తినుబండారములు, మత్తుపదార్థములు, మున్నగు వస్తుజాల
లను మనము నిరంతము సేవించుచు స్వదేశమునందుఁ బండిన
హారాది పదార్థములను మనవా రితరదేశముల కెగుమతి సేయు
డుటచే మన యువతీయువకుల మనోభావములం దీ రీతి విపరీతవిష
రిణామ మేర్పడుచున్నదనుటలో వింతయేమి?

కావున దశరథునియట్టి వేదవిజ్ఞానముగల ధర్మమూర్తి యాచ
న దోషము నేఁడు ఫలించు కాల మాసన్న మగుచుండుటచే నాతీ
మనోవిభ్రాంతి యా రీతిని గలిగెను. "బలవా నింద్రియగ్రామో
ంస మపికర్షతి" కదా! దానినంతయు సమగ్రముగ వివేకిం
నయజ్ఞుఁడు గావుననె శ్రీరాముఁ డీ తీరున సోదరు నూరార్చెను.

శ్లో. "యదచింత్య తద్దైవం భూతేష్వపి నహన్యతే
వ్యక్తంమయి చతస్యాంచ పతితోహి విపర్యయః"
"కశ్చిద్దైవేనసహ సొమ్మి తే యోద్ధు ముత్సహతే పుమాన్?
యస్య న గ్రహణం కించి త్కర్మణో ఽ న్యత్ర దృశ్యతే!"

చెప్పుచు నా రామచంద్రుఁడు దైవసత్త యెటుల నిగూఢముగఁ
ర్తించి ఫలకాలమునందుమాత్రమె దృశ్యమై లోకమును ముగ్ధులఁ
ుచుండునో తెల్పియున్నాఁడు. కావున నట్టి యదృష్టమగునట్టియు

శ్లో॥ "స్త్రియాః ప్రియచికీర్షుస్సన్ కుర్యాద్ధర్మజ్ఞ ధర్మవిత్।
అన్తకాలేహి భూతాని ముహ్యన్తీతి పురాశ్రుతిః॥"

శ్లో॥ "రాజ్ఞైవం కుర్వతాలోకే ప్రత్యక్షం సా శ్రుతిః కృతా।
సాధ్వర్థమభిసంధాయ క్రోధాన్మోహాచ్చ సాహసాత్॥"

(2-106-12-14)

ఈ శ్లోకముల సారము ప్రతి భారతీయుఁడును, వేయేల ప్రతి ానవుఁడును మనన మొనరింపవలె నని నా మనవి. కామధేనువంటి యా భూతప్రకృతినుండి శాస్త్రవిరుద్ధములును ధర్మవిరుద్ధములు నగు ారణయంత్రములు కేవలము తమభోగములకొఱకు సాధించువా రెట్టి ంహత్తర వినాశహేతువుల పా లగుచున్నారో మనము గత రెండు యుద్ధములవలన నెఱింగియుంటిమి. నేఁటి మన సాఫింకవాదులు, మత ద్వేషులు, కామోపహతచేతస్కులు, నైహిక భోగలాలసులు మరలఁ ార్వముకన్న నెక్కుడుగ దారుణ మారణాస్త్రములనేరీతిని సృజించు ంనుచున్నారో గమనించితిమేని మానవజాతి కొక యపూర్వ విషమ ుయయ మేతెంచె నని చెప్పక తప్పదు. కావున నేఁడు శ్రీమద్రామా ణ పఠనము ప్రతి హిందువునకు నావశ్యకము. ఈ రామాయణ ంతక్షణతను దేశ దేశములందు ఖండ ఖండాంతరములందుఁ జాటుట తి భారతీయునకు విధి యని నా మనవి. సత్కర్మాచరణ మొనరించి ంహాపరసౌఖ్యములను బెందుటకు మారుగ విపరీత చర్యలకుఁ గడంగి ొకములోని స్వర్ణమంతయు సంపాదించినను తృష్ణ దీరక, సూర్యుఁడ మింపని సామ్రాజ్యము సాధించిన యాశాంతము గానక ప్రవర్తించిన

రావణుని గూర్చి మందోదరి యే తీరున విలపించెనో మనము జ్ఞ
దెచ్చుకొనవలెను.

శ్లో॥ "అవశ్యమేవ లభతే ఫలం పాపస్య కర్మణః।
ఘోరం పర్యాగతేకాలే కర్తా నాస్త్యత్ర సంశయః॥"

శ్లో॥ "శుభకృచ్ఛుభమాప్నోతి పాపకృత్పాప మశ్నుతే।
విభీషణ స్సుఖం ప్రాప్త స్త్వం ప్రాప్తః పాప మీదృశం॥"
(6-114-26,2

స్వస్త్రీయందు ధర్మవ్యతిరిక్తమగు కామముచేఁ దగులుకొని
తండ్రి యగు దశరథునకు శ్రీరాముఁడు రాజ్యత్యాగ మొనరించి ప్రా
శ్చిత్తము సమకూర్చెను. పరస్త్రీ పరధనముల కాసించిన దుర్మార్గు ల
వాలి రావణులను వినాశ మొనరించి ప్రాయశ్చిత్తము గావించెను
యుద్ధభూమిని దన భర్తృ కళేబరముపైఁ బడి విలపించుచు స్త్రీ యన
మండోదరియే కర్మఫలనిర్ణయము సేయఁగలిగియుండ, నేఁటి యిరువ
యవ శతాబ్దమండలి నవనాగరిక శిఖామణుల మనిపించుకొను పు
షులు పరధనములను దోఁచుకొనుచు, పరస్త్రీల నెత్తుకొని పోవుచ
పైఁగ దేశము నుద్ధరింతు మని ప్రగల్భములు పలుకుట లోకము
మోసగించుటకు మాత్రాత్మ వంచన మొనరించుకొనుచున్నా ర
మనవి చేయుచున్నాను. అట్టి దుర్మార్గతవలన దేశ మెంత నికృష్టదశ
రానున్నదో వా రాలోచింప వలసియున్నది. దుర్నీతి యను పునా
పై నిర్మింపఁబడిన సంఘసౌధము క్రుళ్ళిన పెంటకుప్పపైఁ బోసిన సుగం
ద్రవ్యమువలెఁ దుర్గంధిలో నశించి యట్టి నిర్మాతలను వారి సౌధమునుగూ

విధ్వంసము సేయుననుట మనకు శ్రీమద్రామాయణము నిత్యమును బోధించుచున్నది. ఇఁక నైశ్వర్యవంతు లగు మానవులు తమ కలిమి నే తీరున భోగింపవలెనో "తేనత్యక్తేన భుంజీథాః" యను వేదవాక్యమును శ్రీరాముఁ డే తీరున ననుసరించి శాశ్వతకీర్తిని గాంచెనో క్రమక్రమముగ నిరూపించెదను. నా కీతీరున రామాయణమునుగూర్చి నానేర్చినకొలంది లోకమునకందఁ జేయు భాగ్యమును నవకాశమును కలుగఁ జేయుచున్న శ్రీ యాంధ్రసాహిత్య పరిషత్తువారికి నాధన్యవాదములు.

(సశేషము)

విషాదసారంగధర

కేతవరపు వేంకటరామకోటిశాస్త్రి, బి. ఏ. [ఆనర్సు]

ఆంధ్రనాటకపితామహులును, కీర్తిశేషులును, వన (శ్రీ)
వరము రామకృష్ణమాచార్యులవారిచే నీనాటకము వ్రాయఁబడిన
దై దంకము లున్నవి. ఈ క్రిందిది కథ.

రాజనరేంద్రుఁడు మాళవరాజు. అతని భార్య రత్నా
త త్పుత్రుఁడు సారంగధరుఁడు. త దుద్వాహమునకై కన్యల న
చుకొనుటకు దేశదేశములకు బ్రాహ్మణుల నంపినాఁడు రాజనరేంద్రు
వారు దెచ్చిన కన్యల చిత్రపటములలో విదర్భరాజపుత్రి చంద్
భోజరాజకుమారి చిత్రాంగి యను సౌందర్యవతులను నిర్ణయము
నది. అందు చిత్రాంగి దగ్గ్ర తాంబూలము. సారంగధరుని జిత
మున దర్శించిన నాఁటనుండియుఁ జిత్రాంగి వానిపై వలపుగొనియుం
కాని రాజనరేంద్రుఁ డామె సౌందర్యమునకు ముగ్ధుఁడై చిత్రాంగిని
వివాహమాడి, కుమారుఁడైన సారంగధరునకుఁ జంద్రికళను బ
ము గావించెను. చిత్రాంగి మనసు మాత్రము సారంగధరుని
మరల లేదు.

కాలము గడచుచున్నది. రాజు మృగయావినోదియై
వెడలెను. సారంగధరునకుఁ బావురముల యాట యనిన బ్
అతఁడొకనాఁ డల్లు పావురముల నెగురచేసి యాడుచుండగా నా
ము పోయి చిత్రాంగి నగరున వ్రాలెను. ఆమె దానిని బంధి
సారంగధరుఁ డామె ప్రాసాదమున కరిగి పావుర మిమ్మనెను
యదను జూచుకొని, సరససల్లాపములు మొదలిడెను. అతఁడు చ
నాఁడు. నీతులు పెక్కు చెప్పినాఁడు. ఆమె కవి వినుపించ
మరులు రేకెత్తి సర్వమును త్యజించి వానిని కౌఁగిలించుకొ

యత్నము చేసినది. నిగ్రహించుకొని సారంగధరుఁడు వెడలిపోయినాఁడు. ది యామె కాగ్రహ హేతువైనది. మృగయ ముగించుకొని రాజ ఏతెంచినాఁడు. దుఃఖాతిరేకమునఁ జిత్రాంగి, సారంగధరుఁడు కాముక కేళీ కుతూహలమునఁ దన మందిరమున కరుదెంచినాఁ డనియు, బలిమి మొనర్చినాఁ డనియుఁ జెప్పి రాజనరేంద్రుని "మామ" అని సంబోధించి ది. రాజు నమ్మినాఁడు. సారంగధరుని బంధించి, న్యాయము విచారించి ాలు సేతులు ఖండించవలసినదిగా నాజ్ఞ యిచ్చినాఁడు. తలవరులు రాజాజ్ఞ ననుసరించిరి.

రాజనరేంద్రుఁడును. చిత్రాంగియు శయనించిరి. నిద్రలోఁ త్రాంగి కలవరించినది. రాజునకు సత్య మెఱుకపడినది. ఆమెను నిద్ర ుండి మేల్కొలిపి విషయము గద్దించి యడిగినాఁడు. ఆమె నోరెత్త ేదు. కుమారునికొఱకు నడవికి పరుగెత్తినాఁడు రాజు. కడపటి చూపు చూచుకొనినాఁడు. సారంగధరుఁడు మరణించినాఁడు. పురోన్ముఖుఁడై ాఁడు రాజు. ఈడునఁ గాని పరిణయము వలని యనర్థములను బేర్కొని ఈడుగాని వివాహ మెందును దగదు" అని దుఃఖాశ్రువులతో రాజు ష్క్రమించినాఁడు — ఇది నాటకేతివృత్తము.

ఈ కథ యితఃపూర్వమే పలువురచే వ్రాయఁబడి యున్నది. 15వ శతాబ్దమునకుఁ బూర్వ మందున్న గౌరన ప్రథముఁడు. అతఁడు వ్రాసిన నవనాథచరిత్ర" మునఁ బ్రథమాశ్వాసాంతమునను, ద్వితీయము మొదలునను నీకథ కలదు. 17వ శతాబ్దపు పూర్వార్థమున నున్న మకూర వేంకట కవి ద్వితీయుఁడు. ఇతఁడు "సారంగధర చరిత్రము" ప్రబంధముగా వ్రాసినాఁడు. తరువాత బాణాల శంభుదాసుఁ డను వాఁ కథనే ద్విపదగా వ్రాసినాఁడు. కూచిమంచి తిమ్మకవియు నీ కథను వ్రాసినట్లు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు పేర్కొని యున్నారు.

శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు తమ 'నవనాథచరిత్ర పీఠిక' సారంగధరుని చరిత్రమును బోలిన కథల కొన్నింటిని పేర్కొనిరి. పరస్పరము సామ్యము గలవియే. మహారాష్ట్ర భాషలోనున్న 'క గరుడి' ని చరిత్ర నామ భేదముతో మన సారంగధరుని కథను యున్నది. శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు (కీ. శే.) తమ సార ధర చరిత్ర పీఠికలో నుదాహరించిన భువనేశ్వరుఁ డను రాజునకుఁ గ సంతానము - చంద్రావతి, శోభావతి, అనువాని భార్యల చరిత్ర చాలవఱకు సారంగధరుని కథయే. కన్నడభాషలోనున్న కుమ రాముని కథగూడ నించుమించుగ సారంగుని కథవలెనే యున్ ఈ కథ లన్నింటియందును నొక రాజు ఇరువురు భార్యలు. పెద్దభార్య కుమారుడు. రాజు లేని సమయమున కారణాంతరములచే నా కుమార రాజు చిన్న భార్య యంతఃపురమున కరుగుట, ఆమె వలచుట, ఇ నిరాకరించి నిరసించుట, ఆమె భర్తతోఁ గల్పించి చెప్పుట, కుమారుని కాలుసేతులు ఖండింపించి చంపించుట, తప్పక యున్నది

తెనుఁగున నీకథ భారతాంధ్రీకరణమునకుఁ గారణభూతుం రాజరాజనరేంద్రున కంటఁగట్టబడినది. గౌరన వ్రాసిన కథయ స్థలము మాళవదేశము. రాజధాని మాంధాతపురము. చేమ వేంకట కవి సంశయాస్పదముగ వ్రాసినాఁడు. రాజనరేంద్రు ముందు పేర్కొనినాఁడు. తరువాత

మహిని రాజనరేంద్రుఁడు మాళవపతి
రాజరాజనరేంద్రుఁడు రాజరాజు
ననఁగఁ బేరెన్నికకు నెక్కె యతిశయిల్లి
నింద్ర విభవుండు రాజమహేంద్ర విభుఁడు

అని వ్రాసినాఁడు. మాళవపతి యని పేర్కొనుచు రాజమహే విభుఁ డని చెప్పుట వానినే రాజరాజనరేంద్రుఁ డనియు, రాజరాజని

జేరన్నిక గన్నవానిగా నిరూపించుటను బట్టి వేంకటకవికే యీ విషయమున నిశ్చితమైన యభిప్రాయము లేదని చెప్పవచ్చును. కథను నాంధ్ర దేశమునకు సంబంధించినదిగాఁ జిత్రించుటకుఁ దగిన యత్నము కొంత వేంకటకవిలో నున్నది. వీనికిఁ గొంచెము తరువాతవాఁడైన కాకునూరి అప్పకవి తన లక్షణగ్రంథమునకుఁ బీఠిక వ్రాయుచు "గ్రంథ ప్రభావ" ముగ్గడించు సమయమున "రాజరాజనరేంద్ర తనూజుఁ డార్యసఖుఁడు సారంగధరుఁడు" అని పేర్కొనినాఁడు. ఈ రాజరాజనరేంద్రుఁడు భారతాంధ్రీకరణమునకు నన్నయ్యను నభ్యర్థించినవాఁడు గాక మరొకఁడు గాఁడు. అప్పకవి మతము ననుసరించి వానికుమారుఁడే సారంగధరుఁ డనవలయును. ఇంతకుఁ బూర్వమే బాలభాగవత కర్త దోనేరు కోనేరు నాథకవి కృతిపతి వంశావతార వర్ణనాసందర్భమున 'విమలాదిత్యుఁడు భానుమతియందు రాజరాజనరేంద్రుని గనె ననియు, ఆతఁడు రాజమహేంద్రవర మను పేర నొక పట్టణముఁ గట్టించి యదియే రాజధానిగా వేంగీదేశమును బాలించె ననియు, వాని కుమారుఁడే సారంగధరుఁ డనియు, అతఁడు "ఆసక్తి బినతల్లియైన చిత్రాంగి, చేసిన యాపదఁ జెచ్చెర గడచి, యనఘుఁడై చౌరంగి యను సిద్ధుఁడయ్యె" అని వ్రాసి యున్నాఁడు. కూచిమంచి తిమ్మకవి యీ సారంగధరుని కథ గోదావరి యొడ్డున రాజమహేంద్రవరముననే జరిగినట్లు స్పష్టముగా వ్రాసి యున్నాడఁట. కనుక నీకథ కాంధ్రదేశముతో నవినాభావ సంబంధ మేర్పాటు చేయవలయు నన్న ప్రయత్న మందరిలోనను గలదు.

ఈ కథ యొక్క పుట్టుపూర్వోత్తరము లాలోచించుదము. ఈ కథ కల్పితమే గాని యథార్థముగాదు. యథార్థమే యైనచోఁ బైన నిరూపింపబడిన సందిగ్ధత యుండదు, కల్పనకును నొక కారణ ముండవలయును. ద్రావిడులలో మేనమామ కూతు నుద్వాహమగుట విధి. ఇది యనాది సిద్ధము. వరుఁడు బాలుఁడై యున్నపుడు యుక్తవయస్సు

వచ్చిన యౌవనవును నా బాలునితండ్రి వివాహమాడి యామెతో
రము చేసి సంతానమును గనును. తన కుమారునకు యుక్తవ
రాఁగనే యామెను, నామె సంతానమును గుమారున కప్పగిం
నాఁటినుండి యామె యితని భార్య. ఆ సంతానము వారి సంతా
ఇందుకుఁ బ్రోద్బలకముగా బ్రౌను దొర తన నిఘంటువున 'కోడల
శబ్దమునకు 'చిన్నభార్య' (కోడి = చిన్న; ఆలు = భార్య) య
మామ యను శబ్దమునకు, భర్త యనునది యర్థ మనియు వ్రాసెను
ళ, కన్నడ, భాషలలో 'మగన్' అనఁగాఁ గొడుకని యర్థము,
మగఁడనగాఁ భర్త యని యర్థము. కొంతకాలము కుమారుడుగా
తరువాత యతఁడే భర్తయగు నాచార మున్న యీ మన
డులలో 'మగ' శబ్దమును భర్త యను నర్థమునఁ గొందఱు కుమా
డను నర్థమునను వాడుచున్నారు. ఈ సంప్రదాయ మాత్ర
లైన యార్యులకు నచ్చినది కాదు. వారి నాగరికతా
తములకు నిది నింద్యము. న్యూనము. "మాతుల కన్
హాఃనింద్యాః" అని వారి ప్రచారము. ఇట్టి ద్రావిడుల యాచా
నిర్మూలించుట కార్యులు కొన్ని గాథల నల్లియుందురు. అట్టి క
నీ సారంగధరుని కథ యొకటై యుండును. ఈ కథయం దార
దాయము చెప్పి ద్రావిడులను సంస్కరించు ప్రయత్న మ
బహుభార్యలను గలిగి యుండుట దోసఁగు కాదు. తండ్రి భా
లును గుమారునకు దల్లి వంటివారే. వారియందుఁ గామేచ్ఛ
రాదు. అసలు పెర స్త్రీ జన మందే యట్టి దృష్టి కలుగరాదు.
తక్షణము శిక్షింపఁబడవలయును. ఈ కథ యందదే జరిగినది.
ధరుని పినతల్లి యే యతనిని గామించినది. అతఁడు నిగ్రహించుకొన
ఆమె తన భర్తతోఁ గల్పించి చెప్పినది. అతఁడు సహించలేక కు
కాలుసేతులు ఖండింపించినాఁడు. ధార్మిక ప్రవృత్తిగల సారంగ

క్షింపఁబడినచో ధర్మమే శిక్షింపఁబడినట్లు. ఆర్యమతమున కది విరుద్ధ ము. కనుక సారంగధరునకుఁ దిరిగి కాలుసేతులు వచ్చినట్లు చిత్రించుట రిగినది. ఈ కథా నిర్మాణమునందలి భావము ద్రావిడ సంస్కారణమున పస్కారకముగాఁ గల్పింపఁ బడినది. ఈ కథను నుత్తర దేశ సంబంధి ానే వారు చిత్రించి యుందురు. "మహాత్ముల కథలను, మహా పురు ుల జీవితములను దమ తమ యభిజనములకు ననువగుచో నన్వయము స నతుకు పెట్టుకొని యానందించుట మానవ స్వభావ" (శ్రీ పాల పిచ్చయ్యశాస్త్రి)మగుట మన యాంధ్ర కవులు దానిని రాజరాజ రేంద్రున కంటఁగట్టి యుందురని తలఁచుట సమంజసము.

నవనాథచరిత్రమునందలి కథ. — రాజు రాజమహేంద్ర భుఁడు. అతఁడనపత్యుఁడు. శివునిగూర్చి సేవించెను. స్వప్నమున శివుఁడు ్రత్యక్షమై పట్టపుదేవి యైన రత్నాంగికి సుతుఁ డుద్భవించు ననెను. మె గర్భధరాలన యైనది. కుమారుని గన్నది. అతని పేరు సారంగ రుఁడు. యావనప్రాప్తి యైన దాతనికి. ఘూర్జర రాజపుత్రి యైన ంగళాంగితోఁ బరిణయ మైనది. ఒకనాఁడు రాజమహేంద్రుఁడు వేటా ట కడవికిఁ బోయెను. సారంగధరుఁ డు పావురముల యాట యాడు ండెను. అతఁ డెగుర వేసిన పావురము రాజమహేంద్రుని భోగసతి త్రాంగి యంతఃపురమున వ్రాలినది. దానిని దెచ్చుకొనుట కాతఁ ద్యుక్తుఁడాయెను. సుబుద్ధి వారించెను. ఇతఁ డాతని మిత్రుఁడు. సారంగ రుఁడు వినక వెళ్ళెను. చిత్రాంగి వానిని శృంగారక్రీడకు దించుటకు ్రయత్నించెను. అతఁడు తిరస్కరించెను. ఆమె బెదరించినది. లాభము ను. తరువాత రాజరుదెంచెను. చిత్రాంగి సారంగధరుని పై నేరా ోపణ చేసి చూపినది. రాజాగ్రహించినాఁడు. సారంగధరుని బంధించి ఱకుట కాజ్ఞ యిచ్చినాఁడు. మంత్రి మతిమంతుఁ డాలోచించవలసిన ాఁ గోరినాఁడు రాజును. కాని లాభము లేకపోయినది. సారంగధరుఁ

డు శిక్షింపఁబడినాఁడు. శిక్షను బొంది విలపించు సారంగధరునకు నా
వాణి వాని పూర్వకథను జెప్పినది. అంత మత్స్యేంద్రుఁడను సిద్ధ
రాకుమారు నార్తనాదము విని వచ్చి తన మహిమవలనఁ గాలు
లిచ్చి సిద్ధులలోఁ గలుపుకొనెను. చేమకూర వేంకటకవియు నీ
గ్రహించెను. చిత్రాంగిని రాజుగారి 'భోగ కుటిల శిరోజా తిల
అనియే వ్రాసెను. సారంగధరుని భార్యపేరు మంజువాణి యని
ర్చెను. కాని, 'ఘూర్జ రాధిపు గారాబుఁ గోమార్తె' గానె యుం
బాణాల శంబుదాసుఁడు మాత్రము గొప్ప మార్పు చేసినాఁడు. సా
ధరునకు వివాహము చేయుటకుఁ గన్యల నన్వేషించుచుండఁగ, చిత్రా
చిత్రపటము రాజు చేతఁ బడినది. రాజామె యందు బద్ధానురా
ఖడ్గమును బంపి వివాహకార్యము నెఱవేర్చి చిత్రాంగిని దనభార
జేసికొనినాఁడు. చిత్రాంగి తాను చూచిన చిత్రము నందలి వా
రాజమహేంద్రుఁడు కాకునికి సందేహించి చెలికత్తెలవలన సత్యా
సమయమునకై నిరీక్షించుచుండెను. అని వ్రాసి తరువాత వె
కథల వలెనె కలిపెను. కూచిమంచి తిమ్మకవియుఁ జిత్రాంగిని
రెండవ భార్యగనే చిత్రించెనఁట.

ఇఁకఁ బ్రకృతము. శ్రీరామకృష్ణమాచార్యులవారు స
చరిత్ర, సారంగధరచరిత్రము లందలి కథనే గ్రహించిరి. కొన్ని మా
లున్నవి. చిత్రాంగిని రాజుగారి చిన్నభార్య యనిరి. ఆమె భో
పుత్రిక యని పేర్కొనిరి. సారంగధరుని భార్యపేరు చంద్రికళ
ఆమె విదర్భ రాజపుత్రిక యఁట. రాజాజ్ఞచేతఁ గాలుసేతులు నఱుక
సారంగధరుఁడు పూర్వగ్రంథము లందువలె నిందుఁ దిరిగి బ్రతుక
కనుకనే ఇది విషాదసారంగధర మైనది. విషాద సారంగధర య
విషాదాంతమైన సారంగధరుని చరిత్ర యనుట. ఈ విషాదాంత
శబ్దము "ట్రాజెడీ" అను నాంగ్ల శబ్దార్థముగా నుపయుక్తము. 'ట

నునది గ్రీకుల నుండి యాంగ్లేయుల కెక్కినది. గ్రీకు వాఙ్మయమున ట్రాజెడీ చరిత్ర విచిత్రగతులలో గమించినది. ఆంగ్లమునను నది భిన్న గతులఁ బురోగమించినది. షేక్స్పియరు కాలమున దాని కొక స్థిరత్వ మేర్పడినది. వాఙ్మయము మానవ జీవిత ప్రతిబింబము. హైందవ మానవ జీవితమునకును పాశ్చాత్యుల జీవిత విధానమునకును చాల యంతర మున్నది. అదే వాఙ్మయమునను బ్రతిబింబించినది. హైందవ వాఙ్మయము ధర్మప్రతిష్ఠాపనమున కేర్పడినది. ధర్మమునకు విషాదాంతత్వము పట్టదు. కనుకనే యార్యవాఙ్మయమున నదిలేదు. సాంఘికములైన నీతి నియమములే ధర్మమునందలి యంశములు. ధర్మస్థాపన కావ్యమది యొక విధి. అది కావ్యప్రయోజనములం దొకటి. ఎట్టి క్లిష్ట పరిస్థితులయం దైనను ధర్మమునకే విజయ మని మానవ విశ్వాసము. అది భంగింపఁబడఁగూడదు. ఇది భారతీయుల నరమున కంటుకొనిన భావము. ధర్మ వ్యతిక్రమమును వారు సహించరు. అధర్మ విజయము వారికి నరక తుల్యము. కావ్యమునకు నాయకుఁడు కాఁదగినవాఁ డుదాత్తత గలిగి యుండవలెను. అట్టి వాని గాథ ట్రాజెడీ కారాదు. ఇది సిద్ధాంతము, పాశ్చాత్య పద్ధతి వేఱు. అనఁగా జీవన పద్ధతిగాదు. దానిని వర్ణించు పద్ధతి. మానవుఁడు పరిపూర్ణజ్ఞానము కలవాఁడు గావలెను. ఎంత పరిపూర్ణుఁ డైనను నొక లోప ముండక తప్పదు. దాని వలన వాని పరిపూర్ణత యంతయు నశించును. చివరకు వాఁడును నశించును. కనుక జనులు జాగరూకులై దానిని గూడ సవరించుకొనవలెను. లేనిచోఁ బతనము తప్పదు. ఈ నగ్నసత్య నిరూపణమునకే వారు ట్రాజెడీలను సృష్టించినది. సత్యమే వాఙ్మయమునం దైనను నిరూపింపఁ బడవచ్చును. ఆంగ్ల వాఙ్మయ పరిచయ మేర్పడు వఱకు నిట్టి పద్ధతి మనకు లేదు. నేఁ డేర్పడినది. దీనికి హేతు భూతులు శ్రీరామకృష్ణమాచార్యులవారే వీరితో పాటు శ్రీ శ్రీనివాసరావుగారు గూడ.

ట్రాజెడీ యనఁబడు నీ నాటకమునకు సిద్ధి పాశ్చాత్య
కుల దృష్టిని, కలుగునో కలుగదో పరిశీలించవలయును. The
hero is a person neither eminently virtuous or
nor yet involued in crime by deliberate vice or V
but by some reason of human frailty. (ARISTO
ఇది యొక నిర్వచనము. అంగీకరించక తప్పదు. నాయకుఁ డుదాత్త
యుండి మానవ సహజమైన యొక దౌర్బల్యముచేత దోషనిర్వా
నకు మొగ్గవలెను. దీనిని నిర్వహించుటలో నిపు తెలుఁగు ల
నాటకము లోని పాత్రలలో నొక దానితో నాయకునకు వి
కల్పించుట మొదటిది. నాయకుని మనస్సు నందు విరుద్ధ భా
సన్నిహిత సంఘర్షణ ప్రతిపాదనము ద్వితీయము. ఇది యుక్త
సేక్స్పియరు ట్రాజెడీలన్నిం దిదియే యనుసరితము. నాయకుఁడీనా
సామాజికుల సానుభూతికిఁ బాత్రమై నాటకసిద్ధికిఁ గారకుఁడు కా
అందుకుఁ దగిన యుదాత్తత—చిత్తసంక్షోభము ప్రదర్శింపఁబడ
ట్రాజెడీకి సంబంధించిన మూలసిద్ధాంతము. ప్రకృతము
మైన 'విషాద సారంగధర' నాటకమున నాయకుఁ డెవరు?— '
ము నందలి ముఖ్యపాత్రలు' అను చోట 'రాజనరేంద్రు
కథానాయకుఁడు' అని వ్రాయఁబడియున్నది. నాటకమున కుంచిన
మును బట్టి సారంగధరుఁడు నాయకుఁ డనవలెను. ఇతనిలో నా
లక్షణములు లేవు. చైతన్యము లేని రాతి బొమ్మవలె నున్నాఁ
అతనిలో నొక యుదాత్తత లేదు. చిత్త సంక్షోభము లేదు.
నాంశములే లోపించినవి. ఆ పావురము లాట — చిత్రాంగి
మనుష్యులకు జెప్పకుండుట — సంభవించిన దాని ననుభవించుటక
పడుట — సారంగధరుని నాయకునిగాఁ జేయుట లేదు. కేవలము
నిగ్రహము గలవాఁడుగా గనుపించుచున్నాఁడు. మనో నిగ
మానవ సహజమైన యొక బలహీనత గాదు. ఆంగ్లము నందలి

లలో నిట్టి నాయకుఁడు కానరాఁడు. నాయకుని మరణమే ట్రాజెడీ కాఁజాలదు గనుక నాటకమున సారంగధరుఁడు మరణించినను, ఈ నాటకమునకు ట్రాజెడీత్వము పట్టదు. కనుక నీ నాటకము ట్రాజెడీ కాదు. సామాజికుల సానుభూతికి సారంగధరుఁడు పాత్రుఁడు కాఁడు. యథార్థమును వాకొన నేరక పోవుట సారంగధరుని పతనమునకు హేతువైనది. సామాజికులకు నాయకునియందలి యీ బలహీనత యుదాత్తముగాఁ గనుపించుట లేదు. కనుక నాయకునియందు సామాజికులకుఁ గరుణ పొడముట లేదు. అనఁగా నతనిలో ట్రాజెడీకిఁ దగిన నాయకునితనము లేదు. నాయకునిలో నే యీ తనము లేనపుడు నాటకమునం దుండ కుండుటయును సహజము. ఈ నాటకము ట్రాజెడీ కాదు. ఒకవేళ సారంగధరుఁడే నాయకుఁ డనియు మరణించినాఁడుగనుక ట్రాజెడీ యనియు ననుకొనినచో నీ నాటకము పంచమాంకము 53 అనుబంధమున "మురారిదానవవిరామ కేశవ" అను గేయముపాడి సారంగధరుఁడు మరణించుటతో సమాప్తము కావలయును. కాని నాటక మట్లుగాక కొంతముందునకు సాఁగినది. అందు రాజనరేంద్రుని పశ్చాత్తప్త హృదయాంతర్గత భావ వ్యక్తీకరణము జరిగినది.

కథానాయకుఁడు రాజనరేంద్రుఁడను పక్ష మొకఁడున్నది. పూర్వరంగము నందలి విభావసుఁ డను బ్రాహ్మణుఁడు "మఱల నీవు విదర్భకు, (భోజపురికిం) బోయి చంద్రికళను సారంగధరునకుఁ జిత్రాంగిని దనకు (రాజనరేంద్రునకు) నిశ్చయించి రావలయునఁట" అని హిరణ్యుఁ డను వానితోఁ జెప్పుట వలన రాజనరేంద్రునిలో మోహశృంగార ప్రకోపనమును బలహీనత స్థాపించఁ బడినది. ఇఁక నాటక మంతయు దీని నాధారముగఁ జేసికొని క్రమ వికాసము నందవలయును. ఈతని ప్రవయస్కతయను స్త్రీప్రలోభము చిత్రాంగిని బలితీసికొనినది. వ్యక్తి నిష్ఠమైన ప్రవృత్తులలో నైతికమున కంటె మానసికము శక్తము. చిత్రాంగి

శారీరక ప్రవృత్తి, రాజనరేంద్రమనోనుకూల మైనను మాన
ప్రూత్రిము సారంగధరునిలోఁ బర్యవసించు టనివార్యమైనది. ధర
విచక్షణ మందు లేదు. సారంగధరుని ప్రవృత్తులు రెండును ధ
ములు. గనుకనే సారంగధరుని లోఁబఱచు కొనవలయునను చిత
యత్నము వ్యర్థమైనది. అనఁగా ధర్మముమీఁద విజృంభించిన యధ
మొక్కపోయినది. వెంటనే ప్రతీకారదృష్టి కలిగినది ధర్మమునకు. అ
చిత్రాంగికిఁ దత్ప్రతీకార నిర్వహణ బాధ్యత తనను ప్రిలమ్మ
రాజనరేంద్రుని పైననే పెట్టినది. ఈపుట్టుటలో రాజనరేంద్రునిలో
మోహ శృంగార ప్రలోభ చేతస్కత కనుకూలముగ సారంగధరు
రాక్షసమైన కాముక చిత్తవృత్తి తనయందు స్థాయి నందుకొని
నిరూపించి, తత్క్షణము రాజనరేంద్రుని యున్మత్తుని గావించి కారా
మునకుఁ బ్రేరణ మొనర్చి, చిత్రాంగి చిత్రాంగిగా నిలచిపో
స్త్రీ విషయ కౌల్యము గల రాజు వెంటనే దౌష్ట్యమునకుఁ బూ
నలయును. అపుడే ట్రాజెడీ రక్తమంతము. కాని రాజట్లు
న్యాయస్థానమున విచారణచేయించి నేరము ఋజువైన దని సారం
శిక్షించినాఁడు. ఇందు రాజనరేంద్రుఁడు ట్రాజెడీ నాయకుఁడుగా
న్యాయమును పాలించు చక్రవర్తిగా దర్శన మిచ్చుచున్నాఁడు.
నాటక మిచట ట్రాజెడీతనము కోలుపోయినది. ఆ న్యాయ వి
మైనను జాల యసందర్భముగ నున్నది చిత్రాంగి నిదురలోఁ
రించిన దానిని బట్టి సత్యమును గ్రహించిన రాజు చిత్తసంక్షోభమ
దగిన వృష్టి యీ న్యాయవిచారణ మున్నందున కలుగలేదు. అ
నీడు. నాని వివాహము దుఃఖహేతు వను నాయకుని వాక్యము ల
నైరాశ్యము గోచరించు చున్నది. రాజనరేంద్రుఁడు తన పశ్చాత్త
నిష్ప్రయోజన మని జీవితమును రోసి మృత్యువు నాహ్వానించుకొ
వానిలో ట్రాజెడీకిఁ దగిన నాయకునితనము ప్రదర్శిత మయ్యెడిది.

అట్లుగాక "యీవాడుగాని వివాహమెందును దగద" ని "దుఃఖముతో నిష్క్రమించు"ట నాటక సిద్ధికి భంజకమైన దనియే చెప్పవలసి వచ్చుచున్నది. ఎట్లైన నీ నాటకమునకు నాయకుఁడు సారంగధరుఁ డనుట కంటె రాజనరేంద్రుఁడనుటయే యుచిత మని తోఁచుచున్నది. అపుడ ఇది ట్రాజెడీ యని చెప్పుటకు వీలు కలుగును.

ఇఁక నిర్వహణ శిల్పము. అన్ని యితివృత్తములును నాటకము కుఁబనికిరావు. పనికివచ్చిన యితివృత్తమును నాటక మర్యాదల ననుసరించి నాటకసిద్ధికిఁ గారణభూతము లగునట్లు విభజించుకొని రసపర్యవసితము పరమావధిగా నాద్యంతమును నడుపించుటయే నిర్వహణ శిల్పము. దీనికీ భారతీయాలంకారికులనిర్వహణ సంధితోఁ బ్రసక్తిలేదు. ట్లని నిర్వహణాశిల్పమున జెప్పబడిన యంశములందుఁ జేరకపోవు. పాశ్చాత్త్యులు పేర్కొనిన త్రైక్యత్రియమునందును, వస్త్వైక్యము ముఖ్యము. దేశ కాలైక్యములు తరువాతవి. ఈ సారంగధర నాటకమున వస్త్వైక్యము పాటింపఁబడిన దనవచ్చును. అనఁగాఁ గథకు సంబంధించని యితివృత్త ప్రసక్తి యంతగా లేదనుట. ప్రథమాంకమున రాజరేంద్రుఁడు సారంగధరుని బిలిపించి రాజనీతియు, ప్రభుత్వభంగియు లనఱుప వలెనని నిన్ను బిలిపించితి. ఎట్లును నీవింకఁ గొన్ని దినముల లో నీ భద్రపీఠము నారోహింప నున్నాఁడవు గదా" అనుట వలననే అంతరము పావురము లాటలాడుకొను సారంగధరుఁడు తండ్రి వేటకుఁ బోయియుండఁగా దిరిగి వచ్చిన వెంటనే రాజ్యాభిషేకము చేయు ననియు అంత నీయాటలకు వీ లుండ దనియు, రాజు రాకపూర్వమే నా యాట ముగించుట కుపక్రమించినాఁడు. వింధ్యాటవినుండి వచ్చిన ఎఱుకవాని ఆహ్వాన మంగీకరించి రాజు వేటకుఁ బోవుట వలననే సారంగధరున కావకాశము చిక్కినది. రా జూరలేఁడు గనుకనే తన నగరున వ్రాలిన పురమును బంధించి, దాని కొఱకు వచ్చిన సారంగధరునితోఁ దన

మనోభావముల వెల్లడించినది చిత్రాంగి. ద్వితీయాంకమునఁ
రంగ మంతయుఁ జిత్రాంగి మనోభావములకును సారంగధరుని
స్థైర్యమునకును సంఘర్షణ. ఇంత సంఘర్షణము జరిగినను సారంగ
లోఁబడమి. చిత్రాంగిలోని పాశవిక ప్రకృతి విజృంభించి రాక్షస
మారి, ప్రతీకారదృష్టిని బ్రేరేచినది. కనుకనే ద్వితీయ రం
వేటనుండి వచ్చిన రాజనరేంద్రుని యెదుట దుఃఖాతిశయ మభిన
రాజునకు నమ్మిక కలిగించి చిత్రాంగి రాజుచేత

"వాని దండింతు ఖండింతుఁ బఱతుఁ జెఱుతుఁ
గడగి చంపుదు నొంపుదుఁ గలఁతు నలఁతు
దెరల వడఁతును బొడుతు వధింతుఁ ద్రుంతు"

అని యున్మత్తునిఁజేసి పలికించి కార్యరంగమునకుఁ దింపినది. రాజ
ద్ధైనాఁడు. కాని మతిమంతుని ప్రేరణమున సారంగధరుని ప్రి
మును బట్టి, రాజు చిత్రాంగిని శంకించినవాఁడు వలె నామెతో
జరిగినదియుఁ బ్రమాణ పూర్వకముఁ జెప్పవలయునని- సారంగ
నిన్న మఱల నడుగుచున్నా"ఁడనఁగనే యామె "రాజేంద్రా! న
యడిగెదు? సారంగధరుఁడు నిరపరాధి. నే నపరాధిని ననుఁ శిక్షిం
అని జాణతనము నెఱపుటతో రాజు చిత్రాంగిని బూర్తిగ వి
సారంగధరుని బంధించుట కాజ్ఞ యిచ్చినాఁడు. దీనితో తృతీయా
పూర్తి. సారంగధరుని నేరము విచారింపఁ బడినది. తృతీయాంక
న్యాయవిచారణ పట్టి తరుణమున నుచితము గాదనియు నంద
రాజనరేంద్రుఁడు టాగ్రెడీ నాయకుఁడుగా గాక చక్రవర్తి వలె
మిచ్చుచున్నాఁడని వెనుక చెప్పియుంటిని. ఈ న్యాయవిచారణ మ
బాశ్చాత్య పద్ధతి ననుసరించినదై జిగిగాని బిగిగాని లేని దై
నాటకమున వస్త్వైక్య మనుభంజించిన దీ విచారణయే. నాట
న్యాయవాది గనుక నీ యంశమును జాల పెంచినాఁడు. కా

సంతము గాలేదు. న్యాయవాదులైన "ఉద్దండ, సదయుల" వాదముల
క్తములు. ఉపన్యాసములు మాత్రి మతి దీర్ఘములు. అందు సగ
ముపోద్ఘాతములు. పావురమునకుఁ బోయినవాఁడు కవచాదులఁ దీయ
గారణ మేమి" అని ప్రశ్నించి నేరము స్థాపించిన యుద్దండునకుఁగాని ప్రతి
క్షికిఁగాని యా కవచాదులను న్యాయస్థానమునకుఁ దెప్పించవలయు నను
గావమే కలుగలేదు. ఆపావురము నాతఁడు తీసికొని పోయినాఁడా లేదా
యను ప్రశ్నలే లేవు వారికి. చివరకు నేరము ఋజువైన దనిరి. తృతీ
యాంకము సమాప్తము. నాటకమున నేర్పడవలసిన కరుణ సంత్రాస
ముల కీయంకము కేవలము భంజకముగా సృష్టింపఁ బడినది. శిక్షార్హు
డైన సారంగధరుని తలవరులు గొనిపోవు చుండగా రత్నాంగి ప్రవేశించి
లపించుటతోఁ జతుర్థాంకము ప్రారంభము. ఈ విలాపము వస్త్వంత
ర్భాగమేగాని రక్తిగట్టుటలేదు. దానికిఁగారణము రచనా "శిల్పము"నందలి
గాచిక లోపము. తరువాత చిత్రాంగి రాజనరేంద్రునితో సారంగధరుని
క్షమించ వలసినదిగాఁ జెప్పుట రాజు చిత్త సంక్షోభమునఁ జిత్రాంగిని
హాపించుట టాజెడీకి పుష్టిఁ నిచ్చినవి. పంచమాంకమునఁ జిత్రాంగి
లవరింతల మూలమున విషయము విశదమైనపుడు రాజు కలగుండువ
ట-చిత్రాంగిని ననుమానించి దూషించి-కుమాఁని రక్షించుకొను
ద్దేశమున నడవికి పరుగుదీయుట చేతులు కాలినతరువాత యాకులు
అకు వెతకినట్లై, సామాజికుల సానుభూతికి రాజనరేంద్రుఁడు పాత్రుఁ
నాఁడు. కార్యము మేరఁమీఱిన మీఁదట పూర్వాపరములను దలఁచు
నిన రాజునకుఁ జిత్త సంక్షోభము మధికమైనది. దానితో నతఁడు
రాశా నిస్పృహాలతో జీవితమును రోయవలసి యుండెను. మరణించుట
మే లనుకొనుస్థితికి రావలసియుండెను. కాని యట్లుగాక 73 ద్విపద
క్తులలో "ఈడుగాని వివాహమొందును గా" దని నీతిని జాకులను
ధించుట యుచితముఁగాలేదు. నాటకమున మొదటనున్న బిగి తరువాత
రువాత లేదు.

నాటక మాద్యంతము రసపర్యవసితమగుటకు నిర్వహణ శి
నం దంతర్భాగమైన రచనాశిల్పము సహాయకారి యగును. ఇది దే
ముల ననుసరించి మాఱుచుండును. శ్రీరామకృష్ణమాచార్యు
కాలమునను నేఁటికిని చాల భేదమున్నది. వారీనాటకము 18
సంవత్సరమునకు ముందు వ్రాయఁబడినది. ఆ సంవత్సరముననే ప్ర
మున బళ్ళారిలోఁ బ్రదర్శింపబడినదఁట. నాటిసామాజికులకు-నాఁ
కర్తలకుఁ బ్రాబంధిక రచనాశిల్పము పాథేయము. నేటివారి కది
గింపు. కనుక యీ నాటక మందలి రచనాశిల్పమును నాఁటిదృ
విమర్శించవలయును. నాఁటి నాటకములలో పద్యములు తఱచు ఘం
వానికిఁ దోడు పాటలుగూడ. నాఁటి వచనము నేఁడు గ్రాంథిక మ
కేవల వ్యావహారిక వచనరచనాసమ్మిశ్రితములైన నేఁటినాటకము
చయము గలిగిన మన కా కాలపు నాటకములందలి గ్రాంథిక వ
కొంత వింతగాఁ గనుపించక మానదు. ఆ వింతఁదనము కేవలము
శ్రితముగాక నటకుల వాచికముమీఁదను నాధారపడియుండును.
యీనాటకమునందలి వచనమునుగూర్చి యంతగా వ్రాయవలసిన
కాని రొకవిషయము. ఈ నాటకమున వచనము శబ్దాలంకారవ
నంత్యప్రాసలతో నిండి సుదీర్ఘములై రససిద్ధి కంతగా సహా
లగుటలేదు. అసలు నాటకములందు సంభాషణము మాటమీఁద
పెరిగినట్లుగా నుండవలయును. ప్రతిమాటయు శక్తిమంతముగా
వలయును. ఈ సంభాషణ తీసివేసినను నాటకము నడచునుకదా
యనిపించరాదు. అందును ట్రాజెడీలయందు నిబిడబంధ మత్యధిక
నుండవలయును. అది యీ నాటకమున లేదు. సారంగధరుని
వలపునింపుకొనిన చిత్రాంగి తద్వ్యక్తీకరణమున కుద్యమించుచు
యాంతర్గతాందోళనము నిట్లు వ్యక్తముచేయును "చెల్లిదంపుఁ
పుఁడమిచే నేభయమును బాసి యెట్లయిన నీమనోహరాకారు

చుకొన నుద్యమింతును. తమకింతును. యోచింతును అయ్యో! నే నెంత పేరేపించినను మాతృసమాన వనితాగమనమున కీ సుందరుఁ డొడఁబడునా యని చింతింతును. సంకింతును. పలవింతును. మహాద్రోహమే, ఘోరపాపమే, యని విలపింతును మఱియు నుంకింతును, తలంతును, వెతగాంతును. ఏమిసేయుదును." ఈ నాటకమున వచన మంతయు నీపద్ధతిలోననే యున్నది. తృతీయాంకమున న్యాయవిచారణ సందర్భమున న్యాయవాదుల వాదన లన్నియు కొన్నిపుటల కున్నవి. ప్రతిపాత్రియు పుటలునిండునట్లు భాషించుట ఈ నాటకమున నధికము.

ఇఁక పద్యముల విషయము. టాంజెడీలలో లయాన్వితమైన ఛందోగమనము భావరంజకత్వమున కత్యవసరము. ఈ విషయము పాశ్చాత్య విమర్శక సమ్మతమే. ఈ నాటకమున మొత్తము 62 పద్యములు, 73 ద్విపదపాదము లున్నవి. పద్యములలో 21 సీసములు. ఇవిగాక, రాగతాళనిరూపణముతో 56 పాటలున్నవి. ఇందలిపద్యము లందు సామాన్య దోష మొకఁడున్నది. వచనములోఁ జెప్పిన భావమునే పద్యములోఁ జెప్పుట. పావురమునకై వచ్చిన సారంగధరుని జితాంగి ఫలహారము గైకొనుఁమనఁగా నతఁడు నిరాకరించినాఁడు. అంతఁ జితాంగి "ఊరక కాకేమున్నది? వచ్చి యొక్కింత ఫలాహారము గైకొని మనసు రంజింపఁజేయు మన్న వల దని నిరాదరణ మొనర్చువానితో నేటిమాట" యనివెంటనే

"ఎన్నఁడును రాక వచ్చి మ
హోన్నతి నాకోర్కెదీర నుపహారముగై
కొన్నన్ బాగను మనవిని
మన్నింపని వానితోడ మాటలిఁకేలా"-

నును. ఇట్లీ సారంగధరుఁడు "అమ్మా పొరపడితివి. ఈ సమయమున మాట లెందుకని యంటిఁగాక మఱియొక్కటిగాదు." అని వెంటనే

"అమ్మా యదిగా దీ సమ
యమ్మున నామాట లేటికంటిని గా దే,
సమ్మతి పడితిని యెఱుఁగవు
హామ్మా నానుడుల నిందుఁ బొరపడితివిగా"

అని యనును. ఇవి ద్వితీయాంకమున. ఇట్లంతటను గలవు.
మాంకమున సారంగధరుని శిక్షానంతరము రత్నాంగి విలాపము
మునను బద్యమునను నొకే విధముగా జరుగును. ఇట్టివి రసభంజక
వేఱుగాఁ జెప్పనక్కఱయుండదు. కనుక రచనా శిల్పవిషయమ
నాటకకర్త కంతశక్తియున్నట్లు గానరాదు-

ఈ పద్యరచనావిషయమున యీ నాటకమున మరొక
మున్నది. అనుకరణప్రాయ మైన పద్యరచన యది. వేటనుండి
వచ్చిన రాజన రేంద్రుఁడు చిత్రాంగి దుఃఖాభినయము విశ్వసి

"నిండు చందురుఁ బోలు నీ ముద్దుమోము
వనిత యే కతనుండు వాడఁగా జేసె"

అను సీసపద్యము కంకంటివాని యుత్తరరామాయణము చతు
సమునందలి (227)

"వెల లేని కళలతో వెలయు నీ నెమ్మోము
వనిత యే వికలుండు వాడుపఱిచె"

అను పద్యమున కనుకరణ మేకదా-? పావురమును వదలి యాక
బోవు పాఱువమును సారంగధరుఁడు వర్ణించు

"గగనేందిరారామకయిసేయురవలచేఁ
బోలుపారుపావటబొట్టనంగ"

అనుపద్యము చేమకూరవాని సారంగధరచరిత్రము ప్రథ మాశ్వ
సందలి (127)

"నవహారసంఘట్టనగరిస్త్రపతయాభ
గగనలక్ష్మి మూర్తికంబనంగ"

అనుపద్యమున కనుకరణము. కారాగారబద్ధుఁడైన సారంగధరుఁడు తన చేతలకుఁ బశ్చాత్తప్తుఁడగుచు

"పారావతములాట పనిబూని నాకునే
దెలవి నాడెదు బుద్ధి యేల గలిగె"

అనుపద్యము చేమకూరవాని ద్వితీయాశ్వాసములోని (145)

"పట్టు పాఱుమటంచుఁ బారావతంబును
వెకలియై నేనేల విడువఁ బోతి"

అనుపద్యమునకు సాలంకారానుకరణము. ఇట్టి వింకను పెక్కులు, గలవు. ఉదాహరణము లనినచో గ్రంథ మంతయు నగును. చేమకూర వాని భావములే యీనాటకమున గద్యపద్యములం దధికముగా నున్నవి. నాటకకర్త గద్యపద్యములు రెంటియందును శబ్దాలంకారములు, అంత్యప్రాసములు విరివిగా నుపయోగించినాఁడు. అవి నాటకసిద్ధికిఁ బుష్టి కలుగ చేయలేదు. ఇందలిపద్యములు కేవలము పద్యములుగా నుండి పోయినవి గానికవిత్వ మిముడ్చుకొనినవి గావు. అనఁగా యీ నాటక మున మేధాశక్తి చేత సంయుతమును, సంభావితమును నై తంత్రీలయ సమన్వితభావలో వ్యక్తీకరించఁబడిన మనోహరమును-నుత్కృష్టమును నైన, భావోద్వృత్తి కానరాదు. అనుకరణము నిజమునకు దోషము గానిపోయినను రసనిష్పత్తికిఁ గారణభూతములు కాకపోవుటచేత లోపము గా భాసించుచున్నది.

నిర్వహణ శిల్పమున మూఁడవ ముఖ్యవిషయము, పాత్రసృష్టిల నశిల్పము. కావ్యజగత్తున నీ శిల్పపరిణతి ద్వివిధము. పాత్రచిత్రణ మొకటి. పాత్రవర్ణనము రెండవది. దృశ్యకావ్యములందుఁ జిత్రణమే యుపాదేయము. ఈ నాటకమునఁ బ్రముఖపాత్రలు మువ్వురు. రాజ నరేంద్రుఁడు- చిత్రాంగి- సారంగధరుఁడు. రాజనరేంద్రుఁడు కథా నాయకుఁడు. నిజమున కీతనిపాత్ర ట్రాజెడీనాయకునకుఁ దగినదే యైనను

చిత్రిత మంతపరిపూర్ణముగ లేదు. అది రచనా శిల్పమువలనఁ
లోపము. ప్రప్రథమమున రాచఠీవి కొంత ప్రదర్శింపఁ బడినది.
వాత ట్రాజెడీనాయకుఁడై చక్రవర్తిగాఁ గొంతకార్యము నిర్వహి
రసస్ఫోరకముగా లేదు. రాజోచితమైన యుదాత్తత వీని కున్నదని
గధరుని వాక్యములనుబట్టి యూహించుకొనవలయును. అంతే
వానిచేతలలోఁ గానరాదు. వానివాచికమునఁ బొడసూపదు. స్త్రీ
భమే యీతని జీవితము. కుమారుని యందలి వాత్సల్యమునకం
యధికముగా ముందు కన్పట్టును. తుదకు వాత్సల్య మధిక
కాని కార్యము మించిపోయినది. చిత్రాంగిచేతులోఁ గీలుబొమ్మ
నరేంద్రుఁడు. ముందువెనుక లాలోచించు తత్త్వమున్నను కా
కారము కనుగప్పుట వలనఁ దుదవఱకు నాతనికి కనువిప్పుకలు
తరువాతఁగలిగియుఁ బ్రయోజనము లేకపోయినది. చిత్రాంగి పట్టి
నెగ్గించుకొను తత్త్వముగలది. నెగ్గకపోయినచో రాక్షసకృత్యము
ను దిగి యామె ప్రతీకార మొనర్పక యుండలేదు. ఆమెలో న
త యధికము. మోహ మను నంతశ్శత్రువునకు మనస్సు సదుప
చేయును. కాని యీమెయందలి యంతశ్శత్రువే బలవంతము.
నాశత్రువునకు లోఁబడి యెట్టి ఘోరమున కైనను నీమె దిగు
కార్యము నెఱవేఱనిచో మోహాంతశ్శత్రువు ప్రతీకారాంతశ్శత్రు
మాఱి యామెను మరలఁ బురికొల్పును. తన్నిర్వహణమున కా
త్తులను శక్తులను జేసి నిలుపును. సారంగధరునిపైఁ గల యాగ్ర
వానిని శిక్షించుటకు సహజముగ నశక్తుఁడైన రాజనరేంద్రుని శ
జేసి రంగమున దింపినది. విషయమునందలియౌదార్యము రా
దు రెడెఱిఁగిన వెంటనే ఫలితమైనది. అచట నామె వీఁగినది. ఈ
యీనాటకమునఁ బరిపుష్టముగనే పోషింపఁబడినది. కాని రచ
మందుకు దోహద మంతగా నీయఁ లేదు. సారంగధరుఁడు ప్రతిన

దనపలయును. కాని వానిలో నా లక్షణములు లేవు. రాజకుమారుఁడు గదా—తదనుగుణముగా నైనను పాత్రచిత్రణము జరుగలేదు. పట్టాభి షేకము చేయ నుంకించిన తండ్రితో "నీవు మనినంతకాల మూరకుండను చుందు" నని సమాధానము చెప్పుట రాజకులోచితము గాదు. స్త్రీవి షయ లౌల్యము లేకపోవుటయే వీని యుదాత్తతకు హేతువు. ఇతర గుణ విశేషములా యుదాత్తతను భజించుచున్నవి. చిత్రాంగి విషయ మన్యుల కుఁజెప్పకుండ దాఁచి మరణమును గోరి తెచ్చుకొనినాఁడు. ఈతని తల్లి రత్నాంగి పరిదేవనమును బట్టి యాతఁడొక యమాయకునివలె—పసివాని వలెఁ గనిపించుచున్నాఁడు గాని మరొకటిగాదు. ఇట్టివానికి స్త్రీవిషయ లౌల్యము లేకపోవుట సహజమైన బలహీనత వలెనున్నదిగాని యుదాత్త తగా లేదు. అమాయకతను మించిన గుణవిశేష మీ సారంగధరునిలో లేదు. సామాజికుల హృదయగ్రంథిని గదలించఁ గల భావనావ్యాపార మతనిలో లేదు. కనుక సానుభూతికిఁ బాత్రుఁ డగుట లేదు. మిగిలిన పాత్ర లు కొన్నియున్నవి. ప్రముఖపాత్రలే యిట్లుండ పెరల విషయము డవనేల?

ఆ కాలమున నీ నాటకమునకుఁ జేరుప్రఖ్యాతు లుండెడివి. ఆంధ్ర మున నాటకరచన నాఁడే ప్రారంభము. అతఃపూర్వము నాటకములు కపోలేదు. సంస్కృతానువాదము లుండినవి. కాని తెనుఁగున స్వ తంత్రరచన లంతగా లేవు. క్రొత్తగాఁ గల్పింపఁ బడిన యితివృత్తముతో తంత్రముగా రచింపఁబడిన తెనుఁగునాటకము వావిలాల వాసుదేవశాస్త్రి రి "నందకరాజ్య" మనియు, అది 1880 లో ప్రకటితమైనదనియు మంతి రామయ్యపంతులుగారు వ్రాసిరి. దానినిబట్టి యప్పుడప్పుడే నుఁగున స్వతంత్రనాటక రచన ప్రారంభమైనదని యూహించవచ్చును. చార్యులవారి యీ నాటకము 1887 లో గనుక ప్రాథమికావస్థలోనే న్నదనుట నిర్వివాదము. దీనికిఁ దోడు రామకృష్ణమాచార్యులవారు

పురాణములనుండి కథను గ్రహించి పాశ్చాత్య పద్ధతిని వ్రా
నాఁడే యుపక్రమించిరి. కనుకనే దీనిస్థితి యిట్లున్నది. ఆంధ్ర
నావికాసమును సూచించుటకే సారంగధర నాటక ముపకరించ
కనే యీనాటకమున నిర్వహణశిల్పము మొక్కవోయినట్లు నిర
సత్యదూరము కాఁజాలదు. అన్నింటను బక్వదశ నొకనాఁడే
తకాలము పట్టును. నాఁటివారుగనుక యీ మాత్రమైనను
నేఁ డసలు మెఱకపట్టినది. క్రొత్త తెన్నులు వచ్చినవి. నచు
ఇందేవి నిలచునో-యేవి కాలగర్భమునఁగలియునో మన మూహి
నాఁటిపరిస్థితులలో నాటక మంతకంటె వ్రాయఁబడదు. నాఁటివా
మెప్పించుటకుఁ బ్రాబంధిక శైలి గ్రహించక తప్పినదిగాదు. పా
ద్దేశించి పాటలువ్రాయుట యనివార్యమైనది. తాను పాశ్చా
ననుసరించవలయు ననుకొనుచుండుటచేత గ్రహించిన యితివ
ట్రాజెడీగా నిరూపించుటకు యత్నముచేసినాఁడు. అన్ని విషయ
ను గొంతకుఁగొంత కృతకృత్యుఁడైనాఁడు. ఆకృతిని సహృదయ
బరామర్శించి తగపరిశీలనము నెఱపవలసిన గురుతర బాధ్యత వ
నున్నది. కొంతవఱకు నేను బరామర్శించితిని. నాపరిశీలనా
యీ వ్యాసము. ప్రబోధ చంద్రోదయమునందలి

"పొరిఁబొరి నొప్పసలాకల
నొరసిన కుందనపుఁ బాఁదియును బోలె సభ
సరసుల సంఘర్షణమున
వరకవి కావ్యంబు మిగుల వన్నెకు నెక్కున్"

అనుపద్యము నాకు ప్రబోధమై సన్నివిమర్శనా వ్యాసంగము
మింపఁ జేసినది. నా మేధ కందినంత వఱకుఁ దోఁచిన విషయము
దుంచితిని. గుణాగుణములు పరిశీలింపఁ బడును గాక!

నాకీ సదవకాశము లభింపఁ జేసిన యాంధ్రసాహిత్యప రి
కర్తలకు-నిర్వాహకులకు శతసహస్ర వందనములు—ఇతిశివ

ఓమ్

దీక్షాశంసలు

ఓలేటి వెంకట సుబ్బరాయశాస్త్రి

చ. జిలిబిలి ముద్దుపల్కులకుఁ జిత్తము రంజిల, దేశభాషలన్
దెలుఁ గది లెస్స నాఁ బలికి, దివ్యచరిత్రుఁడు కృష్ణదేవరా
యలు తన తెన్గు కబ్బమున ఖ్యాతి గడించెఁ బ్రశస్తి మించె నీ
తెలుఁగు సుగాదినాఁడు వినుతించెద ప్రొక్కెద నాంధ్రభారతిన్. ౧

చ. హరిహరనాథు మెప్పుఁ గొనె నాంధ్రకవిత్వము రాజరాజుచేఁ
గరము నుతింపఁ గాఁబడియెఁ గావ్యప్రబంధరసజ్ఞు లెల్లరున్
బరవశు లైరి రాయలును బల్లకి నెత్తె సుగాదినాఁడు త
ద్వరకవికావ్య వైభవము వర్ణనసేయు టధర్మ మాంధ్రుఁడా ౨

మ. పరదేశీయుల దాస్యశృంఖలలలోఁ బొల్పడ్డ నాఁ డెల్ల రా
పరభాషాపరభావదాసు లయి కావ్యశ్రేణి నిర్మించి రా
సరియే, నేఁడు స్వతంత్రులై మనఁగ రాష్ట్రం బబ్బె జాతీయత
న్నిరుగ న్నిల్పఁగఁ జూడ రేల? మదిలో దీక్ష న్గొనుం డిప్పుడే. ౩

సరసకవిత్వ సంపదల చాతురి గల్గిన నన్నయాది ధీ
వరుల యమూల్య గ్రంథతతి ప్రాభవ మెల్లర కందఁజేయ మం
దిరమున నిల్పి ప్రాజ్ఞులకు దీప్తి నొసంగెడు నాంధ్రసాహితీ
పరిషదఖండవైభవము వర్ధిలుగావుత మీశరత్తునన్ ౪

మ. వృథగాఁ గాలముపుచ్చు సోమరులకు న్విజ్ఞానదం బౌచు స
త్కథలం దెల్పుచుఁ గావ్యజాలముల సంస్కారంబు గావించుచున్
ప్రథితం బై చను నా జయాబ్ద మటులే నానారసోల్లాసి మ
న్మథసంవత్సర మెల్లవారలకుఁ బ్రజ్ఞాప్రాభవం బిచ్చుతన్. ౫

వ్యక్తివివేకము

భాగవతుల కుటుంబరాయశాస్త్రి, ఎం. ఏ.,

లంకారము వాచ్యముగ నున్నది. ప్రియా స్తనముల సాదృశ్యమ యుండుటచే శత్రుగజకుంభస్థలములఁగూడ వీరు లానందము నొం నారు. ప్రియా స్తనములకును, గజకుంభస్థలమునకును నుపమా రము వ్యంగ్యము—ఆయుపమాలంకారమున, ప్రియారతివలనఁ గ నానందమును గజకుంభస్థలమర్దనముననే వీరులు పొందఁగలరా నట్లు వారికి యుద్ధమునందే యాదర మధికమైన దను నర్థము స్ఫు వారి వీరత్వమునకు మెఱుఁగిడి, చమత్కారాధాయక మగుచు అందుచే నిచట వ్యంగ్య మగు నుపమాలంకారమునకే ప్రాధాన్య ధ్వనికర్తయభిప్రాయము.

మఱియొక యుదాహరణము.

తత్, తేషాం శ్రీసహోదర రత్నాహరణే హృదయ మేకరస
బింబాధరే ప్రియాణాం నివేశితం కుసుమబాణేన".

అర్థము—శ్రీసహోదర రత్నాహరణే=లక్ష్మీదేవి పుట్టిన ద్రమునుండియే పుట్టిన రత్నముల నపహరించుటయందు, ఏకర తన్మయతగల, తేషాం=ఇన్ద్రాదు లనేకవిధముల బాధించిన ఆరాత యొక్క, తత్=(ఎన్నికష్టములనుండియైనను వెనుదీయని, అప్రసిద్ధ హృదయం=హృదయము, కుసుమబాణేన=చాలకోమలమగు నా ములుగల మన్మథునిచేత, ప్రియాణాం=ప్రియురాండ్రయొక్క, బి ధరే=దొండపండువలె నెఱ్ఱనైన యధరములయందు, నివేశితమ్=లగ్న చేయఁబడినది.

వివరణము:—రత్నముల నపహరించుటకై సంకల్పించిన తఃకరణవృత్తి వేఱు. ప్రియాబింబాధరలగ్నమైన యంతఃకరణ వేఱు. అయినను వాని కభేదముఁ జెప్పుటచే నిచట నతిశయో

కారము వాచ్యము. ప్రియాబింబాధరము సకలరత్నసారతుల్య మగుటచే వారికచట నాదరము కల్గినది. బింబాధరములు సకలరత్నసారతుల్యములను నుపమాలంకార మిచట వ్యంగ్యము. ప్రతీయమాన మగు నా యుపమయే యిచట చమత్కారాధాయక మగుచున్నది.

అలంకారధ్వని యప్రధానముగ నున్న యుదాహరణము.

చంద్రమయూఖైర్నిశా నలినీ కమలైః కుసుమగుచ్ఛైర్లతా
హంసైశ్శారదశోభా కావ్యకథా సజ్జనైః క్రియతే గుర్వీ".

అర్థము-చన్ద్రమయూఖైః = చన్ద్రకిరణములచేత, నిశా = రాత్రియు, కమలైః=కమలములచేఁ నలినీ= తామరతీఁగెయు, కుసుమగుచ్ఛైః=పుష్పగుత్తులచేత, లతా=తీఁగె, హంసైః=హంసలచేత, శారదశోభా=శరదృతుకాంతియు, సజ్జనైః=సత్పురుషులచే, కావ్యకథా=కావ్యకథయును, గుర్వీ=గొప్పదిగ, క్రియతే=చేయఁబడుచున్నది.

వివరణము :- చన్ద్రమయూఖాదులచే నిశాదులకు శోభాతిశయము కల్గుచున్నది. రాత్రి యనునది లేనిదే, చన్ద్రమయూఖాదులకు మాత్రము శోభ యెట్లలవడును ? కావ్యకథ లేనిదే సజ్జనులయొక్క సజ్జనతమాత్రమేమి ? ఇట్లు నిశా చంద్రాదులు పరస్పరము శోభాజనకములు. చన్ద్రమయూఖములవలన రాత్రికిఁ గలుగు భాస్వరత్వము, సేవ్యత్వములు, కమలములవలనఁ దీఁగెకుఁ గలుగు శోభా పరిమళలక్ష్మ్యాదులును, కుసుమగుచ్ఛముల వలన లతలకుఁ గలుగు నభిగమ్యత్వ మనోహరత్వములు, హంసలవలన శరదృతువునకుఁ గలుగు శ్రుతిసుఖ మనోహరత్వాదులు, నను నవన్నియును సజ్జనులవలనఁ గావ్యకథకుఁ గలుగు ననుభావముగూడ నిందు వ్యక్తమగును. "గుర్వీ క్రియతే" యను పదములవలన నింతటి యర్థమును స్ఫురించుచున్నది. చన్ద్రమయూఖైః నిశా గుర్వీక్రియతే, కమలైః నలినీ గుర్వీ క్రియతే. ఈ విధముగ 'గుర్వీ క్రియతే' యను పదము లంతటను సమన్వయించుటచే నిచట దీపకా

లంకారము వాచ్యముగ నున్నది. ఇచట సజ్జనులకు, హంసాదు
కావ్యకథకు, నిశాదులకును నౌపమ్యము గమ్య మగుచున్నను,
మాధ్వనికంటె దీపకమే యతిశయముగఁ జమత్కార హేతు

[ఇచట "కావ్యకథా" యనునపుడు కథాశబ్దము వలన
షము స్ఫురించుచున్నది. కావ్యమునందు ధ్వని ప్రభృతులు స
విశేషములు కొన్ని యున్న నందుగాక, సజ్జనులు లేనిదే "కావ
అను శబ్దమే ధ్వంస మగును. సజ్జనులున్నచోఁ, గేవల శబ్దసన్దర్భ
"కావ్య" మను పేరునకుఁ దగియుండును. సజ్జనులు కావ్యము నా
యముఁ జేయుదు రని భావము].

<u>రసాదులు ప్రధానముగ నున్న యుదాహరణము</u>:-
సంభవమున వసంత పుష్పముల నాభరణములుగ ధరించి,
శివునియొద్దకు వచ్చినపుడు, మన్మథుఁడు శరసన్ధానము సేయఁగా,
ధైర్యము వీడిన శివుఁడు తన చూపులను పార్వతిపైఁ బ్రసరింప
ఘట్టము రసాది ప్రాధాన్యమున కుదాహరణముగ గ్రహింపవ
("ఉమాముఖే బింబఫలాధరోష్ఠే, వ్యాపారయామాస విలోచనా
మొదలగు వర్ణనమునఁ జూడనగును).

రసాదుల ప్రధానముగనున్న యుదాహరణము:-అప్రధా
లుగ నున్న రసాదులు శుద్ధము లనియు సంకీర్ణము లనియు రెండు
లుగ నున్నవి. అందు శుద్ధమును, అప్రధానమును నగు రసమున
హరణము.

"కిం హాస్యేన న మే ప్రయాస్యసి పునః ప్రాప్తశ్చిరాద్దర్శనం
కేయం నిష్కరుణ ప్రవాసరుచితా కేనాసి దూరీకృతః
స్వప్నాన్తేష్వితి తే వదన్ ప్రియతమ వ్యాసక్త కంఠగ్రహో
బుద్ధ్వా, రోదితి, రిక్త బాహువలయ స్తారం రిపుస్త్రీజనః॥

<u>అర్థము</u>:- హాస్యేన కిమ్=నవ్వులతో నేమగును? మే=నా
(నా బాహుపాశమునుండి) పునః=తిరిగి, నప్రయాస్యసి=తప్పించ

ెళ్ళలేవు, చిరాత్=చాల కాలమునకు, దర్శనంప్రాప్తః= కన్పడితివి.
ష్కరుణ=జాలి లేనివాఁడా! ఇయం=ఈ,ప్రవాసరుచిలా, కా=దూర
దేశ నివాసమునం దపూర్వమైన యీ యాదర మేల? కేన=ఎవనిచేత
లేక ఏకారణముచేత), దూరీకృతః = దూరస్థుఁడవుగాఁ జేయఁబడితివి.
తి=ఈవిధముగా, స్వప్నాన్తేషు=కలల యందు, వదన్=పలుకుచు,
కే=నీయొక్క,రిపుస్త్రీజనః=శత్రుస్త్రీలు,ప్రియతమవ్యాసక్తకంఠగ్రహః=
యుని దమ బాహువులతోఁ గౌఁగలించుకొని, బుద్ధ్వా=నిద్రనుండి
ేల్కొనినవారై, రిక్తబాహు వలయం=తమ బాహువులలో నెవరును
ఁకుండుటను జూచి (శూన్యమైన బాహుబంధము గలవారై),
ారం=బిగ్గరగా, రోదితి=ఏడ్చుచున్నారు.

వివరణము:- ఒకఁ డొక రాజును ప్రశంసించుచు నీభావమును
్నించినాఁడు. నీ శత్రుస్త్రీలు ప్రియుల యెడబాటు ననుభవించుచు,
యవస్థల ననుభవించుచున్నారు. కలలయందు వారు నవ్వుచున్న
ను ప్రియులను జూచి ఇట్లనుచున్నారు. "నీ నవ్వుల వలన నీ శాఠ్య
ను దాఁచియుంచవలె నని ప్రయత్నించుచున్నావు. కాని నీ శాఠ్య
ను దెలిసికొంటిని. ఎంతకాలమునకో నీ దర్శన మైనది. ఇఁక నిన్ను
లను. నేను నీకై యింతగాఁ బరితపించుచున్నను, నీకు జాలియైనను
దే! దూర దేశముల నుండుట యన్న యింత మక్కువ నీ కెటునుండి
చ్చినది. ఇదివఱకు లేదే! నిన్నెపుడును నే నేమియు ననలేదే!
ందువలన నిట్లు దూరస్థుఁడవై నావు''. అని తమ భర్తల నాకలలో నే
్టిగాఁ గౌఁగలించుకొనినారు. ఇంతలో వారికి మెలకువ వచ్చినది.
ు బాహుపాశములయం దెవ్వరును లేరు. తాము చూచిన వన్నియుఁ
ు లనియే తెలిసికొని వారు పెద్దగా నేడ్చుటకు మొదలిడినారు.
చట స్వప్నమునఁ బ్రియుని జూచుటచేత, శోక మను స్థాయిభావ
ద్దీపితమై, కరుణరసమున పర్యవసించినది. కాని యిచటఁ గవి వర్ణిం

పంతలచినది నరపతిప్రభావాతిశయము. ఈకరుణరసముచే నరపతిప్రి
మతిసుందరముగ భాసించుచున్నది. నీవు నీ శత్రువులఁజంపినా వను వ
మువలన నిట్టి సౌందర్యము కలుగదు. కరుణరసప్రతీతి సహకృతము
చేతనే యిచట నీసౌందర్యము భాసించుచున్నది. అనఁగా నిచట కరు
రసము నరపతి ప్రభావ మను వస్తువు నలంకరించుచున్నది.

ఇచటఁ గరుణరసముతో నితర రసములకుఁగాని యలంకారా
లకుఁగాని సంకీర్ణత లేకుండుటచే శుద్ధమును, నరపతి ప్రభావాతి
మను వస్తువున కలంకారకమగుటచే నప్రధానమును నైనది.

సంకీర్ణమైన రసాదు లంగములుగ నుండుట కుదాహరణము.

క్షిప్తో హస్తావలగ్నః ప్రసభమభిహతోప్యాదదానోంశుకాన్తం
గృహ్ణన్ కేశేష్వపాస్తః చరణనిపతితో నేక్షిత స్సంభ్రమేణ
ఆలింగన్యోవధూత స్త్రిపురయువతిభిః సాశ్రునేత్రోత్పలాభిః
కామీవార్ద్రాపరాధః స దహతు దురితం శాంభవో వ శ్శరాగ్ని

అర్థము:— యః=ఏశరాగ్ని, ఆర్ద్రాపరాధః=క్రొత్తగా న
ధముసేసిన, కామీవ=కాముకునివలె, హస్తావలగ్నః=చేతులను దా
చున్నదై, సాశ్రునేత్రోత్పలాభిః=(ఈర్ష్యచేతను; ఆశ నశించుటచే
=అశ్రువులతో నిండిన నేత్రోత్పలములుగల, త్రిపురయువతిభిః=త్రిపు
సురులకుసంబంధించిన స్త్రీలచేత, క్షిప్తః=తిరస్కృతమైనదో; ప్రసభ
బలాత్కారముగా, అంశుకాన్తం=చీరకొంగును, ఆదదానః=అ
కొనుచున్నదై (తాఁకుచుండ)అభిహతః=విదల్పఁబడినదో(కొట్టఁబడిన
కేశేషుగృహ్ణన్=జుట్టునంటుకొనునపుడు, అపాస్తః=దూరముగ వి
బడినదో, చరణయోః నిపతితః=పాదములమీఁదఁ బడగా,సంభ్రమే
తొందరపాటుచే, నేక్షితః=చూడఁ బడలేదో, ఆలింగన్=పైకివ
చుండ (కౌఁగిలించుకొనుచుండ) అవధూతః=నిరాకృతమైనదో (త్రో
వేయఁ బడినదో) సః=అ, శాంభవః=శంభుసంబంధమైన, శరాగ్ని

బాణాగ్ని, వః=మీయొక్క, దురితం=పాపములను, దహతు=దహించు
గాక.

వివరణము:-త్రిపురదాహము సేయుచున్న మహాదేవుఁ డిం దభి
వర్ణితుఁడైనాఁడు. ఈశ్వరుని బాణాగ్ని, నూతనముగ నపరాధము సేసిన
కాముకునితో నుపమిత మైనది. త్రిపురయువతు లార్ద్రాపరాధుఁ డగు
ప్రియుని తిరస్కరించు యువతులతో నుపమితులైనారు. శివుని బాణాగ్ని
త్రిపురయువతుల హస్తముల మీఁదఁ బడినది. ఆయువతులకు జీవితాశ
పోవుటచేఁ గనులలో నీరు నిండినది. చేతులను విదల్చుకొనినారు. చీరకొం
గులపైఁ బడ నాకొంగులనుగూడ విదల్చినారు. అటులే శిరసునను, శరీర
ముపైనను, పాదములమీఁదను బడగా వారెటులో యాయగ్నినుండి
తప్పించుకొన యత్నించినారు.

ఆర్ద్రాపరాధి యగు కాముకుఁడు ప్రియురాలియొక్క కోపమును
శాంతింపఁజేయవలయు నను నభిప్రాయముతో నామె చేతులను బట్టు
కొని బ్రతిమాలినాఁడు. ఆమె చేతులను విదల్చివేయఁగాఁ, గొంగును
పట్టుకొనినాఁడు. ఆమె కొంగును లాఁగుకొనఁగా శిరసును స్పృశించినాఁడు.
ఆమె లెక్కసేయలేదు. పాదములమీఁదఁ బడినాఁడు. ఆమె చూడనే
లేదు. ఆలింగనము సేయఁబోయినాఁడు. ఆమె తిరిగి యాలింగనము
సేయకయే విదల్చుకొని వెళ్ళిపోయినది. తన ప్రియుఁ డన్యాసక్తుఁడైనాఁ
డని యీర్ష్యాభావముతో నామెకను లన్నియు నశ్రుమయములే యైనవి.

ఇచ్చట "క్షిప్తః" "అభిహతః" మొదలగు పదములు శ్లేషవశ
మున బాణాగ్ని పరముగను, కాముకుని పరముగను గూడ నన్వయిం
పను. ఈశ్లేషవలన నుపమాలంకార మనుప్రాణితమైనది. ఈర్ష్యా విప్ర
లంభముగూడ నిందు వర్ణితమైనది. ఈ యీర్ష్యా విప్రలంభాత్మకశృం
గార రస మిచటఁ బ్రధానము గాదు. ఈశ్వర ప్రభావాతిశయ మిందలి
ప్రధానవాక్యార్థము. ఆ త్రిపురరిపు ప్రభావాతిశయమున కుపమాశ్లేష

సహిత మగు నీర్ష్యా విప్రలంభ మంగముగ నున్నది. అందుచే స
మప్రధానమును సంకీర్ణమును నైనది.

ఈ యుదాహరణముల ననుసరించి, వస్త్వలంకార ర
మూఁడువిధము లగు భేదము లందును, అనుమేయార్థ సంస్పర్శ
గ్యమే) కావ్యమునకుఁ జారుత్వ హేతు వని తేలుచున్నది. ధ్వని
నీ యభిప్రాయము నీవాక్యములలోఁ జెప్పియేయున్నాఁడు.

"సర్వథా నా స్త్యేవ హృదయహారిణః కావ్యస్య స ప్రకారః
యత్ర ప్రతీయమానార్థసంస్పర్శేన, న, సౌభాగ్యమ్
కావ్యరహస్యం పర మితి సూరిభి ర్విభావనీయమ్.

"ముఖ్యా మహాకవిగిరా మలంకృతిభృతామపి
ప్రతీయమానచ్ఛాయైషా భూషా లజ్జేవ యోషితాం"
"ప్రకారోఽన్యో గుణీభూత వ్యంగ్యః కావ్యస్య దృశ్యతే
యత్ర వ్యంగ్యాన్వయే వాచ్యచారుత్వం స్యాత్ప్రకర్షవత్॥

తా॥ ప్రతీయమానార్థసంస్పర్శవలన సౌభాగ్యము
సహృదయహృదయహారి యగు కావ్యభేదము లేనేలేదు. ఇది
మగు కావ్యరహస్య మని పండితులు గ్రహింపవలయును.

అలంకారవతులైనను స్త్రీలకు లజ్జవలె, సలంకారయుతవ
మహాకవి వాక్యములకుఁగూడ ప్రతీయమానచ్ఛాయయే సౌ
భాయక మగును.

గుణీభూతవ్యంగ్య మనుపేరు గల మఱియొక కావ్యభేదము
గలదు. ఇందు వ్యంగ్యార్థాన్వయమువలన వాచ్యమునకుఁ జా
శయ మధిక మగును.

అక్షేపము :-వ్యంగ్యార్థము కొన్నితావులయందుఁ ప్ర
గను, మఱికొన్ని తావులయం దప్రధానముగను గన్పడుచున

ధ్వనిస్వరూపస్వభావములఁ దెల్పుటలో దోష మేమున్నది ? వానిలోఁ జారుత్వము లేదని మేము మాత్రము చెప్పితిమా ?

సమాధానము :- అట్లగుచో, పదధ్వని, వర్ణధ్వని మొదలగు వానినిగూడ నేల చెప్పలేదు. ఇన్నిపదములు, ఇన్ని వర్ణములు, ఈధ్వని కభివ్యక్తములుగ నున్న వను విషయమునుగూడఁ జెప్పవలదా? కావున నీ పరిగణనము వ్యర్థము. ఈ పరిగణనమువలన నీ ధ్వనికీనామ ముండవల యు నను సంజ్ఞాసంజ్ఞి సంబంధముమాత్రమే తెలియునుగాని, ధ్వనికావ్య విషయ మగు విశేషజ్ఞాన మేమియుఁ గలుగదు. ఈవ్యంగ్యమొకచోఁ బ్రధానముగను, మఱియొకచో నప్రధానముగ నున్నంత మాత్రమున వానిలో నను మేయార్థ సంస్పర్శము లేకుండఁబోయినదా! కావునఁ బ్రధా నగుణీభూతభేద కథనము కావ్యస్వరూప వ్యుత్పత్తి ఫలప్రదము కా దని నిరూపించినాము. ఇప్పటికిఁ దేలిన దిది—

(1) అర్థశబ్దములకు "ఉపసర్జనీకృత స్వార్థములు" అను విశేష ణము. వ్యర్థమువాచ్యార్థము ప్రతీయమానార్థముకంటె నెప్పుడును గుణీభూత మయియే యుండును. అందుచే,నర్థమున కుపసర్జనీ కృతస్వత్వ విశేషణము నుపయోగించుట వలన వ్యావర్త్యము లేకుండుటచే, నిచట "అవ్యభిచార" మను దోషము కలిగినది. శబ్దము స్వప్రతిపాద్య మగు నర్థము నెప్పుడును దనకు గుణీభూతముగాఁ జేసికొనదు. అందుచే నిచట నసంభవ మను దోషము కల్గుచున్నది. ఇట్లవ్యభిచారాసంభవదోష దుష్ట మగుటచే శబ్దార్థముల కుపసర్జనీకృత స్వార్థత్వ మసంగతము.

(2) వ్యంగ్యలక్షణము సమన్వయింపకుండుటచే వాచ్యప్రతీయ మానార్థములకు వ్యంగ్య వ్యంజకభావ ముపపన్నము కాదు.

(3) ప్రయోజనము లేకుండుటచే "కావ్యవిశేష"మునకు లక్షణ మును జెప్పఁబూనుటయు వ్యర్థమే యైనది.

(4) వ్యంగ్యవ్యంజకభావము లేకుండుటచే; కావ్యవిశేషమునకు "ధ్వని" యను నామకరణముగూడ సమంజసముగాదు. ఇట్లు విచారిం

షగా ధ్వనికర్త చెప్పిన "యత్రార్థశ్శబ్దో వా" మొదలగు ధ్వనిల
మంతయు నసంగత మైనట్లుగనే కన్పడుచున్నది.

యది కావ్యే గుణీభూత వ్యంగ్యేఽపీష్టైవ చారుతా
ప్రకర్ష శాలినీ తర్హి స్వార్థ ఏవాదరో ధ్వనౌ
న చ కావ్యాత్మ భూతస్య ధ్వనేస్తత్రాస్తి సంభవః
తేన నిర్జీవతైవాస్య స్యాత్ ప్రకర్షే కథైవ కా
అతోఽతదాత్మభూతస్య యేఽభావం జగదుర్ధ్వనేః
తే ముధైవ ప్రతిక్షిప్తాః స్వోక్తిభావ మపశ్యతా
అక్షేప్యతే న తత్రాపి రసాదివ్యక్త్యపేక్షయా
కావ్యమేవాన్యథా నస్యాత్ రసాత్మక మిదం యతః
ఇత్థంచ గమ్యమానార్థ సంస్పర్శమాత్ర మలంకృతిః
వాచ్యస్యేత్యేత దుక్తం స్యాన్మతా సైవానుమాతతః

సంగ్రహశ్లోకః

తా॥ గుణీభూత వ్యంగ్యకావ్యము నందుఁగూడ చారు
శయ మున్న దని మీ రంగీకరించుచో, ధ్వనికావ్యమునం దా
జూపుట నిష్ప్రయోజనము. కావ్యమున కాత్మ యగు ధ్వని గుణ
వ్యంగ్యమునందు లేదందురా! అట్లగుచో గుణీభూత వ్యంగ్య
మున, నాత్మయే లేకుండుటచే నది నిర్జీవమే యగును. అందులో
లేనపుడు ప్రకర్ష మెచ్చటనుండి వచ్చును?. అందువలన "అనుమే
సంస్పర్శ లేనిదే ధ్వని యుండదు" అని చెప్పిన పూర్వుల నధిక్షే
నపుడు ధ్వనికర్త "సర్వథా నాస్త్యేవ" మొదలగు తాను
వాక్యముల భావమునే మఱచినాఁడు. జ్ఞాపకముండుచో నాక్షేపిం
ప్రతీయమానార్థ సంస్పర్శ లేనిదే చమత్కార ముండ దని యు
చెప్పినాఁడు. ప్రతీయమానార్థ మెప్పుడును ననుమేయార్థమే య
అగుచో ననుమేయార్థ సంస్పర్శయే ధ్వని హేతువనియు, నది

ధ్వనియే లేదనియు నిశ్చయ మగుచునే యున్నది. ఇప్పు డనుమేయార్థ వాదుల నాక్షేపింప నేల ? గుణీభూత వ్యంగ్యమునందు వ్యంగ్యము లగు రసాదులకుఁ బ్రాధాన్యము లేకుండుటచే నందు ధ్వని లేదని మీ రంగీకరించుచో, రసాత్మకమైన దానినిగూడ మీరు కావ్యము కా దనుచున్నారు. అప్పుడు కావ్య మనునదియే లేకపోవలసివచ్చుచున్నది. ఈవిధముగ నాలోచన సేయుచో, గమ్యమానార్థ ప్రతీతియే వాచ్యమున కలంకారక మని తేలును. ఆ గమ్యమానార్థ మనుమేయమే యగుటచే ధ్వని యనునది "అనుమానమునం దంతర్భావమునొందు నని మేము చెప్పిన మతమును మీరును సంగీకరించినట్లైనది.

<u>అవివక్షిత, వివక్షితాన్యపర, వాచ్యభేదఖండనము:-</u> అవివక్షిత వాచ్య మనియు వివక్షితాన్య పరవాచ్య మనియు, ధ్వని రెండు విధములుగ నున్న దనిగదా మీరు తెల్పితిరి ! అందులో అవివక్షితత్వ మనర్థ మేమి ? అనుపాదేయ మనియా ? అన్యపర మనియా ? అనుపాదేయతగూడ, సర్వాత్మనా యనుపాదేయమా ? కొన్ని యంశములలో ననుపాదేయమా? సర్వాత్మముగ నీ వాచ్య మనుపాదేయ మగుచో దాని నాశ్రయించిన వ్యంజకత్వమునుగూడ ననుపాదాయమే యగును. అపు డట్టి ప్రయోగమే, పునరుక్తాది ప్రయోగములవలె దుష్టము కావలసివచ్చును. ఇఁకఁ గొన్నియంశముల నిది యనుపాదేశ మందురా? ఆ యనుపాదేశము లగు నంశములను మీరు తెలుపవలయును. అపుడు వాచ్యాంశ మనుపాదేయ మనియు, వ్యంగ్యాంశ ముపాదేయ మనియు మీ రనవలెను. అనినచో వాచ్యాంశ మప్రధాన మనియు, వాచ్యేతర మగు వ్యంగ్యము ప్రధాన మనియు, వాచ్యము వ్యంగ్యరూప మగు నన్యార్థపర మనియు స్పష్ట మగుచున్నది. ఇపు డేమైనది? (1) అవివక్షితత్వము (2) అన్యపరత్వము (3) ఉపసర్జనీకృతాత్మత్వము - ఇవి యన్నియు నేకార్థము లగుచున్నవి. ఇపుడు పరిశీలింపఁగా ధ్వనిలక్షణ

మునే చెప్పినట్లయినది. ఉపసర్జనీకృతాత్మత్వమేగదా ధ్వనిలక్ష
కావున నిందు ధ్వని ప్రకారభేదము నిరూపితము కాలేదు.

ఇచట నీ విషయము నాలోచింపవలయును. అవివక్షిత వా
మనునది ధ్వనికిఁ గల ప్రకారములలో (భేదములలో) నొకటి య
మీరు చెప్పుచున్నారు? ప్రకార మననేమి? ఒక వస్తువున కా
లక్షణ మన్వయించిన తరువాత నధికముగ నవాంతర విశేష
కన్పడినపుడా విశేషమును ప్రకార మందురు. గోవునందు గోత్వ
ధర్మము సమన్వితమైన తరువాత నలుపు, తెలుపు లేక విచిత్రవర్ణ
కలిగియుండుట (శబలత) యను విశేషము నా గోవునందుఁజూచి
నలుపు, తెలుపు, శబలతలు, ప్రకారము (భేదజనకములు)
గోత్వమునకే శబలత్వ మొక ప్రకార మగుట యెట్లు పొసఁగును
కారణమునకు - గోవునందు గోత్వ మను ధర్మ మనుగతమైయు
అపుడధికముగ సంక్రమించిన శాబలేయత్వమును (విచిత్ర వర్ణము
గోవునకు సంబంధించియుండుట - విచిత్ర వర్ణములుగల్గియుండు
గ్రహింపనగును. ప్రకారము (భేదము) గా గ్రహించుము.
మునకు గోత్వమునే ప్రకారముగ (భేదముగ) గ్రహింపము
గ్రహించుచో ననవస్థాదోషము సంభవించును. ప్రస్తుతము "అవి
వాచ్యమను" నొక నామకరణము చేయుటవలన ధ్వనికి సంక్ర
విశేష మేమియును లేదే! అందుచే నవివక్షితవాచ్య మనునది ధ్వని
ర మనుట యుక్తము కాదు.

ఇక వివక్షితాన్య పరవాచ్యము నాలోచింతము - వివక్షి
పరవాచ్య మను శబ్దమున కర్థమేమి? వివక్షిత మను శబ్దమునకు
మను నర్థము నంగీకరింతుమేని, ప్రధాన మగు నా యర్థ మన్యపర
ను? అన్యపరత్వ మన మఱియొకదాని కంగముగ నుండుట య
భావము. ఒకే యర్థమున కొకే కాలమున నంగభావమును, ప

మును నెట్లు కుదురును? ఇట్లు వివక్షితత్వమునకును నన్యపరత్వమునకును బరస్పరవిరోధ ముండుటచే, వివక్షితాన్యపరవాచ్యత్వ మనునదియే సమంజసము గాదని తేలినది.

ప్రాధాన్యాప్రాధాన్యము లొకే వస్తువు నాశ్రయించియుండుట యను నదొకవిశేషణమునకే సరిపోవును. ఇతరము లగు నర్థములకు సరిపోదు. విశేషణము, విశేష్యమునం దున్న యొక యుత్కర్షాతిశయమును దెల్పుటకుఁ బ్రయుక్తమగుటచే నపుడా విశేషణార్థము వివక్షితమై ప్రధాన మగును. విశేష్యగతమగు నుత్కర్షాతిశయమును దెలుపునపుడు ప్రధాన మగును. కాని సహజముగ విశేషణము, విశేష్యమున కంగమగుటచే నప్రధానమే యగును. ఉదాహరణమునకు— "రామస్యపాణిరసి, నిర్భరగర్భఖిన్న సీతావివాసనపటోః కరుణా కుత స్తే"—నిర్భరగర్భఖిన్నయగు సీత నరణ్యములకుఁ బంపుటయందు సమర్థుఁ డగు రాముని యొక్క పాణివి (హస్తము) నీవు! నీకుఁ గరుణయెక్కడిది! ఇచట, గర్భవతియు, నపరాధలేశ శూన్యయు, పతివ్రతయు నగు సీతనే యడవులకుఁ బంపఁగలిగిన రాముని సంబంధించిన చేయి - యనునపుడు, రామపదము విశేషణము - చేయి విశేష్యము. "రామస్య" యను విశేషణము, చేతియందలి కార్యాతిశయమును నిష్కరుణత్వమును దెలుపునప్పుడు రామపదార్థము ప్రధానమే యగును. మిగిలినపుడు, కేవలము పాణిశబ్దముతో విశేషణముగ నన్వయించునపుడు మాత్ర మప్రధానమే యగును.

వివక్షితాన్యపరవాచ్య మనునది గూడ నొకధ్వని ప్రభేద మని యెఱుఁగదా తాము తెల్పునది. అగుచో "అన్యపర" మను పదమిచట నుండుట యుక్తియుక్తము గాదు—" అన్యపరవాచ్యత్వ మన్నను, ఉపసర్జనీకృతాత్మత్వ మన్నను సమానార్థకములే యగును. ఉపసర్జనీకృతాత్మత్వము ధ్వని సామాన్యలక్షణమే. వివక్షితవాచ్యధ్వని యని

చెప్ప దలచినావో యప్పుడే, అవివక్షితమైన వాచ్య మన్య పర
ననియే మన కర్థ మగును. కావున నన్యపరపద మిచటఁ బ్రయో
జనము లేదు.

ఆక్షేపము.— కేవలము "వివక్షిత" మనియో, వివక్షి
చ్య మనియో నామకరణముఁ జేసితిమేని, గుణీభూత వ్యంగ్యమున
గూడ వాచ్యము వివక్షితమే యగుటచే, వివక్షితవాచ్య శబ్దము
గుణీభూతవ్యంగ్యముగూడ నర్థ మగును. ఆ యర్థము రాకుండుటకై
క్షితాన్యపరవాచ్య మని మేము నామకరణ మిడినాము. ఇపుడు
యాక్షేప మెట్లు చెల్లును ?

సమాధానము.—అగుచో, అవివక్షితవాచ్య మను నపుడు
"అవివక్షితాన్య పరవాచ్య మనియే నామకరణము నిండు.—వివక్షి
న్యపరవాచ్యము, అవివక్షితాన్య పరవాచ్యము ననునవి రెండును
పరిభేదములేగదా ? లేదా రెండుచోట్లను "అన్యపర" మనుప
ను తీసివేయుఁడు. రెండుచోట్ల నేక విధముగ నామకరణ ముండు
బాగుగ నుండును.

అర్థాన్తర సంక్రమితవాచ్యఖండనము:—"స్నిగ్ధశ్యామల
లిప్తవియత్తో" అను పద్యమున "రామోస్మిసర్వం సహే" అ
"రామ" శబ్దము రాజ్య నిర్వాసనాద్యసంఖ్యాకము లగు కష్టముల
వించిన రాముని దెల్పుటచే నది యర్థాన్తర సంక్రమితవాచ్యమున
హరణముగ నిరూపితమైనది. వాస్తవమున కిది "అగ్నిర్మాణ
"ఆ బాలుఁడు నిప్పు". అను నుదాహరణమువలె గుణవృత్తికి మా
లక్ష్య మగును. ఇదియును గుణవృత్తులలో నొకభేదమే యగును.
ర్మాణవకః అనునపు డగ్నిని మాణవకునిపై నారోపించుటలోఁగల
మిది— తేజస్విత్వము, దాహకత్వము మొదలగువానితో నగ్నికి
వ్యాపకభావము (అన్యూనానతిరిక్తవృత్తిత్వము) ప్రసిద్ధమైయు

మాణవకుని యందు తేజస్విత్వాది లక్షణము లున్నవి. అగ్నికిని, మాణవునకును సాధర్మ్యమును దెలుప నెంచినపు డగ్ని మాణవుల కభేదారోపము చేయుచున్నాము. ఈ యారోపమునే యుపచార మనుచున్నాము. ఈ యుపచారమునం దారోప్యారోపకములు రెండును భాసించుచునే యుండును. అనఁగా నగ్నియు (తేజస్విత్వాది రూపమున) మాణవకుఁడును భాసించుచునే యుండురా.

పైన నిరూపితమైన యుదాహరణము నందు, ఆరోప్యారోపక శబ్దార్థములు విభిన్నముగ నున్నవి. ఒకప్పు డీ యుపచారమునఁ దొకే శబ్ద మారోప్యారోపాత్మకముగ నుండును. ఆ శబ్దమునకుఁ బ్రతిపాద్యము నొకే యర్థము, సామాన్య విశేషరూపముగ విభేదమునందును. అపు డీ రెండర్థములును,నుపచారవిషయము లగును. ఈ రెంటిలోఁ బ్రయోజనము, సందర్భము మొదలగు వాని ననుసరించి, విశేషాంశమే సామాన్యాంశమున నారోపితమై, సాధర్మ్యహేతు వగుచున్నది. ఉదాహరణమునకు- 'తదమృత మమృతం''—''స ఇన్దురిన్దుః'' ''ఆ యమృత మీ యమృతము. ఆ చంద్రుఁడే చంద్రుఁడు''-ఇచట నమృతత్వము సామాన్యాంశము-జీవనప్రదత్వము విశేషాంశము-రెండవ యమృత పదమునందు, జీవనప్రదత్వమును విశేషాంశ రూప మగు నమృతత్వము నారోపించి,జీవనప్రద మగు నమృత మని రెండవ యమృతపదమున కర్థముఁ జెప్పుకొనుచున్నాము. ఇట్లు విశేషాంశము నెపు డారోపణ చేసినామో, సామాన్యాంశము దానితో పాటుగ నున్నట్లే యగును. సామాన్యాంశ మింతకుఁ బూర్వమే రెండవ యమృతపదమున సిద్ధమైయుండుటచే దానియందుఁదిరిగి సామాన్యార్థము నారోపింపనక్కఱలేదు. అట్టి యారోప మశక్యముఁ గూడ నగుటచే విశేషాంశమునే యారోపించుచున్నా మని, తెలియవలయును. అటులే సామాన్యవాచక మగు రెండవ చంద్రశబ్దమున సంతాపహారత్వమును విశేషాంశ రూపమైన ప్రథమ చంద్రబింబము నారోపించు

చున్నాము. అర్థాన్తర సంక్రమితవాచ్యముగూడ ననుమానస
యన్తర్భావము నొందును. "రామోఽస్మి సర్వం సహే" మొదలగ
న్తర సంక్రమిత వాచ్యమున కుదాహరణములగు స్థలములలో,
శబ్దము, కేవలరాముని దెలుపక, రాజ్యనిర్వాసితత్వాది ధర్మవిశిష్ట
రాముని దెలుపును. ఈ ధర్మ మనుమేయము. రామశబ్ద వాచ్యా
యనుమేయ మగు నర్థాన్తర రూపమునఁ బరిణమించినది. అనఁగా
యార్థమున కీ వాచ్యార్థ మాశ్రయ మైన దని భావము. (సం
మనఁగా—అనుమేయార్థమున కాశ్రయరూపముగఁ బరిణతి నొ
యని యర్థము) అందుచే నర్థాన్తర సంక్రమిత వాచ్య మను నా
సార్థకమే యగును.

అనుమేయ మగు నర్థము రెండురూపములు. (1) ధర్మరూ
(2) ధర్మిరూపము-వీనిలో ధర్మ మనుమేయమైనపు డర్థాన్తర సం
వాచ్య మగును. ఇచ్చట ననుమేయ మగు ధర్మము వాచ్యార్థము
యించియుండును. ధర్మిరూప మగు ననుమేయమునకు "అగ్
ధూమాత్" (ఇచ్చట ధూమముండుటచే నగ్ని యున్నది.)
ప్రయోగ ముదాహరణము. దీనినే శాస్త్రములయం దనుమా
పిలుచుచున్నాము. ఈ చర్చలవలన నిప్పటికిఁ దేలిన దేమన-"
మొదలగు శబ్దములనుండి, కేవల రాముఁడుగాక, రాజ్యనిర్వాసిత
ధర్మవిశిష్టుఁ డగు రాముఁడు ప్రతీయమానమగుటకు హేతువు ప్రక
(సందర్భము) మొదలగు నవియేయగునుగాని, రామాది శబ్దముల

అత్యన్తతిరస్కృత వాచ్యముగూడ "గౌర్వాహీకః" "వా
డెద్దు"—అను ప్రయోగముల వలెఁ బదార్థోపచారమే యన
యము నింతకుఁ బూర్వమే నిరూపించితిమి.

శబ్దమున కభిధా శక్తికంటె నతిరిక్తమైన శక్తినే మే మం
కుండుటచే శబ్దశక్తిమూలానురణనరూప వ్యంగ్య మనునది యు

టమే పౌనఃగ దని యిదివఱకే నిరూపించితిమి. ఇకముందుఁ గూడ నిరూపింతుము.

అవివక్షితవాచ్యస్య ధ్వనే ర్వ్యక్తా ప్రకారతా
నహిప్రకార స్తస్యైవ ఏవేత్యుపపద్యతే 102
శక్తిః పదార్థవాక్యార్థ రూపత్వాత్ ద్వివిధా మతా
తద్బుద్ధి శ్చానుమానా న్తర్భూతా యదుపపాదితా 103
తత్ తిరస్కృతవాచ్యస్య ధ్వనే ర్భక్తేశ్చ కా భిదా
ద్వితీయోఽపి ప్రకారో యః సోఽపి సంగచ్ఛతే కథమ్ 104
పరస్పర విరుద్ధత్వాత్ వివక్షాతత్పరత్వయోః
యశ్శబ్దశక్తిమూలోఽన్యః ప్రభేదో వర్ణితో ధ్వనేః 105
సోఽయుక్తోఽన్యత ఏవాసౌ తత్రోప్టార్థాన్తరే మతిః
శబ్దశక్త్యన్తరాభావస్యాసకృత్ప్రతిపాదనాత్ 106

సంగ్రహశ్లోకములు.

[వచనమున వర్ణితమైన యర్థమే యీశ్లోకములలో నిబద్ధమైనది. అందుచే వీని కనువాదము నిచ్చుటలేదు].

ప్రథమ విమర్శము సమాప్తము.

గ్రంథసమీక్ష

చిత్రతారకము

రచయిత : శ్రీ భమిడి సత్యనారాయణశర్మగారు

నాటకము రు 1—

ప్రాప్తిస్థానము : శ్రీ భమిడి సత్యనారాయణశర్మగారు

రామారావుపేట,

ఇది మూఁడంకముల రూపకము. తారాలక్ష్మణ సన్ని

దీని కథావస్తువు తారపాత్ర ప్రధాన మని పేరే పేర్కొను

తారకాశబ్దము చర్చకు రావచ్చును. నక్షత్రవాచకము లగు

తారకా' శబ్దములు పర్యాయశబ్దములు. కాఁబట్టి 'తారక' యని

పాత్ర సూచకముగ గ్రహింపఁబడినది. చిత్రా తారకా అస్మిన్

'చిత్ర తారకమ్' అని సమాసము. కాఁగా రామకార్యమును బు

చుకొని యీరూపకము రూపెత్తుటచేఁ దద్ద్యోతకముగఁగూడ

పేరు పెట్టఁ బడినది.

ఆత్మానుమానాత్ పశ్యామి మగ్నంత్వాం శోకసాగరే

త్వా మహం తారయిష్యామి

అను రాముని ప్రతిజ్ఞాత్మకక్రియ తత్తారకత్వమును విపులీకరించు

చిత్రి మగునట్లుగ వాలిని సంహరించి రాముఁడు సుగ్రీవకార్య

దారకుఁ డైనట్లుగ, లక్ష్మణుని క్రోధోన్మాదము నుపసంహరిం

రామకార్యమునకుఁ దారకురా లైనది. ఇట్లుభయతారకముగ

ప్రయోజనము గోచరించుచున్నది.

ఇట 'తారా' శబ్దవ్యుత్పత్త్యర్థముకూడఁ రూపకములోని

పాత్ర కన్వర్థమగుచున్నది. తరంతి అనయా నావికా ఇతి తారా

కా చ. ప్లవనతరణయోః. నావికులు తారచే (నక్షత్రము)

నెఱిఁగి సముద్రమును దరించునట్లుగ, సుగ్రీవుఁడు తారను బు

చికొని లక్ష్మణక్రోధ మను సముద్రమధ్యమునుండి బ్రతికి బైటఁబడెను. ఇట్లు పేరులోనే రూపకవస్తువు స్ఫురిత మగుచున్నది.

రామాయణములోని పాథేయమును గొనియే శ్రీ శర్మగారు తమరూపకములోని పాత్రలకన్నింటికి జీవములు పోసిరి. తత్తచ్చరిత్ర లను జిత్రించిరి. మూలము నతిక్రమింపకుండ కళకుఁ బ్రాభవ మొసఁగిన శర్మగారి రచనాచమత్కృతి ప్రశంసనీయము.

తనపై నిలువున మండిపడుచున్న లక్ష్మణానలమును జల్లార్ప సుగ్రీవుఁడు తారను ముందుకుఁ దోసినాఁడు. "బిడ్డా! లక్ష్మణ నీవు యిట్లాగ్రహింప నిన్ను శాంతింపఁజేయువారెవరు"అని తారతనమాతృత్వ మున లక్ష్మణుని జ్వలనశీలత్వమును బొదివివేయుచున్నది. (నరత్వమే యిట్లు విచేష్టితమైన వానరత్వమేమి చేయఁగలదని వ్యంగ్యము) తార నెట్టిదో మరణోన్ముఖుఁడైన వాలిముఖమున మహర్షి రెండుముక్క లతో వాకొచ్చినాఁడు.

"సుషేణదుహితా చేయ మర్థసూక్ష్మవినిశ్చయే
ఔత్పాతికే వివిధే సర్వథా పరినిష్ఠితా
యదేషా సాధ్వితి బ్రూయాత్ కార్యం తన్ముక్తసంశయం
న హి తారామతం కించి దన్యథా పరివర్తతే.

'చిత్రతారకము'న లక్ష్మణుని మనోభావము నతని కడమో సయముగఁ బరివర్తనమునకుఁ దెచ్చుటకుఁ దార పూనిన వాగ్వైఖరి చిత్రము. యుక్తి ప్రయుక్తి యద్భుతము. సుగ్రీవకుపితుఁ డగు లక్ష్మణుని వాలివధ ఘట్టమున కీడ్చి తాను వాలిపక్షమున నిలిచి, లక్ష్మణుని సుగ్రీవపక్షమునఁ జల్లగఁ జేరవైచినది. లక్ష్మణుఁడు గాముని ధర్మపక్షము నిరూపించుటకు సుగ్రీవుని సజ్జనత్వమును బలపఱచుచు తార పన్నిన విచిత్ర వాగ్జాలమునఁ జిక్కి బిగిసిపోయినాఁడు. దీనితో 'ఛకంచికి—మనమింటికి' అన్న ట్లయినది.

ఉండియుండి లక్ష్మణునియెడుకు నెత్తురు పొంగులు
వెల్లఁ ద్వార చల్లని నీరు చల్లి స్థాయికిఁ దెచ్చినది. ఈ దిక్కుమా
ముతోనే సీతమ్మను లంకపాలుచేసితివి. మరి రామునికొంపఁ
మని యిట్లు హెచ్చరించినది.

సీ॥ రాముని నడవికి రమణి ♦ బంపెనటంచుఁ
గైకఁ జంపుదునని ♦ కత్తిదూసి!
కామించివచ్చిన ♦ కాంతను దయమాలి
ముక్కుచెవులఁగోసి ♦ ముప్పుదెచ్చి!
పలుమాట లనెనంచు ♦ భర్తకై బెగడొందు,
వదినె నగ్రాటవి ♦ వదలిపోయి!
నిష్కారణంబుగఁ ♦ గిష్కింధఁగల వాన
రాంగన ♦ లెల్లరు హడలునట్లు

తే॥ సింహ శార్దూల గర్జలఁ ♦ జెలఁగ నిట్లు
పృథ్వి యంగన లుండిన ♦ పీడయనుచు
స్త్రీల నెల్లర నేవంపు ♦ దృష్టిఁజూచు
తిరిగె లక్ష్మణ! నీతల ♦ దిక్కునేఁడు!

దీనితో స్త్రీయన్న లెక్కసేయని లక్ష్మణునకుఁ గను
నది. చిత్రితారకము, స్త్రీవిజయరూపక మగు రూపకము.

వాలి పితృద్రోహి, భ్రాతృద్రోహి, దేశద్రోహి యని
రోత్తర బలవద్హేతువులతో లక్ష్మణముఖమున నిరూపింపఁబడిన
చాల సమంజసముగను - సవిర్శముగను నున్నది. దీనితోపాటు
ధార్మిక,సాంఘిక, సాంప్రదాయిక రాజనైతిక పరిస్థితులుకూడఁ
వివరింపఁబడినవి. అఖండ భరతఖండమును రావణుఁడు త్తర
రాజ్యనులుగ ఖండింపఁజూచెను. వాలి యతనికిఁదోడుదొంగ.
నార్షధర్మ ప్రతిష్ఠాపకుఁడగు రాముని బాణములకు వా

చూపెను. ఇట్లు బహు విమర్శనావిషయమును నాటకరూపమున-పాత్రల సంభాషణములద్వారా లోకమున కందిచ్చిన శ్రీ శర్మగారి లేఖిని యభినందనీయము.

ఆంజనేయునిపాత్ర రంగమున భాషణరూపమున మితముగను-నేపథ్యమున కార్యరూపమున నధికముగను గోచరించునట్లు చిత్రింపఁబడినది. ఆంజనేయుని క్రియాశక్తి కార్యసంసిద్ధతలు లక్ష్మణుని సంరంభమును వృథాచేయుచున్నవి.

సుగ్రీవుని మంత్రులు ప్లక్షప్రభావుల గుఱించి రామాయణములో-

"ప్లక్షప్రభావశ్చ మంత్రిణావర్థ ధర్మయోః
వక్తు ముచ్చా వచం ప్రాప్తం లక్ష్మణం తౌ శశంసతుః"

అనియూతిరి మున్నది.

చిత్రతారకమున వీరిక్కిఁ దారాలక్ష్మణ వాగ్వాదములోఁ బ్రవేశము కల్పింపఁ బడినది. కఱ్ఱ విఱుగకుండ పాముచు చంపినట్లు వీరు లక్ష్మణ కోపోపశమనమున స్వీకరించిన నటన వీరికొక విశిష్టత చేకూర్చినది.

నాటక భాష గ్రాంథికము. మధ్య మధ్య రచయిత శిష్టమయిన వ్యావహారిక ప్రయోగము లున్నవి. పద్యములు రామాయణములోని రమణీయార్థమున కొన్ని ప్రతిబింబములో నుదహరింతును.

శ్లో॥ దర్శయంతి శరన్నద్యః పులినాని శనైః శనైః
నవసంగమ సవ్రీడా జఘనానీవ యోషితః

. నవ సంగమ సవ్రీడా
యువతీజన జఘన పాళి కోడుచు నదులన్
నవ నవసికతా స్థలములు
నవలోకిత మగుచు డాఁగు నద్భుతభంగీ.

వద్దిపర్తి చలపతిరావు.

ఉపనిషత్సారము

కృతికర్త:- శ్రీ జగద్గురు నిత్యానందేంద్ర సరస్వతీస్వామి.
ప్రకాశకులు:- శ్రీ బండారు సీతారామయ్యగారు,
గాంధీనగరం -

223 పేజీలు వెల రూ. 2-8-0.

అగాధములగు నుపనిషత్తులనుగూర్చి పండిత పామర జన
లగు తేటతెనుఁగు మాటలలో రచింపఁబడిన "ఉపనిష
నాంధ్రదేశమునందు మిగుల ప్రఖ్యాతిజెందిన "ఉపనిషత్సా
పేరుగాంచిన శ్రీ నిత్యానందేంద్ర సరస్వతీస్వామిచే రచి
జనసామాన్యమునకు దురాపము లగు వేదశిఖలను చక్క
మధురశైలిలో నందఁజేసిన శ్రీ స్వాములవా రభివందనీయ
రచన లనేకలోకోక్తులతోడను రసభరితము లగు నుదాహరణ
నలరారుచుండును. ప్రతివిషయమును మిగులనేర్పుతో నెదుట
డిన శిష్యుల కుపదేశమిచ్చురీతి నీ యుపనిషత్సారము సంతరి
శ్రీ స్వాములవారి బోధనశక్తిని జాటుచున్నది. ఇట్టి యమూ
వేదాంతవిషయములను లోకమునకు బోధించుటయే తమ జీవి
ర్థముగఁ జేసికొనిన శ్రీ స్వాములవారు ప్రశంసనీయులే
సూక్తులను గ్రంథ రూపమునఁ బ్రకటించి లోకోపకార
శ్రీయుత బండారు సీతారామయ్యగారుకూడ ధన్యజీవు లను
నోక్తి. పుస్తకములు వలయువారు ప్రకాశకులకు వ్రాయ

గ్రంథస్వీకారము

చొక్కనాథ చరిత్ర

ప్రబంధకావ్యము, రాయల్ సైజు, పుటలు 365
విరచేత - పచ్చకప్పురపు తిరువేంగళ రాజు
సంపాదకులు :— శ్రీ టి. చంద్రశేఖరన్, ఎమ్. ఏ. ఎల్. టి
ప్రకాశనము :- గవర్నమెంటు ఓరియంటల్ సీరీస్, మదరాసు
మూల్యము రు 7—0—0.

శ్రీ శంకరాశంకరభాష్య విమర్శః

సంస్కృతము, నాగరలిపి, వేదాంత గద్య గ్రంథము.
రాయల్ సైజు పుటలు 371
రచయిత : శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు
సంపాదకులు, ముద్రాపకులు, శ్రీకవితా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి
ప్రాప్తిస్థానము:— శ్రీరామా కవితాగ్రంథమాల.
నరసారావుపేట, గుంటూరుజిల్లా. మూల్యము రు 5—0—

హిందూదేశ చరిత్ర సంగ్రహము

రాయల్ సైజు, పుటలు 790.
సర్ అమలచంద్రఘటర్జీ యాంగ్లగ్రంథమున కాంధ్రీకరణము.
అనువాదకులు
(1) విద్వాన్ శ్రీ సే. భక్తవత్సలము. ఎమ్. ఏ. బి. ఎల్.
ఆంధ్రశాఖాధ్యక్షులు, వివేకానందకళాశాల, మదరాసు
(2) శ్రీవేదము వెంకటరాయశాస్త్రి, ఎమ్. ఏ.
పరిష్కర్తలు :—శ్రీ సే. వెంకటరమణయ్య, ఎమ్. ఏ. పిహెచ్.
ప్రకాశనము :— మదరాసు విశ్వవిద్యాలయము.
మూల్యము రు 15—0—

దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయము

రాయల్ సైజు, పుటలు 528
లేఖకులు : శ్రీ నిడదవోలు వెంకటరావు, అధ్యక్షులు, తె.
పరిశోధనశాల, ప్రాచ్యవిద్యా సంస్థ.
ప్రకాశనము : మదరాసు విశ్వవిద్యాలయము
మూల్యము రు 15—0.

నెం.	ఆదాయపు వివరములు.		
	నందన సంవత్సరపు నిల్వ.		
	ఆంధ్రాబ్యాంకులోనిది	652-11-0	
	ఇంపీరియల్ బ్యాంకు	688-8-7	
	చిఠా నిల్వ	214-4-10	
			1,5
	గవర్నమెంటు పత్రములు మొదలైనవాటి మీాద వచ్చిన వడ్డీ—		
	బొబ్బిలి మహారాజావారిపత్రము లమీాద	400-0-0	
	శ్రీవేంకటగిరి మహారాజావారి పత్రములమీాద	150-0-0	
	గవర్నమెంటులోన్ బాండుమీాద	40-0-0	
	బ్యాంకుయెకౌంటుమీాదవచ్చినవడ్డీ	19-12-0	
			6
	విరాళములు	...	3
	చందాలు	...	2
	పుస్తక విక్రయము	...	4,9
			7,6

శ్రీ సాహిత్యపరిషత్తు వారికి—

ఈ పైపట్టిక పరిషత్తువారిచే పొందుచేయబడిన ఓచర్లు రెకా
వాటికి మొదటిసారిగా తేల్చబడినవి. అందుచే ప్రాప్తపట్టిక తయారు
ములు నిల్వలో వున్నవి. పుస్తకములఅమ్మకములోనుంచి నాటికి రో
శాస్త్రసమ్మతము గాను, శుద్ధముగాను నున్నదని తెలియచేయుచు

ట్రా :		219	12	5
...సార సంగ్రహము	...	76	11	0
...రాయణ చరిత్రము	...	12	8	0
...వ్యయ వివరణము	....	3	2	6
...సముచ్చయము 1 భా॥	...	6	10	0
...చికల విక్రియము	....	6	8	6
...తి మాహాత్మ్యము 2వ భాగము	...	9	0	6
...సముచ్చయము 2వ భా॥	...	6	10	0
...పద్యమంజరి 1వ భా॥	...	20	12	0
డిటో 2వ భా॥	...	5	15	6
...త్రి మాహాత్మ్యము	...	353	2	0
...కుమార చరిత్రము	...	7	8	0
...ర శతకము	...	0	15	0
...నాపదత్త	...	3,057	2	0
...హాఖ్యానము	...	3	14	0
...నద్వాత్రింశక 1వ భా॥	...	10	14	0
డిటో 2వ భా॥	...	10	14	0
...మ చరిత్రము	...	0	10	6
...ంధ్రవ్యాకరణము	...	8	2	6
...సందేశము	...	0	3	9
...రంగములు	...	0	7	0
...ర్యరాయాంధ్ర నిఘంటువు 1వ భా॥	...	277	8	0
డిటో 2వ భా॥	...	271	8	0
డిటో 3వ భా॥	...	277	8	0
డిటో 4వ భా॥	...	276	8	0
...nce of Literary Telugu	....	3	10	0
...idian Lexicography	...	1	15	0
...ర మహారాజావారి ప్రకరణములు	...	[illegible]	12	0
మొత్తము :		4,971	10	9

పుస్తకముల విక్రయములు

ఆకారాద్యముద్రిత గ్రంథసూచిక	...	1	7	0
అమరుకము	...	7	8	0
అఖిలదేశమండలి ఆంధ్ర వాఙ్మయము	...	1	12	6
ఆర్య భాషావిభాగము	...	3	10	0
ఆంధ్ర ధాతుమాల	...	20	13	6
ఆంధ్రకౌముది	...	3	7	6
ఆధునికాంధ్రవాఙ్మయ వికాస వైఖరి	...	14	6	6
ఉత్తరరామ చరితము	...	2	14	0
ఉన్మాద ప్రహసనము	...	3	1	6
కవిజనోజ్జీవని సమస్యలు	...	0	15	6
కావ్యాలంకారచూడామణి పాకభేదములు	...	0	15	0
కాళిందీ కన్యాపరిణయము 1 భా॥	...	5	6	0
డిటో 2 భా॥	...	5	5	0
చంద్రభాను చరిత్రము	...	2	14	0
చంపూరామాయణము	...	4	6	0
చాటుధారా చమత్కారసారః	...	2	4	0
జ్ఞానప్రసూనాంబికా శతకము	...	0	15	6
జైమినిభారతము	...	42	15	3
జ్యోతిశ్శాస్త్రసారము	...	1	15	3
ఈశానసంహిత	...	0	9	[illegible]
పరిషత్పుస్తక భాండాగారము 2వ భా॥	...	0	14	[illegible]
డిటో 3వ భా॥	...	4	8	[illegible]
ప్రాకృత భాషోత్పత్తి	...	6	3	[illegible]
బాలభారతము	...	21	2	[illegible]
మన్నారుదాసవిలాస నాటకము	...	3	6	[illegible]
యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము	...	18	14	[illegible]
రసాభరణము	...	4	10	[illegible]
రసార్ణవాలంకారము	...	3	9	[illegible]
రఘునాథరామాయణము	...	6	5	[illegible]
రాయవాచకము	...	9	2	[illegible]
రాధికాసాంత్వనము	...	11	0	[illegible]
శిష్టవాటి రెండు శాసనములు	...	2	9	[illegible]
		219	12	[illegible]

...బడి వ్యయపట్టిక.

ఖర్చుల వివరము.

...క్ట్రిక్ సామానులు మొదలైనవి.		461 15	0
...స్టేజి వ్యయములు.		103 0	0
...్యగుల జీతములు.		1,486 · 10	9
...్యగుల ప్రయాణపు ఖర్చులు		3 2	0
...్రికలు కాగితములు ముద్రణము		1,979 10	0
...ర బైండింగు		73 6	0
...ంటు బైండింగు		345 8	0
...్రికల చందాలు మొదలైనవి.		93 5	0
...దరు ఖర్చులు—		37 6	0
...ామనులు—		3 0	0
...ర వ్యయములు—		1,221 1	9
...ంధాత వెంకటరావుగారి బాకీతీర్చివేసినది—		500 0	0
ఆంధ్రా బ్యాంకు నిలువ	670-13-6		
ఇంపీరియల్ బ్యాంకు నిలువ	569- 9-7		
...చితా నిలువ—	97-13-7		
		1,338 4	8
		7,646 5	2

...ంచి తయారుచేయబడినైనవది. నిలవున్న ఆచ్చొత్తిన పుస్తకములు 15-2-55 తేది ...ు. ఈసంస్థకు యిరువయ్యొ ఒక్క వేల రూపాయలు గవర్నమెంటు అప్పుపత్ర ...చేసిన పునర్ముద్రణకు సామ్ముసిద్ధముగానుండును. ఈసూచనలకులోబడి పైపట్టిక

(ద్రోణంరాజు కామేశ్వరరావు,

చార్టర్డు ఎకౌంటెంటు.